
'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 101

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి ఫ్యామిలీ II
హైదరాబాద్
ఆదివారం ॥ 2-7-2023

వైరల్




నువ్వే టమాటవైతే... దిగిరా దివి నుంచి భువికి దిగిరా...

టమాటా ధరలు ఆకాశంలో ఉండి ఆందోళన కలిగిస్తున్న మాట ఎలా ఉన్నా, చేతికి చిక్కని, అందనంత ఎత్తులో ఉన్న టమాటపై సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న మీమ్స్ కడుపుబ్బా నవ్విస్తూ వైరల్ అవుతున్నాయి.

'మా ప్రేమని టమాటాలతో కొనలేరు' అంటాడు ఒక ప్రేమికుడు.

పోజ్ కొడుతున్న టమాటాను ఉద్దేశించి సాటి కూరగాయలు ఇలా అంటాయి...

'నడమంత్రపు సిరి అంటే ఇదే'

మరో మీమ్‌లో... పరుగు పందెంలో డీజిల్, పెట్రోల్‌లతో పాటు టమాట కూడా పాల్గొని నెంబర్‌వన్ స్థానంలో నిలిచి కాలరెగరేస్తోంది.



ఉల్లిగడ్డ... కోస్తేనే కన్నీళ్లు వస్తాయి. అదేమిటో... టమాట పేరు వింటేనే కన్నీళ్లు వస్తున్నాయి.

2043లో ఒక వానాకాలం

అదేమిటో...వర్షాకాలం రాగానే రోడ్లు మాట తప్పకుండా చెరువులు అవుతాయి. బైక్‌లేమో 'నేనేమైనా బోట్ అనుకున్నావా' అంటూ ముందుకు వెళ్లడానికి మొరాయిస్తాయి. వర్షాకాలంలో రోడ్లు, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్ రైటర్, డిజిటల్



క్రియేటర్ ప్రతీక్ అరోరా ఫ్యూచరిస్టిక్ రెయిన్‌వేర్, రోడ్ల చెరువులపైనా కూడా ఎలాంటి ఆటంకం లేకుండా దూసుకుపోయే అత్యాధునిక ఆటోల ఏఐ ఇమేజ్‌లను సృష్టించి 'ఇవి నిజమైతే ఎంత బాగుంటుంది!' అనిపించాడు.

సైన్స్–ఫిక్షన్, హారర్ ఎలిమెంట్స్‌ను ఏఐకి జోడించి 'ఔరా' అనిపిస్తున్నాడు ప్రతీక్.

'వానకాలంలో ముంబై రోడ్లు హారర్ సినిమాల్లా భయపెడతాయి. టెక్నాలజీతో కూడిన ప్రత్యేక దుస్తులు, ప్రత్యేక వాహనాలు ఉంటే తప్ప బయటికి రాలేని పరిస్థితి ఉంది. మీ ఇమేజ్‌లు నిజం కావాలి' అంటూ నెటిజనులు స్పందించారు.

ఇచ్చట రెక్కలు అద్దెకు ఇవ్వబడును




'నీలాగ నాకు పది చేతులు లేవు' అనే డైలాగ్ ఇక ముందు వినిపించవచ్చు. జపాన్‌లోని 'యూనివర్శిటీ ఆఫ్ టోక్యో' కు చెందిన ప్రొఫెసర్ మసహకో ఇనామి నేతృత్వంలోని పరిశోధక బృందం 'జీజై ఆర్మ్స్' పేరుతో వేరబుల్ రోబో ఆర్మ్స్‌ను తయారు చేసింది. డ్యాన్స్ లాంటి క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్ నుంచి రెస్క్యూ ఆపరేషన్స్ వరకు ఈ రోబో ఆర్మ్స్ ఉపయోగపడతాయి.

'జీజై' అంటే జపనీస్‌లో స్వాతంత్ర్యం, స్వయంప్రతిపత్తి అని అర్థం.

యసునరి అనే రచయిత రాసిన ఒక కథ చదివిన తరువాత ప్రొఫెసర్ మసహకో ఇనామికి 'వేరబుల్ ఆర్మ్స్' ఐడియా వచ్చింది. 'జీజై ఆర్మ్స్'కు సంబంధించిన ప్రోమో వీడియో వైరల్ అయింది

వధువు నెత్తి కొట్టుకుంది

పెళ్లిళ్లలో మోటు హాస్యాలు, స్నేహితుల ప్రాంక్‌లు శృతి మించుతున్నాయి. కొత్త కోడలు ఇంట్లో అడుగుపెట్టే సమయంలో వధూవరుల తలలను మెల్లగా తాడించాలనే సంప్రదాయం కేరళలో రభస సృష్టించింది. అల్లరి బంధువొకరు వధూవరుల తలలను పట్టి 'ఠాప్పు'మనిపించడంతో వధువు బేర్‌మంది.
ఈ వీడియో వైరల్ అయ్యేసరికి బంధువు పరార్ అయ్యాడు.
మహిళా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుంది.
అత్తగారు కళ్లొత్తుకుంటూ ఇదంతా చూస్తూ కోడలితోపాటు నెత్తి కొట్టుకుంది.



మొన్నటి శుక్రవారం సాజిలా అనే అమ్మాయికి, సచిన్ అనే అబ్బాయికి పెళ్లి జరిగింది. ఊరు పాలక్కాడ్‌లోని పల్లస్సేనా అనే చిన్న పల్లె. ఇక వరుణ్ణి, వధువును ఇంట్లోకి ఆహ్వానించాలి. మన దగ్గర ఆ సమయంలో కొన్ని హాస్యాలు, పరాచికాలు నడిచినట్టే అక్కడ కూడా ఏవో చిన్న చిన్న సరదాలు ఉంటాయి. గుమ్మం ముందు నిలుచున్న వధువు సాజిలా, వరుడు సచిన్ బంధువులకు నమస్కారాలు పెట్టి ఇంట్లోకి అడుగుపెట్టే సమయంలో చిన్న సాంగెం బాకీ ఉండిపోయింది. అదేంటంటే వధువు, వరుడు ఒకరి తలను ఒకరు మెల్లగా తాడించుకోవాలి. కాని దీనికో సమే వారి వెనుక చేరిన ఒక అల్లరి బంధువు ఇద్దరి తలలూ పుచ్చుకుని ఠపీమనిపించాడు. ఇందుకు ఏ మాత్రం సిద్ధంగా లేని వధువు ఠారెత్తిపోయింది. కళ్ల ముందు చుక్కలు కనిపించి ఆ తర్వాత కన్నీటి చుక్కలు రాలి పడ్డాయి. శుభమా అంటూ అత్తారింట్లో కాలు పెడుతుంటే ఏమిటిది అని ఆ అమ్మాయి ఆ వీడియోని తన ఇన్‌స్టాలో పెట్టింది. అంతే. క్షణాల్లో 20 లక్షల వ్యూస్ వచ్చాయి. కేరళ అంతా ఈ వీడియో ప్రచారమయ్యి 'ఇలాంటి సాంగేలు ఇంకా ఉన్నాయా' అని కొందరు, 'కుర్రాళ్ల ప్రాంక్‌లు శృతి మించుతున్నాయ'ని ఒకరు రకరకాలుగా కామెంట్లు పెట్టారు. గగ్గోలు రేగేసరికి ఆ తలలు కొట్టించిన బంధువు ఫోన్ స్విచ్చాఫ్ చేసి పరారయ్యాడు. జరిగిందేదో జరిగింది అనుకుందామనుకున్నా ఈ లోపు కేరళ మహిళా కమిషన్ రంగంలో దిగి సుమోటోగా ఈ ఉదంతాన్ని తీసుకుంది. 'వధువుకు ఎవరు ఇలాంటి బాధ కలిగించారో తేల్చండి' అని తాకీదులిచ్చింది. యూట్యూబ్ చానెళ్లు వధూవరుల వెంట పడ్డాయి. ప్రచారం కోసమో సానుభూతి కోసమో వధువు విపరీతంగా తల పట్టుకుని ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఇవన్నీ చూస్తూ పాపం పెళ్లికొడుకు, పెళ్లికొడుకు తల్లి తల కొట్టుకుంటున్నారు.

ఇదొక్కటే కాదు పెళ్లిళ్లలో పిచ్చి పనులు చేయాలనుకునేవారు బాగా తయారయ్యారు. పర్యవసానాలు అర్థం చేసుకుని నవ వధూవరులను సంతోషంగా సౌకర్యంగా ఉంచడమే అందరూ చేయవలసిన పని.

భయం వద్దు మిత్రమా... కూల్‌గా తినుమా!

డైనింగ్ ఎటికేట్‌లో భాగంగా కొన్ని రెస్టారెంట్‌లలో, ఫంక్షన్‌లలో ఫోర్క్, నైఫ్‌లతో తినడం తప్పనిసరి అవుతుంది. అయితే అది అందరికీ సులభం కాకపోవచ్చు. పొరపాట్లు దొర్లవచ్చు. ఎవరైనా గమనిస్తున్నారేమో... అనే ఆలోచనతో కూడా భోజనాన్ని సరిగ్గా తినలేకపోవచ్చు.



'ఇదంతా ఎందుకు... ఫోర్క్, నైఫ్‌లతో సరియైన పద్ధతిలో ఎలా తినాలో నేర్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు' అంటూ ప్రముఖ బాలీవుడ్ నటి నీనా గుప్తా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ట్యుటోరియల్ వీడియో వైరల్ అయింది.

ఈ వీడియోలో ఫోర్క్, నైఫ్‌లతో ఎలా తినాలో చూపించింది నీనా గుప్తా.

ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లితే...

ఒకప్పుడు నీనా కూడా ఫోర్క్, నైఫ్‌లతో తినడం రాక చాలా ఇబ్బంది పడేది. దీంతో పట్టుదలగా తినే పద్ధతిని నేర్చుకుంది.

'నాకైతే చేతులతో తినడమే ఇష్టం' అని నీనా గుప్తా చెప్పడం కొసమెరుపు.

'పవర్'ఫుల్ ఐపీయస్ ఆఫీసర్



మనం సాంకేతికంగా ఎంత వేగంగా దూసుకుపోతున్నా, కొన్ని ప్రాంతాలలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే... అన్నట్లుగా ఉంది పరిస్థితి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన 70 సంవత్సరాల నూర్జహాన్ ఇంట్లో ఒక్కసారి కూడా బల్బ్ వెలగలేదు.

ఆ ఇంటికి ఎలక్ట్రిసిటీ లేదు. విషయం తెలిసిన ఐపీయస్ ఆఫీసర్ అనుకృతిశర్మ వ్యక్తిగత చొరవ తీసుకొని ఆ ఇంటికి కరెంట్ తీసుకు వచ్చింది. బామ్మ కళ్లలో వెలుగులు నింపింది.

ఆ ఇంట్లో బల్బ్ వెలగడమే కాదు 'మీరు చల్లగా ఉండాలి' అంటున్నట్లుగా ఫ్యాన్ తిరగడం మొదలుపెట్టింది. దీంతో బామ్మ ముఖం సంతోషంతో వెలిగిపోయింది. అనుకృతిని ఆలింగనం చేసుకొని స్వీట్లు పంచింది.

'ఆమె ముఖంలో కనిపించిన సంతోషం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది' అంటూ ఈ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది అనుకృతి.

అనుకృతి శర్మ దయాహృదయానికి నెటిజనులు జేజేలు చెప్పారు.

'బామ్మ ఇంట్లోనే కాదు జీవితంలోనూ వెలుగులు నిండాలి' అంటూ కామెంట్స్ పెట్టారు.

హెల్త్



నిరంతరం కాళ్లు కదిలిస్తూ ఉండే...

రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్!

కొందరిని గమనిస్తే... కుర్చీలో కూర్చుని కాళ్లు రెండూ కదుపుతూ ఉంటారు. వాళ్లు ఉద్దేశపూర్వకంగా చేయకపోయినా... అలా కదిలించడం వారికి ఇబ్బందిగానే ఉంటుంది. ఒకవేళ వారు బలవంతంగా దాన్ని నియంత్రించుకుంటే... అది వారికి అనీజీగా అనిపించి... కాసేపటి తర్వాత తమ ప్రమేయం లేకుండానే మళ్లీ కదిలించడం మొదలుపెడతారు. జనాభాలో దాదాపు 3 శాతం మందిలో ఇది ఉంటుంది. ఇలా కాళ్లు కదుపుతూ ఉండే సమస్యను 'రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్' (ఆర్‌ఎల్‌ఎస్) అంటారు. చాలామందిలో ఉండే ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

కాళ్లు రెండూ అదేపనిగా కదుపుతూ ఉండే ఈ సమస్య కూర్చుని ఉన్నప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంతే కాదు... ఇలాంటివారిని జాగ్రత్తగా గమనిస్తే... ఈ ధోరణి సాయంత్రాలూ, రాత్రి నిద్రకు ఉపక్రమించే సమయంలో ఎక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీన్ని 'విల్లిస్ ఎక్‌బామ్ డిసీజ్' అని కూడా అంటారు. ఇది ఏ వయసువారిలోనైనా కనిపించినప్పటికీ... వయసు పెరుగుతున్న కొద్దీ ఇది కనిపించే అవకాశాలు పెరుగుతాయి. కొందరిలో ఇది ఎంత ఎక్కువ అంటే... వారి నిద్రకు సైతం ఇది అవరోధంగా మారుతుంది. కుటుంబ చరిత్రలో ఈ సమస్య ఉన్నవారి పిల్లల్లోని చాలామందిలో అనువంశికంగా ఈ సమస్య కనిపిస్తుంది.

కారణాలు: ఆందోళనకరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు... త్వరగా ఉద్వేగాలకు లోనయ్యేవారు, అతిగా ఆందోళన పడేవారు, యాంగ్జైటీకి గురయ్యేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడికి గురయ్యేవారిలో ఇది ఎక్కువ. .

లక్షణాలు : ● కొందరిలో కాళ్లలో ఇబ్బంది పైకి పాకుతున్నట్లుగా అనిపిస్తుంది. ● కాళ్లు కదుపుతూ ఉంటారు. కాళ్లు కదపడం ఆపితే చాలా ఇబ్బందిగానూ, అలా కదుపుతుంటే హాయిగాను ఫీలవుతారు. ● ఇలా కదిపే వాళ్లలో రాత్రి నిద్రలో అకస్మాత్తుగా కాలి కండరాలు పట్టేస్తాయి. దాంతో అకస్మాత్తుగా నిద్రలేస్తారు. ఒక్కోసారి రాత్రంతా బాధపడతారు. తరచూ నిద్రాభంగాలు, దాంతో వచ్చిన నిద్రలేమితో జీవన నాణ్యత దెబ్బతింటుంది. ● ఈ లక్షణాలున్న కొందరిలో కాళ్లలాగే భుజాలూ కదపడం కనిపిస్తుంది. కానీ ఇది చాలా అరుదు.

చికిత్స / తగ్గడం ఎలా?

● కొందరిలో దానంతట అదే తగ్గిపోవచ్చు. మరికొందరిలో క్రమేణా పెరగవచ్చు. అయితే ఏదైనా కారణం వల్ల ఆర్‌ఎల్‌ఎస్ కనిపించినప్పుడు, ఆ కారకాన్ని తొలగిస్తే సమస్య కూడా తగ్గుతుంది. ● కొన్ని సందర్భాల్లో విటమిన్ – సి, డి, ఈ లోపాల వల్ల ఇది వచ్చిందని భావించినప్పుడు ఆ విటమిన్ మాత్రల్ని సూచిస్తారు. అవి ఆర్‌ఎల్‌ఎస్‌ను తగ్గిస్తాయని స్పష్టమైంది. ● విటమిన్–బి12 లోపం ఉన్నవారిలోనూ 'ఆర్‌ఎల్‌ఎస్' కనిపించడం సాధారణం. అందుకే ఈ సమస్యతో బాధపడే వారికి డాక్టర్లు విటమిన్–బి12 ఇంజెక్షన్లను సూచిస్తారు. ప్రమిపెక్సోల్, ప్రిగాబులిన్ వంటి మందులు మంచి ఫలితాలనిస్తాయి.

అపోహ...

వాస్తవం : ● రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్‌ను కొందరు మానసిక సమస్యనూ, మెదడు లేదా నాడీమండల సమస్యగానూ భావిస్తారు. కానీ అది పూర్తిగా అపోహ మాత్రమే. కాకపోతే యాంగ్జైటీతో పాటు కొన్ని మానసిక సమస్యలు ఉన్నవారిలో ఇది కనిపిస్తుండటం అనే అంశమే ఈ అపోహకు తావిస్తోంది. అంతే తప్ప ఇది మెదడు, నాడీ సంబంధమైన సమస్య లేదా మానసిక సమస్య కాదు.
● కొంతమంది ఇది నరాల్లోని సమస్యగా భావిస్తారు. ఇది సరి కాదు.

నివారణ / నియంత్రణ

● రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ ఉన్నవారిలో హీమోగ్లోబిన్‌లో ఐరన్ లోపం ఉందేమో చెక్ చేసుకుని, ఒకవేళ ఉంటే దాన్ని భర్తీ చేయాలి. ● కెఫిన్ ఉండే పానీయాలకు దూరంగా ఉండాలి లేదా పరిమితంగా తీసుకోవాలి. ● క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ● కాళ్లు రెండూ గోరువెచ్చగా ఉన్న వేణ్నీళ్ల టబ్‌లో ఉంచి, మెల్లగా మసాజ్ చేయడం. ● సమస్య తీవ్రత ఉన్నవారు 'ఫుట్ ర్యాప్ లేదా వైబ్రేటింగ్ ప్యాడ్స్' వంటి ఉపకరణాలను డాక్టర్ల సూచన మేరకు వాడటం.



డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్

● హైడ్రడెనైటిస్ సపరేటివా

బాహుమూలాల్లో గడ్డలు!



కొందరికి బాహుమూలాల్లో బఠాణీ గింజ సైజు మొదలుకొని పిల్లలాడుకునే గోలీల సైజు వరకు ఎర్రటి గడ్డలు కనిపిస్తుంటాయి. నిజానికి ఇవి బాహుమూలాల్లో మాత్రమే ... కొందరిలో గజ్జల్లోనూ వస్తాయి. మహిళల్లో రొమ్ము మడతల్లోనూ రావచ్చు. సాధారణంగా రోమాంకురం ప్రాంతాల్లో, స్వేద గ్రంథి ఉన్నచోట వచ్చే ఈ గడ్డలు సాధారణంగా పెద్దగా ప్రాణాంతకం కాదు గానీ... చాలా ఇబ్బంది పెడతాయి. విపరీతమైన నొప్పిని కలగజేస్తాయి. చంకలు, గజ్జల వంటి చోట్ల సమస్య రావడంతో ఇది బయటకు పెద్దగా కనిపించకపోయినప్పటికీ... జనాభాలో దాదాపు నాలుగు శాతం వరకు దీనితో బాధపడతారని అంచనా.వైద్య పరిభాష లో ఈ సమస్యను 'హైడ్రడెనైటిస్ సపరేటివా' (సంక్షిప్తంగా హెచ్ఎస్) అంటారు. దీనిపై అవగాహన కోసమే ఈ కథనం.

హైడ్రడెనైటిస్ సపరేటివా అనే సమస్య ఎందుకు వస్తుందో ఇదమిత్థంగా తెలియకపోయినా... సాధారణంగా వెంట్రుకలు ఎక్కువగా ఉండే వారిలో, అధికంగా చెమటలు పట్టేవారిలో, కుటుంబ చరిత్రలో అప్పటికే ఈ సమస్య ఉన్నవారి పిల్లల్లో ఇది ఎక్కువగా వస్తున్న దాఖలాలు ఉన్నాయి. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ సమస్య మూడింతలు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాల్లో తేలింది. పైగా వాళ్లలో అదనంగా రొమ్ము మడతల్లోనూ వచ్చే అవకాశం ఉంది. యౌవనం (ప్యూబర్టీ) నుంచి 40 ఏళ్లలోపు ఈ సమస్య ఎక్కువగా వస్తుంటుంది. ఇన్‌ఫ్లమేషన్‌తో ఎర్రగా కనిపించే ఈ గడ్డలను చూస్తే... అది అంటుకుంటాయేమోనన్న ఆందోళన కలుగుతుంది. కానీ ఇది అంటువ్యాధి కానేకాదు.

'హైడ్రడెనైటిస్ సపరేటివా'కు దారితీసే మరికొన్ని కండిషన్స్

▸ మహిళల్లో స్రవించే ఈస్ట్రోజెన్, పురుషుల్లోని యాండ్రోజెన్ హార్మోన్లలో అసమతౌల్యత; ▸ పొగతాగే అలవాటు ▸ స్థూలకాయం

గడ్డలు వచ్చే మరికొన్ని ప్రదేశాలు...

పైన పేర్కొన్న చంకలు, గజ్జలు, రొమ్ముప్రాంతాలే కాకుండా... నడుము చుట్టూరా, లోతొడలు, పిరుదులు, మలద్వారం ప్రాంతంలోనే కాకుండా మెడ దగ్గర కూడా రావచ్చు.



డాక్టర్ స్వప్నప్రియ
సీనియర్ డర్మటాలజిస్ట్

లక్షణాలు...

▸ వెంట్రుక మొదల్లో స్వేదరంధ్రం దగ్గర నల్లటి మొటిమ (బ్లాక్‌హెడ్)లా వృద్ధి చెందడం.. ▸ బఠాణీ గింజ సైజులో గడ్డ వస్తుంది. మొదట ఒకటిగా మొదలై... తర్వాత వారాలు, నెలలు గడిచేకొద్దీ గుత్తుల్లా కనిపించవచ్చు. ▸ గడ్డ బాగా పెరిగాక ఒక్కోసారి పగిలి చీము, నెత్తురు స్రవించే అవకాశమూ ఉంది. ▸ ఇలా పగిలిన చోటి నుంచి చర్మం కింద సన్నటి దారుల్లా (టన్నెల్స్‌లా) ఏర్పడే అవకాశముంది. ఈ లక్షణాలన్నీ ఒక్కొక్కరిలో ఒక్కోలా కనిపిస్తాయి. కొంతమందిలో లక్షణాలు చాలా తక్కువగా ఉంటే, మరికొందరిలో తీవ్రంగా కనిపించవచ్చు. ఇది ప్రాణాంతకం కాకపోయినప్పటికీ తీవ్రమైన నొప్పి కలిగిస్తుంది. సమస్య తీవ్రత ఎక్కువగా ఉండటం, కదలడానికీ, కాళ్లు, చేతులు కదిలించడానికి ఇబ్బంది పడటం, ఒకే చోట గుత్తులు గుత్తులుగా రావడం, పగిలాక చారలు (స్కార్స్) ఏర్పడి నొప్పి, ఇబ్బందితో పాటు కాస్మటిక్‌గా అసహ్యంగా కనిపించినప్పుడు డర్మటాలజిస్ట్‌ను తప్పక సంప్రదించాలి.

అదనంగా వాడాల్సిన మరికొన్ని మందులు...

▸ ఇమ్యూనిటీని మెరుగుపరచేందుకు అడాలిముమాబ్ వంటి బయలాజికల్స్ వాడాల్సి ఉంటుంది. ▸ ఇన్ఫెక్షన్స్‌ను అరికట్టేందుకు ఓరల్ యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. ▸ వీటితో పాటు బొటాక్స్ ఇంజెక్షన్లతోనూ, లేజర్ హెయిర్ రిమూవల్ ప్రక్రియలతోనూ, లేజర్ చికిత్సల ద్వారా కూడా చికిత్సలు అందించాల్సి వస్తుంది.

హెచ్ఎస్‌తో కనిపించే ఇతర దుష్ప్రభావాలు...

▸ రిపీటెడ్ ఇన్ఫెక్షన్స్ ▸ మలద్వారం వద్ద గడ్డలు వచ్చినప్పుడు ఫిస్టులా వంటి కండిషన్లకు దారితీయవచ్చు.

చికిత్స: ఇది పూర్తిగా తగ్గిపోవడానికి నిర్దిష్టంగా చికిత్స లేదుగానీ... నియంత్రణకు, ఇబ్బంది/నొప్పి తగ్గించడానికి మందులు వాడాల్సి ఉంటుంది. సమస్య తీవ్రతనూ, ఇబ్బంది ఉన్న చోటిని బట్టి డాక్టర్లు మందులు సూచిస్తారు. ఉదాహరణకు... ▸ చర్మరక్షణ (స్కిన్ కేర్)కు... ▸ బాగా చెమటలు పట్టేవారిలో యాంటిపెరిస్పిరెంట్స్ ▸ సమస్య వచ్చిన చోట శుభ్రం చేసేందుకు యాంటిసెప్టిక్ వాష్ ▸ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు విటమిన్–ఏ వంటి వాటిని సూచించాల్సి ఉంటుంది.

నొప్పి నివారణకు...

▸ నొప్పిని తగ్గించేందుకు నొప్పి నివారణ మందులు (పెయిన్ కిల్లర్స్) ▸ గడ్డలు పగిలిన చోట ఇన్ఫెక్షన్స్ నివారించేందుకు యాంటీబయాటిక్స్ ▸ వేడి కాపడం పెట్టడం

'హైడ్రడెనైటిస్ సపరేటివా' నివారణ ఇలా...

హెచ్ఎస్ నివారణ కోసం సూచనలు... ▸ ఆహార నియమాల్లో భాగంగా చాకెట్లు, స్వీట్లు, వేపుళ్లు (ఫ్రైడ్ ఫుడ్స్), జంక్‌ఫుడ్స్ తగ్గించుకోవడం మంచిది. ▸ బాగా చెమటలు పట్టే గుణం ఉన్నవారు చెమటలు తగ్గించుకునేందుకు వీలుగా ఎప్పుడూ చల్లటి చోట్ల ఉండాలి. ఇందుకు వీలుగా వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ▸ స్థూలకాయులు, ఎక్కువ బరువున్నవారు ఎత్తుకు తగినట్లుగా బరువు ఉండేలా నియంత్రించుకోవాలి. ▸ పొగతాగే అలవాటు ఉన్నవారు తక్షణం ఆ అలవాటు మానేయాలి. మద్యం కూడా మానేయడం అవసరం.

మెడి టిప్

మోచేయి నొప్పా?... ఇలా చేసి చూడండి!



మోకాలి నొప్పిలాగే మోచేతికీ నొప్పి రావచ్చు. ఏదైనా పనిచేసే సమయంలో లేదా ఆటలాడేటప్పుడు, అలాగే హైపర్ ఎక్స్‌టెండెడ్ ఎల్బో, తగిలిన చోటే దెబ్బతగలడం వంటి సమస్యలతో మోచేయి నొప్పి రావడం మామూలే. పురుషులతో పోలిస్తే ఇంటి పనులు ఎక్కువగా చేసే మహిళల్లో మోచేతి నొప్పి సాధారణం.

మోచేతి నొప్పికి కొన్ని పరిష్కారాలివి... ● ఆటలాడటం లేదా ఏదైనా పనిచేయడం వల్ల మోచేతి నొప్పి వచ్చి, దాన్ని వంచినప్పుడు నొప్పి పెరుగుతున్నా లేదా ఆ గాయం తాజాది (1 – 2 వారాలదైతే) ఐస్ ప్యాక్ పెట్టడం ద్వారా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. రోజుకు రెండు నుంచి మూడుసార్లు ఐస్ ప్యాక్ పెట్టవచ్చు. ● నొప్పి మరీ ఎక్కువగా ఉంటే వేణ్ణీళ్ల కాపడం పెట్టవచ్చు. ● మోచేతి నొప్పి ఉన్నప్పుడు మోచేతి మీద ఎక్కువ బలం పడే వ్యాయామాలు చేయకూడదు. ఉదాహరణకు స్పోర్ట్స్ / బరువులు ఎత్తడం ద్వారా చేసేవి వద్దు. కానీ స్ట్రెచింగ్ వ్యాయామాలు మంచిది. వీటివల్ల త్వరగా ఉపశమనం పొందవచ్చు. ● నొప్పి రెండు వారాలకు పైగా కొనసాగితే తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలి.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 101

ఆదివారం 2-7-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'



ఆసియా క్రీడలకు భారత బాక్సింగ్ జట్ల ప్రకటన

వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు తొలి క్వాలిఫయింగ్ టోర్నీ అయిన ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత బాక్సింగ్ మహిళల, పురుషుల జట్లను శనివారం ప్రకటించారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8 వరకు చైనాలోని హాంగ్జౌ నగరంలో జరుగుతాయి. భారత మహిళల జట్టు: నిఖత్ జరీన్ (51 కేజీలు), ప్రీతి (54 కేజీలు), పర్వీన్ (57 కేజీలు), జాస్మిన్ (60 కేజీలు), అరుంధతి (66 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు). భారత పురుషుల జట్టు: దీపక్ (51 కేజీలు), సచిన్ సివాచ్ (57 కేజీలు), శివ థాపా (63.5 కేజీలు), నిశాంత్ దేవ్ (71 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), సంజీత్ (92 కేజీలు), నరేందర్ (ప్లస్ 92 కేజీలు).



ఫైనల్లో భారత్

బెంగళూరు: దక్షిణాసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ (శాఫ్)లో భారత జట్టు తొమ్మిదో టైటిల్‌కు విజయం దూరంలో నిలిచింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో సునీల్ ఛెత్రి కెప్టెన్సీలోని టీమిండియా 'పెనాల్టీ షూటౌట్'లో 4–2తో లెబనాన్ జట్టును ఓడించింది. మంగళవారం జరిగే ఫైనల్లో కువైట్ జట్టుతో భారత్ తలపడుతుంది. మరో సెమీఫైనల్లో కువైట్ 1–0తో బంగ్లాదేశ్‌పై గెలిచింది. లెబనాన్‌తో జరిగిన సెమీఫైనల్లో నిర్ణీత సమయం వరకు రెండు జట్లు ఖాతా తెరువలేకపోయాయి. అదనపు సమయంలోనూ గోల్స్ నమోదు కాలేదు. దాంతో విజేతను నిర్ణయించడానికి 'షూటౌట్'ను నిర్వహించారు. 'షూటౌట్'లో భారత్ తరఫున వరుసగా సునీల్ ఛెత్రి, అన్వర్ అలీ, మహేశ్ సింగ్, ఉదాంత సింగ్ గోల్స్ చేశారు. లెబనాన్ తరఫున మాతూక్ తొలి షాట్‌ను భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధూ నిలువరించాడు. ఆ తర్వాత వాలిద్, సాదిక్ గోల్స్ చేయగా... బదర్ కొట్టిన నాలుగో షాట్ బయటకు వెళ్లడంతో భారత విజయం ఖరారైంది. గతంలో భారత్ 1993, 1997, 1999, 2005, 2009, 2011, 2015, 2021లలో విజేతగా నిలిచింది.

విండీస్... హతవిధి!

వెస్టిండీస్... ప్రపంచ క్రికెట్‌ను శాసించిన జట్టు. కరీబియన్ బౌలింగ్ అంటేనే బ్యాటర్లు బెంబేలెత్తేవారు. తొలి రెండు ప్రపంచకప్ (1975, 1979) టోర్నీలను ఎదురేలేకుండా గెలుచుకుంది. మూడో ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచింది. అయితే ఇది గతం. ఇంతటి ఘన చరిత్ర కలిగిన జట్టు ఇప్పుడు భారత్‌కు రావడం లేదన్నది వర్తమానం. అంటే వన్డే ప్రపంచకప్‌కు కరీబియన్ జట్టు దూరమైంది. క్వాలిఫయింగ్ దశలోనే ఇంటికెళ్లనుంది. ఇది విండీస్ అభిమానులకే కాదు... క్రికెట్ విశ్లేషకులకు పెద్ద షాక్!

- తొలిసారి వన్డే ప్రపంచకప్ టోర్నీకి దూరం
- క్వాలిఫయింగ్‌లోనే నిష్క్రమణ
- 'సూపర్ సిక్స్'లో స్కాట్లాండ్ చేతిలో ఓటమి


కైల్ మేయర్స్ బౌల్డ్

హరారే: వెస్టిండీస్ ప్రపంచకప్ ముచ్చట జింబాబ్వేలో జరుగుతున్న క్వాలిఫయర్స్‌లోనే ముగిసిపోయింది. వన్డే మెగా టోర్నీలో ఆడే అర్హత కోల్పోయింది. 'సూపర్ సిక్స్' దశలో స్కాట్లాండ్ చేతిలో పరాభవంతో కరీబియన్ జట్టు నిష్క్రమణ అధికారికంగా ఖరారైంది. శనివారం జరిగిన కీలక మ్యాచ్‌లో స్కాట్లాండ్ ఏడు వికెట్ల తేడాతో విండీస్‌పై ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 43.5 ఓవర్లలో 181 పరుగులకే కుప్పకూలింది. టాపార్డర్‌లో బ్రాండన్ కింగ్ (22 బంతుల్లో 22; 5 ఫోర్లు) రెండు పదుల స్కోరు చేస్తే మిగతా ఇద్దరు చార్లెస్ (0), బ్రూక్స్ (0) ఖాతానే తెరువలేదు. కెప్టెన్ షై హోప్ (13), కైల్ మేయర్స్ (5) చెత్తగానే ఆడారు. 60 పరుగులకే టాప్–5 వికెట్లను కోల్పోయిన విండీస్ కష్టాల్లో పడింది. ఈ దశలో నికోలస్ పూరన్ (43 బంతుల్లో 21; 2 ఫోర్లు) పెద్దగా మెప్పించలేదు. షెఫర్డ్ (43 బంతుల్లో 36; 5 ఫోర్లు)తో కలిసిన హోల్డర్ (79 బంతుల్లో 45; 3 ఫోర్లు, 1 సిక్స్) వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. ఏడో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఆదుకున్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మెక్‌ములెన్ 3, క్రిస్ సోల్, మార్క్‌వాట్, క్రిస్ గ్రీవ్స్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్ 43.3 ఓవర్లలో మూడే వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ మాథ్యూ క్రాస్ (107 బంతుల్లో 74 నాటౌట్; 7 ఫోర్లు), మెక్‌ములెన్ (106 బంతుల్లో 69; 8 ఫోర్లు, 1 సిక్స్) రెండో వికెట్‌కు 125 పరుగులు జోడించి విండీస్ 'కప్' రాతను కాలరాశారు.

కరీబియన్‌కు ఎందుకీ దుస్థితి

జింబాబ్వేకు వచ్చిన వెస్టిండీస్ జట్టులోని సభ్యుల్లో ప్రపంచకప్‌కు అర్హత సాధించాలి... భారత్‌కు వెళ్లాలి అన్న కసి, పట్టుదల కనిపించనే లేదు. అవే ఉంటే ఫీల్డింగ్ ఇంత ఘోరంగా చేయరు. బౌలింగ్ ఎంత పేలవం అంటే... నెదర్లాండ్స్‌తో కీలకమైన సూపర్ ఓవర్లో బౌండరీలు దాటే ఆరు బంతులు (4, 6, 4, 6, 6, 4; హోల్డర్ బౌలర్) వేయరు. నిలకడలేని బ్యాటింగ్‌తో ఆడరు. ఇలా అన్ని రంగాల్లో చెత్త ప్రదర్శన వల్లే రెండుసార్లు 'విజేత' తాజా 'అనర్హత' అయ్యింది. ఇప్పుడు మిగతా 'సూపర్ సిక్స్' దశలో ఒమన్, శ్రీలంకలతో ఆడి ఇంటికెళ్లిపోవడమే మిగిలింది. వెస్టిండీస్ అంటేనే ఒకప్పుడు అరివీర భయంకర బౌలర్లు, దంచికొట్టే బ్యాటింగ్ ఆజానుబాహులు గుర్తొచ్చేవారు. కానీ ప్రస్తుతం నామమాత్రంగా జాతీయ జట్టుకు ఆడే ఆటగాళ్లు... ఫ్రాంచైజీ లీగ్‌ల్లో మాత్రం మెరిపించే వీరులు కనబడుతున్నారు. విండీస్ బోర్డు కుమ్ములాటలు, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులపై తరచూ పేచీలతో స్టార్ ఆటగాళ్లంతా టీమ్ స్పిరిట్ మరిచి వ్యక్తిగతంగా కలిసొచ్చే టి20 లీగ్‌లపై కష్టపడటం నేర్చారు. దీంతో అసలైన సంప్రదాయ క్రికెట్ (టెస్టు), పరిమిత ఓవర్ల ఆట (వన్డే)లను పట్టించుకోవడం మానేశారు. జట్టుగా పట్టుదలతో ఆడటం అనే దాన్నే మర్చిపోయారు. ఇప్పుడు కరీబియన్ ఆటగాళ్లంతా ఐసీసీ తయారు చేసిన భవిష్యత్ పర్యటనల కార్యక్రమం (ఎఫ్‌టీపీ)ను పూర్తి చేస్తున్నారు. కానీ విండీస్ భవిష్యత్తుకు అవసరమైన షెడ్యూల్‌ను ఎప్పుడో పక్కన బెట్టేశారు. అందువల్లే వెస్టిండీస్ జట్టుకు ఈ దుస్థితి దాపురించింది.

నీరజ్ మెరిసె...

- వరుసగా రెండో డైమండ్ లీగ్ టోర్నీలో అగ్రస్థానం



లుసాన్ (స్విట్జర్లాండ్): ఒలింపిక్ చాంపియన్, భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ సిరీస్‌లో భాగంగా తాను బరిలోకి దిగిన రెండో టోర్నీలోనూ అగ్రస్థానాన్ని సంపాదించాడు. లుసాన్‌లో జరిగిన సీజన్‌లోని ఆరో డైమండ్ లీగ్ మీట్‌లో 25 ఏళ్ల నీరజ్ టైటిల్ గెల్చుకున్నాడు. గాయం కారణంగా నెలరోజులపాటు విశ్రాంతి తీసుకున్న నీరజ్‌కు ఈ మీట్‌లో ఐదో ప్రయత్నం ప్రదర్శన మొదటి స్థానాన్ని ఖరారు చేసింది. ఐదో ప్రయత్నంలో నీరజ్ జావెలిన్‌ను 87.66 మీటర్ల దూరం విసిరాడు. 'ఫౌల్ త్రో'తో మొదలుపెట్టిన భారత స్టార్ రెండో ప్రయత్నంలో జావెలిన్‌ను 83.52 మీటర్లు... మూడో ప్రయత్నంలో 85.04 మీటర్లు విసిరాడు. అనంతరం నాలుగో ప్రయత్నం 'ఫౌల్'కాగా, ఆరో ప్రయత్నంలో జావెలిన్ 84.15 మీటర్ల దూరం వెళ్లింది. జూలియన్ వెబెర్ (జర్మనీ; 87.03 మీటర్లు) రెండో స్థానంలో, జాకుబ్ వాద్లెచ్ (చెక్ రిపబ్లిక్; 86.13 మీటర్లు) మూడో స్థానంలో నిలిచారు. డైమండ్ లీగ్ సిరీస్‌లో భాగంగా మొత్తం ఏడు మీట్‌లలో జావెలిన్ త్రో ఈవెంట్ ఉంది. ఏడు మీట్‌ల తర్వాత టాప్–8లో నిలిచిన వారు సెప్టెంబర్ 16, 17 తేదీల్లో అమెరికాలోని యుజీన్‌లో జరిగే గ్రాండ్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు. లుసాన్ మీట్‌లో టైటిల్ నెగ్గిన నీరజ్ ప్రస్తుతం 16 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈనెల 21న మొనాకోలో జరిగే డైమండ్ లీగ్ మీట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న నీరజ్ ఆగస్టులో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో బరిలోకి దిగుతాడు. లుసాన్ డైమండ్ లీగ్ మీట్‌లో లాంగ్‌జంప్ ఈవెంట్‌లో పాల్గొన్న భారత అథ్లెట్ శ్రీశంకర్ 7.88 మీటర్ల దూరం దూకి ఐదో స్థానంలో నిలిచాడు.

సెమీస్‌లో నార్త్, సెంట్రల్ జోన్

బెంగళూరు: దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో నార్త్ జోన్, సెంట్రల్ జోన్ జట్లు సెమీఫైనల్లోకి దూసుకెళ్లాయి. శనివారం ముగిసిన క్వార్టర్ ఫైనల్స్‌లో నార్త్ జోన్ 511 పరుగుల తేడాతో నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై... సెంట్రల్ జోన్ 170 పరుగుల తేడాతో ఈస్ట్ జోన్ జట్టుపై విజయం సాధించాయి. ఈనెల 5 నుంచి జరిగే సెమీఫైనల్స్‌లో సౌత్ జోన్‌తో నార్త్ జోన్; వెస్ట్ జోన్‌తో సెంట్రల్ జోన్ తలపడతాయి. సెంట్రల్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో 300 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 41.2 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. ఎడంచేతి వాటం స్పిన్నర్ సౌరభ్ కుమార్ 64 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టి సెంట్రల్ జోన్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. నార్త్ జోన్‌తో మ్యాచ్‌లో 666 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నార్త్ ఈస్ట్ జోన్ 47.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. నార్త్ జోన్ బౌలర్లలో పుల్కిత్ నారంగ్ నాలుగు, నిశాంత్ రెండు వికెట్లు పడగొట్టారు.


సౌరభ్



యూకీ బాంబ్రీకి తొలి ఏటీపీ డబుల్స్ టైటిల్

మలోర్కా (స్పెయిన్): భారత అగ్రశ్రేణి టెన్నిస్ ప్లేయర్ యూకీ బాంబ్రీ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టోర్నీ టైటిల్ సాధించాడు. మలోర్కా చాంపియన్‌షిప్ ఏటీపీ–250 టోర్నీలో యూకీ బాంబ్రీ (భారత్) –లాయిడ్ హారిస్ (దక్షిణాఫ్రికా) ద్వయం విజేతగా నిలిచింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో యూకీ–హారిస్ జోడీ 6–3, 6–4తో రాబిన్ హాస్ (నెదర్లాండ్స్)–ఒస్వాల్డ్ (ఆస్ట్రియా) జంటను ఓడించింది. విజేతగా నిలిచిన యూకీ–హారిస్ జోడీకి 48,380 యూరోల (రూ. 43 లక్షల 31 వేలు) ప్రైజ్‌మనీ లభించింది.

సెమీస్‌లో శ్రీజ జోడీ ఓటమి

జాగ్రెబ్ (క్రొయేషియా): వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) జాగ్రెబ్ కంటెండర్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల డబుల్స్ సెమీఫైనల్లో శ్రీజ–దియా చిటాలె (భారత్) ద్వయం 8–11, 8–11, 8–11తో జిహీ జియోన్–షిన్ యుబిన్ (దక్షిణ కొరియా) జంట చేతిలో ఓటమి పాలైంది.



ఇంగ్లండ్ లక్ష్యం 371: ప్రస్తుతం 114/4

లండన్: యాషెస్ సిరీస్ రెండో టెస్టులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగడంతో ఇంగ్లండ్ ఓటమి దిశగా పయనిస్తోంది. 371 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్‌ను ఆసీస్ సీమర్లు స్టార్క్ (2/40), కమిన్స్ (2/20) వణికించారు. దీంతో ఆట నిలిచే సమయానికి ఇంగ్లండ్ 31 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. డకెట్ (50 బ్యాటింగ్; 6 ఫోర్లు), స్టోక్స్ (29 బ్యాటింగ్; 1 ఫోర్, 1 సిక్స్) క్రీజులో ఉన్నారు. సీమర్ స్టార్క్ ధాటికి ఓపెనర్ క్రాలీ (3), ఒలీ పోప్ (3) నిలువలేకపోయారు. కమిన్స్... రూట్ (18; 2 ఫోర్లు), బ్రూక్ (4)లను అవుట్ చేశాడు. విజయానికి ఇంకా 257 పరుగుల దూరంలో ఉన్న ఇంగ్లండ్ చేతిలో 6 వికెట్లున్నాయి. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 130/2తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 101.5 ఓవర్లలో 279 పరుగుల వద్ద ఆలౌటైంది. డ్రింక్స్ విరామం వరకు ఖ్వాజా (77; 12 ఫోర్లు), స్మిత్ (34; 5 ఫోర్లు) బాగానే ఆడినప్పటికీ తర్వాత స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరితో పాటు హెడ్ (7) వికెట్‌ను కోల్పోయింది. రెండో సెషన్‌లో ఇంగ్లండ్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 40 పరుగుల వ్యవధిలో మిగతా సగం వికెట్లను కోల్పోయి ఆలౌటైంది. బ్రాడ్ 4, టంగ్, రాబిన్సన్ చెరో 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో 91 పరుగుల ఆధిక్యం కలుపుకొని ఆసీస్ ప్రత్యర్థి ముందు 371 లక్ష్యాన్ని నిర్దేశించింది.


డకెట్

సినిమా


వెంకటేశ్ · జాన్ అబ్రహాం · శివ రాజ్‌కుమార్ · కార్తీ · దుల్కర్ సల్మాన్

నాగేశ్వరరావు కోసం ఐదుగురు స్టార్స్

హీరో రవితేజ సినిమాకి రెండోసారి మాట ఇచ్చారు హీరో వెంకటేశ్. రవితేజ నటించిన 'క్రాక్' (2021)కి వాయిస్ ఓవర్ ఇచ్చిన వెంకటేశ్.. తాజాగా 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రానికి ఇచ్చారు. వంశీ దర్శకత్వంలో రవితేజ టైటిల్ రోల్ చేస్తున్న చిత్రం ఇది. ''అది 70వ దశకం. బంగాళాఖాతం తీర ప్రాంతంలోని ఒక చిన్న గ్రామం. దడదడ మంటూ వెళ్లే రైలు ఆ ప్రాంతం పొలిమేర రాగానే గజగజ వణుకుతుంది. ఆ ఊరు మైలురాయి కనబడితే జనం అడుగులు తడబడతాయి. దక్షిణ భారతదేశపు నేర రాజధాని.. 'స్టూవర్టుపురం'. ఆ ప్రాంతానికి ఇంకో పేరు కూడా ఉంది.. 'టైగర్ జోన్'. ద జోన్ ఆఫ్ టైగర్ నాగేశ్వరరావు..' అంటూ టైగర్ నాగేశ్వరరావు చరిత్రని తన వాయిస్‌తో వెంకటేశ్ పరిచయం చేసిన తీరు సినిమాపై ఆసక్తి పెంచుతోంది. ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోకు హిందీలో జాన్ అబ్రహాం, కన్నడలో శివ రాజ్‌కుమార్, తమిళంలో కార్తీ, మలయాళంలో దుల్కర్ సల్మాన్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. 1970ల నేపథ్యంలో స్టూవర్టుపురంలోని గజదొంగగా ముద్రపడిన నాగేశ్వరరావు జీవితం ఆధారంగా రూపొందుతోన్న ఈ సినిమా అక్టోబర్ 20న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.


మాటే మంత్రము

ఒక సినిమా గురించి ఒక స్టార్ పరిచయం చేస్తే ఆ మాటలు మంత్రాల్లా పని చేస్తాయి. ప్రేక్షకుల దృష్టి ఆ సినిమావైపు మళ్లేలా చేస్తాయి. ఆ మాటలు సినిమాకి అదనపు ఆకర్షణ అవుతాయి. అందుకే కొన్ని చిత్రాలకు స్టార్స్‌తో 'వాయిస్ ఓవర్' చెప్పిస్తుంటారు. అలా ఈ మధ్యకాలంలో 'వాయిస్ ఓవర్' ఇచ్చిన స్టార్స్ గురించి తెలుసుకుందాం.


సిద్ధు జొన్నలగడ్డ

సాలే గురించి చెప్పిన టిల్లు

'డీజే టిల్లు' సినిమా సూపర్ హిట్ కావడంతో హీరో సిద్ధు జొన్నలగడ్డ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ప్రత్యేకించి యూత్‌లో అతని ఫాలోయింగ్ రెట్టింపయ్యింది. ఈ క్రేజ్ దృష్ట్యా 'భాగ్ సాలే' చిత్ర యూనిట్ సిద్ధు జొన్నలగడ్డతో వాయిస్ ఓవర్ చెప్పించింది. తన వాయిస్‌తో 'భాగ్ సాలే' చిత్ర నేపథ్యాన్ని వివరిస్తారు సిద్ధు.


కమల్ హాసన్

దళపతికి ఉలగ నాయగన్ మాట

ఇళయ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లియో'. ఈ సినిమాకి ఉలగ నాయగన్ (లోక నాయకుడు) కమల్‌హాసన్ వాయిస్ ఓవర్ ఇచ్చారట. 'మాస్టర్' తర్వాత విజయ్–లోకేష్ కాంబినేషన్‌లో 'లియో' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో త్రిష హీరోయిన్‌గా, సంజయ్ దత్ విలన్‌గా చేస్తున్నారు. జూన్ 22 విజయ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త లుక్ రిలీజ్ చేశారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రం టీజర్‌కి కమల్‌హాసన్‌తో వాయిస్ ఓవర్ చెప్పించారని టాక్. అలాగే ఈ చిత్రంలో కమల్ హాసన్ అతిథి పాత్రలో కనిపిస్తారని కోలీవుడ్ సమాచారం. అక్టోబర్ 19న తమిళ, తెలుగు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.


ప్రేమ్ · సంజయ్ దత్ · మోహన్ లాల్ · విజయ్ సేతుపతి

కేడీ కోసం మల్టీ స్టార్స్

యాక్షన్ కింగ్ అర్జున్ మేనల్లుడు ధ్రువ సర్జా హీరోగా నటిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రం 'కేడీ: ది డెవిల్'. ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రీష్మా నానయ్య హీరోయిన్. శిల్పా శెట్టి, సంజయ్ దత్, విజయ్ సేతుపతి కీలక పాత్రలు చేస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమా కన్నడతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, తమిళ భాషల్లోనూ విడుదలకానుంది. ఈ సినిమా టైటిల్ టీజర్‌కి కన్నడలో చిత్ర దర్శకుడు ప్రేమ్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, హిందీలో సంజయ్ దత్, మలయాళంలో మోహన్ లాల్, తమిళంలో విజయ్ సేతుపతి ఇచ్చారు. ఇంకా తెలుగు వాయిస్ ఓవర్ పూర్తి కాలేదట. అక్టోబర్ 15న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది.


కృష్ణ చైతన్య

డిసెంబరులో ఘంటసాల ది గ్రేట్

ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'ఘంటసాల ది గ్రేట్'. గాయకుడు కృష్ణచైతన్య టైటిల్ రోల్ చేయగా, ఘంటసాల భార్య సావిత్రి పాత్రను మృదుల చేశారు. 'ఘంటసాల పాటశాల' సంకలనకర్త సీహెచ్ రామారావు దర్శకత్వంలో గాయకుడు జీవీ భాస్కర్ నిర్మాణ సారథ్యంలో ఫణి నిర్మించారు. ఈ సినిమాను డిసెంబరులో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో సీహెచ్ రామారావు మాట్లాడుతూ– ''ఘంటసాలగారి గురించి తెలియని చాలా విషయాలను ఈ సినిమాలో చూపించనున్నాం. ఘంటసాలగా కృష్ణచైతన్య సరిపోయారని గతంలో ఎస్పీ బాలుగారు అన్నారు. అదే మా తొలి సక్సెస్‌గా భావిస్తున్నాం'' అన్నారు. ''ఘంటసాలగారి పాత్ర చేయడం నా అదృష్టం'' అన్నారు కృష్ణచైతన్య. ''2018లోనే ఈ సినిమా టీజర్‌ను ఎస్పీ బాలుగారితో రిలీజ్ చేయించాం. అయితే ఘంటసాలగారి కుటుంబంతో కొన్ని లీగల్ సమస్యలొచ్చాయి. ఇప్పుడు వాళ్లే ఈ సినిమాకు సపోర్ట్ ఇస్తున్నారు'' అన్నారు జీవీ భాస్కర్. చిత్ర సమర్పకులు లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

కొత్తదనం ఉంటే చిన్న సినిమాలు సక్సెస్ అవుతాయి


– నిర్మాత కేఎస్ రామారావు

కర్ణాటకలోని ఓ ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటన ఆధారంగా తెరకెక్కిన పీరియాడికల్ చిత్రం 'శాంతల'. నిహాల్ కోదాటి హీరోగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో ఆశ్లేషా ఠాకూర్ హీరోయిన్. శేషు పెద్దిరెడ్డి దర్శకత్వంలో యిర్రంకి సుబ్బలక్ష్మి సమర్పణలో నిర్మాత కేఎస్ రామారావు పర్యవేక్షణలో డా. యిర్రంకి సురేష్ నిర్మించారు. ఈ సినిమాలోని రెండు పాటలను యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో కేఎస్ రామారావు మాట్లాడుతూ– ''కథలో కొత్తదనం ఉంటే చిన్న చిత్రాలు హిట్టవుతాయి. 'శాంతల' సబ్జెక్ట్ బాగుంది. ఆ నమ్మకంతోనే నేనీ టీమ్‌తో కలిశాను. తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళంలో చేశాం. సినిమా మీద మా నమ్మకానికి ఇదో ఉదాహరణ'' అన్నారు. ''నన్ను, నా కథను నమ్మిన కేఎస్ రామారావుగారికి థ్యాంక్స్'' అన్నారు శేష్. ''నా హృదయానికి దగ్గరైన చిత్రమిది'' అన్నారు నిహాల్. ''సంగీతం, నృత్యం కలగలిపిన మ్యూజికల్ ఫిల్మ్ ఇది'' అన్నారు చిత్ర సంగీతదర్శకుడు విశాల్ చంద్రశేఖర్.


నిహాల్, కేఎస్ రామారావు, ఆశ్లేషా

సినిమా సక్సెస్ అని రాజమౌళి అన్నారు

– ప్రణీత్



శ్రీ సింహా కోడూరి, నేహా సోలంకి హీరో హీరోయిన్లుగా నటించిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'భాగ్ సాలే'. ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ప్రణీత్ బ్రహ్మాండపల్లి మాట్లాడుతూ – ''భాగ్ సాలే' కల్పిత కథ. నిజాంకు ఉంగరాలపై ఆసక్తి ఉండేదంటారు. ఈ సినిమా కథ కూడా ఓ ఉంగరం చుట్టూ తిరుగుతుంది. అందుకే హైదరాబాద్ నేపథ్యం ఎంచుకున్నాం. ఇందులో శ్రీ సింహా పాత్ర కాస్త స్వార్థంతో కూడి ఉంటుంది. సినిమా అంతా పరిగెత్తడమే. అందుకే 'దౌడ్', 'పరుగు' వంటి టైటిల్స్ అనుకున్నాం. కానీ సౌండింగ్ బాగుందని 'భాగ్ సాలే' ఫిక్స్ చేశాం. ట్రైలర్ చూసి, శ్రీ సింహాతో రాజమౌళిగారు ఈ సినిమా సక్సెస్ అవుతుందని చెప్పారట. దీన్ని నేను పెద్ద కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను. ఇక దర్శకుడు హరీష్ శంకర్ గారి అసోసియేషన్‌తో ఓ స్పోర్ట్స్ ఫిల్మ్ చేయాలనే ఆలోచనలో ఉంది'' అన్నారు.

సంక్రాంతి బరిలో...


తేజా సజ్జా


తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హను–మాన్'. అమృతా అయ్యర్ హీరోయిన్. చైతన్య సమర్పణలో కె. నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 12న రిలీజ్ కానుంది. శనివారం ఈ చిత్రం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ''హనుమంతుని శక్తులు పొందిన ఈ సినిమా హీరో అంజనాద్రి కోసం ఎలా పోరాటం చేస్తాడనేది కథ. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, ఇంగ్లిష్ భాషలతో పాటు స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ స్థాయిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


షేర్, సుమన్


కనిక, ఆమని, రవిశర్మ, జ్యోతి రెడ్డి, మేక రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హర ఓం హర'. షేర్ దర్శకత్వంలో దేవేంద్ర మదన్ సింగ్ నేగి, అశోక్ ఖుల్లార్ నిర్మించారు. ఈ సినిమా టైటిల్ లోగోను రిలీజ్ చేసిన సుమన్ మాట్లాడుతూ– ''ఈ సినిమా మంచి విజయం సాధించాలి. దర్శకుడు షేర్ కెరీర్ ఈ చిత్రంతో మరో స్థాయికి వెళ్లాలి'' అన్నారు. ''మాది సినిమా కుటుంబం కాకపోవడంతో కెరీర్ స్టార్టింగ్‌లో కష్టాలు పడ్డాను. ఈ చిత్రంలో ఓ చిన్న పాత్ర కూడా చేశాను. ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు షేర్.

సస్పెన్స్.. థ్రిల్...



అర్జున్ దాస్, దుషారా

'ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ దర్శకుడు శంకర్ తాజాగా 'బ్లడ్ అండ్ చాక్లెట్' చిత్రాన్ని నిర్మించారు. 'షాపింగ్ మాల్, ఏకవీర' తదితర చిత్రాల దర్శకుడు వసంత బాలన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రంలో అర్జున్ దాస్ హీరోగా, దుషారా విజయన్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్, టీజర్‌ను సోషల్ మీడియా ద్వారా నిర్మాత 'దిల్ రాజు' విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 21న రిలీజ్ కానుంది. తెలుగులో ఎస్.ఆర్.డి.ఎస్ సంస్థ విడుదల చేయనుంది.

చిన్న ఉపాయం


ఆకాష్

గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భావనా వళపండల్ హీరోయిన్‌గా పరిచయమవుతున్న చిత్రం 'సర్కారు నౌకరి'. గంగనమోని శేఖర్ దర్శకత్వంలో కె. రాఘవేంద్రరావు నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. 'ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుంది, పెద్ద రోగం – చిన్న ఉపాయం' అనే క్యాప్షన్స్ ఉన్నాయి. ''ఓ కొడుకు, అలానే అతని తల్లి కల నిజమైన క్షణాలివి. నువ్వు ఈ ప్రపంచానికి చెప్పాలనుకుంటున్న కథలే కాదు, యాక్టర్ కావాలన్న నీ కలను సాకారం చేసుకోవడం కోసం నువ్వు పడ్డ శ్రమ, సినిమాల పట్ల నీ ప్రేమకు ఈ ఫస్ట్ లుక్ అద్దం పడుతుంది'' అన్నారు సునీత. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి.


'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 101

SUNDAY Special | ఆదివారం 2-7-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



విపక్షాల ఐక్యతపై గ్యారంటీ లేదు

ప్రతిపక్షాలు ఐక్యంగా ఒక్క తాటిపైకి వస్తాయనడానికి ఎలాంటి గ్యారంటీ లేదని ప్రధానమంత్రి మోదీ అన్నారు.


- వివరాలు 6లో



ఫ్రాన్స్ రణరంగం

ఫ్రాన్స్‌లో వాహన, గృహ దహనాలు, దుకాణాల లూటీలు, ఆస్తుల విధ్వంసం కొనసాగుతున్నాయి.

- వివరాలు 6లో



20 నుంచి పార్లమెంట్ భేటీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20న ప్రారంభమై, ఆగస్టు 11 వరకు కొనసాగుతాయని మంత్రి ప్రహ్లాద్ తెలిపారు.

వివరాలు 6లో ▸



ఊరు.. షాపింగ్ జోరు..

భారత్ ఆన్‌లైన్ షాపింగ్, ఈ-కామర్స్ మార్కెటింగ్‌లో ద్వితీయశ్రేణి, అంతకంటే తక్కువ స్థాయి పట్టణాలూ సత్తా చాటుతున్నాయి.

వివరాలు 12లో ▸



తీస్తా షెతల్వాద్‌కు ఊరట

2002 గోద్రా ఘటన అనంతరం జరిగిన అల్లర్ల కేసుల్లో సామాజిక కార్యకర్త తీస్తా షెతల్వాద్‌కు సుప్రీం ఊరట కలిగించింది.

వివరాలు 6లో ▸



వ్యాగన్ ఫ్యాక్టరీనే!

కాజీపేటలో వ్యాగన్ పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్‌కు బదులుగా వ్యాగన్ల తయారీ ప్రాజెక్టునే రైల్వే ఏర్పాటు చేయనుంది.

వివరాలు 5లో ▸

కారు కసరత్తు



విడివిడిగా... కలివిడిగా..

పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ కానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

నియోజకవర్గాలవారీగా కీలక నేతలకు ఆహ్వానాలు

- సర్వేలు, నివేదికల ఆధారంగా టికెట్ల కసరత్తు కొలిక్కి
- ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు మండలిలో అవకాశాలు?
- అవసరమైన చోట ఇతర పార్టీల నుంచి చేరికలు
- జూలైలోనూ జిల్లా పర్యటనలు కొనసాగించే యోచన

2లో

బీజేపీ మార్పు కూర్పులు



బీజేపీ రాష్ట్ర చీఫ్ మార్పుతోపాటు తెరపైకి సీఎం అభ్యర్థి అంశం

పదవి చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేయని కిషన్‌రెడ్డి

కమలంలో 'ముఖ్య' మథనం

- సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తామంటూ అధిష్టానం పెద్దల హామీ!
- ఇదే సమయంలో 'బీసీ సీఎం' ప్రతిపాదనపైనా పార్టీలో చర్చ
- దీనివల్ల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోజనం ఉంటుందనే అభిప్రాయం
- రేపు జరిగే కేంద్ర కేబినెట్ భేటీ తర్వాత ప్రధాని మోదీ స్పష్టత ఇచ్చే చాన్స్

సాక్షి, హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర చీఫ్ మార్పు విషయంలో ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. దీనితోపాటు ముఖ్యమంత్రి అభ్యర్థి అంశమూ తెరపైకి వచ్చింది. కిషన్‌రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యత ఇవ్వడంతోపాటు సీఎం అభ్యర్థిగా ప్రకటించే అవకాశంపై ఓవైపు.. రాష్ట్రంలో 'బీసీ సీఎం' అభ్యర్థిని ప్రకటిస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందన్న దానిపై మరోవైపు చర్చ మొదలైంది. దీనిపై సోమవారం నాటికి స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

ప్రస్తుతం కిషన్‌రెడ్డికే మొగ్గు ..: కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికే ఈ బాధ్యతలు అప్పగించేందుకే అధిష్టానం పెద్దలు మొగ్గుచూపుతున్నారని, ఈ దిశగా ఆయనపై ఒత్తిడి తెస్తున్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కేంద్ర మంత్రి పదవిని వదులుకోవాల్సి వచ్చే నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కిషన్‌రెడ్డి సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు. దీనితో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కిషన్‌రెడ్డిని బీజేపీ తరఫున ముఖ్యమంత్రి

మిగతా 11వ పేజీలో ▶

- జల్లుల్లేక.. జల్లెడ పట్టి



వారం క్రితం రెండు రోజులు కురిసిన వర్షాలతో ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అన్నదాతలు పంటచేలో పత్తి విత్తనాలను నాటారు. తీరా మూడు రోజులుగా చినుకుజాడ లేకపోగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నాటిన విత్తనం నేలలో మాడిపోకుండా మొలకెత్తించాలనే ఆశతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను పాటిస్తున్నారు. తాంసి మండలం పొన్నారి గ్రామంలో ఓ రైతు తనకున్న రెండు ఎకరాల్లోని పత్తి విత్తనాలను మొలకెత్తించేందుకు ఇలా జల్లెడతో నీరందించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

హస్తం కొత్త 'శీను'

ఖమ్మంలో కాంగ్రెస్ గర్జన

పొంగులేటి చేరిక నేపథ్యంలో భారీగా సభ

భట్టి పాదయాత్ర ముగింపు కూడా ఉండటంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు

100 ఎకరాల్లో ప్రాంగణం.. 5లక్షలకుపైగా జన సమీకరణకు సిద్ధం

హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నేతలు

ఈ సభతో అసెంబ్లీ ఎన్నికలకు శంఖారావం పూరించనున్న హస్తం పార్టీ

2లో



ఖమ్మంలో పాదయాత్రలో అభివాదం చేస్తున్న భట్టి విక్రమార్క

రాష్ట్రంలో తిరిగి పట్టు పెంచుకుని అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహణకు సిద్ధమైంది. సీనియర్లు అంతా ఏకతాటికిపై వస్తుండటం.. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతుండటం.. సీనియర్ నేత భట్టి విక్రమార్క చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ముగుస్తుండటం నేపథ్యంలో దీనికి ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. ఐదు లక్షల మందికిపైగా జనాన్ని సమీకరించేందుకు అంతా సిద్ధం చేసింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సభలో పాల్గొని.. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించనున్నారు.

109 రోజులు... 1,360 కిలోమీటర్లు

17 జిల్లాల్లోని 36 నియోజకవర్గాల్లో సాగిన సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర

- ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని హామీ
- పోడు పట్టాల పంపిణీ తన విజయంగా అభివర్ణన

2లో

సభను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ కుట్రలు

- ఆర్టీసీ బస్సులను ఇవ్వలేదు..
- ప్రైవేట్ వాహనాలను అడ్డుకోవడానికి చెక్‌పోస్టులు పెట్టారు
- నాకు ఏం జరిగినా కేసీఆర్‌దే బాధ్యత
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంలో రాహుల్ గాంధీ పాల్గొనే జన గర్జన సభ విజయవంతం కాకుండా ఉండేందుకు అధికార పార్టీ కుట్రలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తోంది. కొద్ది నెలలు ఆగితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. కేసీఆర్‌ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

2లో

సాగని సాగు..!

వానాకాలం మొదలై నెల రోజులవుతున్నా కరుణించని వరుణుడు	• అత్తెసరు వానలతో వ్యవసాయానికి దెబ్బ • సాగు మొదలైన చాలాచోట్ల మొలకెత్తని విత్తనాలు • మొలకెత్తిన చోట బిందెలతో నీళ్లు పోస్తూ కాపాడుకునేందుకు రైతుల తంటాలు • వానల కోసం ఆశగా ఎదురుచూపులు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: రాష్ట్రంలో సాగు దాదాపుగా ఆగింది. వానాకాలం మొదలై నెల రోజులు అవుతున్నా అత్తెసరు వానలే పడటం, ఇప్పట్లో గట్టి వానలు పడే పరిస్థితీ లేకపోవడం ఆందోళన రేపుతోంది. దాదాపు పది రోజుల కింద కొంత మేర వానలు పడటంతోపాటు భూగర్భ జలాలపై ఆధారపడిన చోట్ల కొంతమేర సాగు మొదలుపెట్టినా.. చాలా వరకు విత్తనాలు

మిగతా 3వ పేజీలో ▶

గుడ్ న్యూస్

ఈ నెలంతా వానలే!

వాతావరణ శాఖ అంచనా

3లో

న్యూస్ రీల్

8 జిల్లాల్లో టి.డయాగ్నొస్టిక్ సెంటర్లు



రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల్లో ఉచితంగా 134 రకాల పరీక్షలు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు. శనివారం ఆయన కొండాపూర్ జిల్లా ఆస్పత్రి నుంచి వర్చువల్‌గా 8 జిల్లాల్లో టీ–డయాగ్నొస్టిక్ సెంటర్లు, 16 జిల్లాల్లో రేడియాలజీ ల్యాబ్‌లను ప్రారంభించారు.

- వివరాలు 3లో▶

ఇదండీ జగత్



ఫ్యాను హోరు.. కారు జోరు..!



ఏపీలో 24 -25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీకే.. దేశంలోనే మూడో అతిపెద్ద పార్టీగా నిలిచే చాన్స్



తెలంగాణలో బీఆర్ఎస్ 9 నుంచి 11 లోక్‌సభ సీట్లు గెలిచే అవకాశం

ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే.. మళ్లీ బీజేపీ సర్కారే

- ఆంధ్రప్రదేశ్‌లో 51 శాతం ఓట్లతో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్
- జాతీయ స్థాయిలో బీజేపీ కూటమికి 285- 325 స్థానాలు
- కాంగ్రెస్ కూటమికి 111–149 స్థానాలు
- టైమ్స్‌నౌ–నవభారత్ 'జన్ గన్ కా మన్' సర్వే వెల్లడి

న్యూఢిల్లీ/ సాక్షి, అమరావతి: దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే.. బీజేపీ కూటమే మూడోసారి అధికారంలోకి వస్తుందని తాజా అధ్యయనం తేల్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 ఎంపీ సీట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని, తెలంగాణలోనూ బీఆర్ఎస్ 9 నుంచి 11 సీట్లతో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని పేర్కొంది. 'జన్ గన్ కా మన్' పేరిట ప్రముఖ

మిగతా 10వ పేజీలో ▶



బస్సు మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

ప్రైవేట్ బస్సు బోల్తా.. ఆపై మంటలు

25 మంది ప్రయాణికులు సజీవ దహనం

- సురక్షితంగా బయటపడిన ఆరుగురు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ

- వివరాలు 6లో



రక్షణ భూములను బదలాయించండి

కేంద్రానికి మంత్రి కేటీఆర్ వినతి

- ప్రధానమంత్రి వచ్చేలోపు తీపి కబురు చెప్పాలి..
- లేదంటే ప్రజల వద్దకే వెళ్తాం
- హైదరాబాద్ ప్రగతిని అడ్డుకోవద్దు
- మీరు 150 ఎకరాలు ఇస్తే.. మేము 500 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధం
- నార్సింగి వద్ద ఇంటర్‌చేంజ్ ప్రారంభం

- వివరాలు 3లో

గ్రూప్-4కు 80% మంది హాజరు

పేపర్-1, 2లో మధ్యస్తంగా ప్రశ్నల స్థాయి

- గణితం నుంచి ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకు ఎక్కువ సమయం పట్టిందన్న అభ్యర్థులు
- ఇటీవల విజయం సాధించిన బలగం చిత్రం నుంచి వచ్చిన ఓ ప్రశ్న

10లో



హైదరాబాద్‌లో ఓ పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులు

క్లుప్తంగా...

మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు

కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రే

సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్రలో కేసీఆర్ ఆర్భాటమే తప్ప బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే స్పష్టం చేశారు. ఆయన శనివారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత కాంగ్రెస్ బలం రోజురోజుకు పెరుగుతోందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలోని చాలామంది నేతలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పిన ఆయన.. ఖమ్మం సభ తర్వాత మిగతా వారి చేరికలు ఉంటాయని వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఎస్సీ, తెలంగాణ సీఎల్పీ నేత ఎస్సీ, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర ఎస్సీ కావడం వల్ల.. ఎస్సీ ఓటు బ్యాంకు మద్దతు అంతా కాంగ్రెస్‌కు ఉంటుందని ఠాక్రే పేర్కొన్నారు.

కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో ఖమ్మం సభలో చెప్పాలి

టీఎస్ రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: సీఎం అభ్యర్థి ఎవరో ఖమ్మం సభలో చెప్పాలని ఏఐసీసీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ డిక్లరేషన్.. ఆ డిక్లరేషన్ కాదు..సీఎం డిక్లరేషన్ చేయాలని శనివారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలు ఇప్పటికీమానని గాయంలా ఖమ్మం జిల్లా ప్రజలను బాధ పెడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పేద విద్యార్థులకు మంచి భోజనం పెట్టండి

ప్రభుత్వానికి వైఎస్ షర్మిల డిమాండ్



సాక్షి, హైదరాబాద్: పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 'నా మనమడు ఏం తింటడో.. రంగయ్య మనమడు కూడా అదే తినాలే'అని చెప్పిన సీఎం కేసీఆర్, పేద విద్యార్థుల కడుపులు ఎండబెడుతున్నారన్నారు. స్కూళ్లలో కనీసం పచ్చడి మెతుకులకు కూడా దిక్కులేదన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో గుడ్డు, బ్రెడ్డు, పప్పు, పాయసంతో కొత్త మెనూ అంటూ ఊదరగొట్టి.. మాటలతో కడుపులు నింపిండే తప్ప.. అమలుకు నోచుకోలేదని ట్విట్టర్ వేదికగా ఆమె మండిపడ్డారు. విద్యార్థులు ఓటర్లు కాదని కేసీఆర్‌కు చిన్న చూపని ఆరోపించారు. వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు.

'లక్షలాది చేతివృత్తుల వారికి సీఎం చేయూత'

సాక్షి, హైదరాబాద్: ఎన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ చేయూతతో లక్షలాది చేతివృత్తుల కులాలవారు లబ్ధి పొందనున్నారని వివిధ కార్పొరేషన్, ఫెడరేషన్‌ల చైర్మన్లు చెప్పారు. మాసాబ్‌ట్యాంక్‌లోని గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, టెక్స్‌టైల్ అభివృద్ధి సంస్థ చైర్మన్ గూడూరి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను లబ్ధిదారులకు సక్రమంగా అందేలా వృత్తి కులాల కార్పొరేషన్లు, ఫెడరేషన్లు తమవంతు కృషి చేస్తున్నాయని స్పష్టం చేశారు. వివిధ కార్పొరేషన్లు, ఫెడరేషన్లు, ఇతర నామినేటెడ్ సంస్థల చైర్మన్లతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించాలని యోచిస్తున్నట్లు వారు వెల్లడించారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు తెలంగాణ నేతలు సిద్ధం

కర్ణాటక మంత్రి బోసు రాజు స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు కేంద్రంగా చాలామంది తెలంగాణ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చలు జరుపుతున్నారని ఆ రాష్ట్ర చిన్న నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్.బోసు రాజు వెల్లడించారు. చాలామంది నాయకులు తనతో టచ్‌లో ఉన్నారని, వారిని పార్టీలో చేర్చుకునే విషయమై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నానని చెప్పారు. ఆదివారం ఖమ్మంలో జరగనున్న జనగర్జన సభలో పాల్గొనేందుకు బోసు రాజు శనివారం హైదరాబాద్ వచ్చారు. నల్లగొండ ఎంపీ ఉత్తమ్, పీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్ తదితరులు శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మంత్రి హోదాలో తన ఇంటికి వచ్చిన బోసురాజుకు సాదర స్వాగతం పలికిన రేవంత్ శాలువాతో సత్కరించారు. అనంతరం బోసురాజు 'సాక్షి'తో మాట్లాడుతూ పార్టీలో ఓపికతో ఉంటే పదవులు వస్తాయనేందుకు తానే నిదర్శనమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. మోదీ కాళ్లు అరిగేలా తిరిగినా కర్ణాటక ప్రజలు బీజేపీని నమ్మలేదని, ఇక్కడ కేసీఆర్ పరిస్థితి కూడా అంతేనని అభిప్రాయపడ్డారు.

విడివిడిగా... కలివిడిగా

పార్టీ ఎమ్మెల్యేలతో భేటీకానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



నియోజకవర్గాలవారీగా కీలక నేతలకు ఆహ్వానాలు

- సర్వేలు, నివేదికల ఆధారంగా టికెట్ల కసరత్తు కొలిక్కి
- ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు మండలిలో అవకాశాలు?
- అవసరమైన చోట ఇతర పార్టీల నుంచి చేరికలు
- జూలైలోనూ జిల్లా పర్యటనలు కొనసాగించే యోచన

సాక్షి, హైదరాబాద్: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహానికి పదును పెడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్... పార్టీ సంస్థాగత అంశాలపై దృష్టి సారిస్తున్నారు. నియోజకవర్గాలవారీగా రాజకీయ స్థితిగతులు, సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, సంస్థాగత బలాలు, బలహీనతలు మదింపు చేస్తున్నారు. అలాగే విపక్ష పార్టీల బలాబలాలు, ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలపైనా లెక్కలు వేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో నియోజకవర్గాలవారీగా జరిగిన ఆత్మీయ సమ్మేళనాలు, జూన్ 2 నుంచి 21 రోజులపాటు జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం కేసీఆర్ ఓ అంచనాకు వచ్చారు. పార్టీ కోసం పనిచేస్తున్న నేతలు, సొంత ప్రయోజనాల కోసం తలనొప్పులు సృష్టిస్తున్న వారి జాబితా కూడా కేసీఆర్ చేతికి అందినట్లు సమాచారం. ప్రభుత్వ నిఘా వర్గాలతోపాటు వివిధ సర్వే సంస్థలు, పార్టీ జిల్లా ఇన్‌చార్జీల నుంచి అందిన నివేదికలను క్రోడీకరించి నియోజకవర్గాలవారీగా అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. జిల్లాలవారీగా పార్టీ ఎమ్మెల్యేల బృందాలతో భేటీ అవుతున్న కేసీఆర్... సందర్భాన్ని బట్టి కొందరిని విడిగా కూడా ప్రగతి భవన్‌కు ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. జిల్లా పర్యటనల సందర్భంగా ఆశావహులు, ఇతరత్రా ముఖ్యులను కూడా ప్రగతి భవన్‌కు వచ్చి కలవాల్సిందిగా కేసీఆర్ సూచిస్తున్నారు. మరోవైపు జిల్లాలు, ప్రాంతాలు, రంగాలవారీగా అపరిష్కృత సమస్యలు, పార్టీలో అంతర్గత విభేదాలు, సర్దుబాట్ల వంటి అంశాలకు కూడా కేసీఆర్ ఎన్నికల వ్యూహంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

టికెట్ల కేటాయింపు కసరత్తు కొలిక్కి

సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్లు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినా సుమారు 15–20 నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు తప్పదనే సంకేతాలు ఇప్పటికే ఇచ్చారు. టికెట్ ఖాయమైన వారు చురుగ్గా పనిచేసుకోవాలని పరోక్షంగా చెబుతున్నారు. మన్నె క్రిశాంక్ (సికింద్రాబాద్ కంటోన్మెంట్), కొత్త ప్రభాకర్‌రెడ్డి (దుబ్బాక), చలిమెడ లక్ష్మీనర్సింహరావు (వేములవాడ) తదితరులకు ఈ తరహా సంకేతాలు అందినందునే పూర్తిస్థాయిలో ఎన్నికలు లక్ష్యంగా పనిచేసుకుంటున్నారు. ఖమ్మంలో తాజాగా జిల్లా పరిషత్ చైర్మన్‌తోపాటు పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు బీఆర్ఎస్‌ను వీడిన నేపథ్యంలో ఎన్నికలు సమీపించేకొద్దీ బీఆర్ఎస్ నుంచి ఈ తరహా వలసలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గస్థాయి నేతలతోపాటు గ్రామస్థాయి నుంచి అవసరమైన చోట చేరికలు ఉండేలా చూసుకోవాలని పార్టీ అధినేత సూచించినట్లు సమాచారం. ఇతర పార్టీల్లో టికెట్ ఆశిస్తున్న నేతలు, అసంతృప్తులు, వారి ప్రభావం చూపే ఓటు బ్యాంకు తదితరాలపై ఇప్పటికే కేసీఆర్ వద్ద సమాచారం ఉంది. దీంతో ఎన్నికలు సమీపించే నాటికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీలో చేర్చుకోవాలనే వ్యూహంతో అధినేత ఉన్నారు.

వామపక్షాలకు చెరో రెండు సీట్లు!

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో అవగాహన ఉంటుందని సీపీఐ, సీపీఎం ఉమ్మడి ప్రకటన నేపథ్యంలో వారికి కేటాయించే సీట్ల సంఖ్య, నియోజకవర్గాల పేర్లపై బీఆర్ఎస్‌లో ఆసక్తి నెలకొంది. అయితే కమ్యూనిస్టు పార్టీలకు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలను కలుపుకొని చెరో రెండు స్థానాలకు మించి ఇచ్చే అవకాశాల లేవని సమాచారం. అసెంబ్లీ టికెట్లకు బదులుగా శాసనమండలిలో చోటు కల్పించేందుకే కేసీఆర్ సుముఖత చూపుతున్నట్లు తెలిసింది. అయితే ప్రస్తుత శాసనసభలో ప్రాతినిధ్యం లేని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అసెంబ్లీలో అడుగు పెట్టే ఉద్దేశంతో కేసీఆర్‌కు తమ ప్రతిపాదనలు సమర్పించినట్లు సమాచారం.

అరడజను సీట్లపై చివరి వరకూ సస్పెన్స్?

అభ్యర్థుల ఎంపికలో విపక్షాల ఎత్తుగడలు, టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేల వ్యవహార శైలి తదితరాలను దృష్టిలో పెట్టుకొని కనీసం అరడజను స్థానాల్లో చివరి నిమిషం వరకు బీఆర్ఎస్‌లో సస్పెన్స్ కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ల ప్రారంభోత్సవాల పేరిట జూన్‌లో విస్తృతంగా జిల్లా పర్యటనలు చేసిన కేసీఆర్ జూలైలోనూ ఈ తరహా సభలు, సమావేశాల్లో పాల్గొనేలా షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల దిశగా పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడంలో భాగంగా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

నేడు ఖమ్మంలో కాంగ్రెస్ ఎన్నికల గర్జన

జనగర్జన సభకు హాజరుకానున్న రాహుల్ గాంధీ

- ప్రత్యేక విమానంలో గన్నవరానికి.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఖమ్మం సభకు..
- భట్టి పాదయాత్ర ముగింపు.. మాజీ ఎంపీ పొంగులేటి చేరిక
- 100 ఎకరాల్లో ప్రాంగణం.. 5లక్షలకు పైగా జన సమీకరణకు ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన ఠాక్రే



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి, నేతలు

సాక్షి, హైదరాబాద్/సాక్షి ప్రతినిధి, ఖమ్మం: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి విజయవాడ మీదుగా నేడు ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ జనగర్జన సభకు హాజరుకానున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5:30 గంటలకు సభా ప్రాంగణానికి రాహుల్ విచ్చేస్తారని గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి. సభ ముగిశాక రోడ్డు మార్గంలో గన్నవరం వెళ్లి అక్కడ నుంచి ఢిల్లీ వెళ్తారని వివరించాయి.

కీలక ప్రకటనకు అవకాశం...

ఈ సభతోనే కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనుంది. రానున్న ఎన్నికల్లో అనుసరించే రాజకీయ వ్యూహం, ఇతర పార్టీలతో పొత్తులు, ప్రజలకు ఇవ్వాల్సిన హామీలపై ఈ వేదిక నుంచే రాహుల్ కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత రాహుల్ గాంధీ తొలిసారి రాష్ట్రానికి వస్తుండటం, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు భారీ స్థాయిలో పార్టీలో చేరనుండటం, సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర ముగింపు జరుగుతుండటంతో ఈ సభకు రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ తగ్గి బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా కాంగ్రెస్ జవసత్వాలు నింపుకుంటున్న వేళ జరుగుతున్న ఈ సభ వేదికగా రాహుల్ ఏం మాట్లాడుతారో, ఎలాంటి రాజకీయ ప్రకటన చేస్తారో, ప్రజలకు ఎలాంటి హామీలిస్తారో అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ సభలో కర్ణాటక మంత్రి బోసురాజుతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం అంతా పాల్గొననుంది.

భారీ స్థాయిలో ఏర్పాట్లు...

జనగర్జన బహిరంగ సభకు అంతా సిద్ధమైంది. ఖమ్మం నగరమంతా కాంగ్రెస్ తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని వైరా రోడ్డులో ఉన్న పొంగులేటి వ్యవసాయ క్షేత్రంలో సుమారు 100 ఎకరాల్లో సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి, పార్టీ నేతలు వీహెచ్, సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ బలరాం నాయక్ సభా ఏర్పాట్లను శనివారం సైతం పరిశీలించారు. ఉమ్మడి ఖమ్మంతోపాటు మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి భారీగా జనాన్ని సభకు తరలించేందుకు ఏర్పాట్లు జరిగాయి. సభకు 5 లక్షల మందికిపైగా తరలించేలా వాహనాలను సిద్ధం చేశామని పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి 'సాక్షి'కి తెలిపారు. 55 అడుగుల ఎత్తులో 144 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో 200 మంది కూర్చొనేలా సభా వేదికను నిర్మించారు. 140 అడుగుల పొడవు, 40 అడుగుల ఎత్తులో భారీ డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. సభాస్థలిని 100 ఎకరాల్లో ఏర్పాటు చేయగా వేదిక ముందు 1.50 లక్షల మంది కూర్చొని వీక్షించేలా గ్యాలరీలు, కుర్చీలు సిద్ధం చేశారు. అలాగే మిగతా వారు సభను వీక్షించేలా 12 భారీ స్క్రీన్లు ఏర్పాటు చేయడంతోపాటు మరో 4 లక్షల మంది నిల్చొని చూసేలా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

109 రోజులు | 1,360 కిలోమీటర్లు

- 17 జిల్లాల్లోని 36 నియోజకవర్గాల్లో సాగిన సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర
- నేడు ఖమ్మంలో రాహుల్ సమక్షంలో ముగియనున్న పీపుల్స్ మార్చ్
- ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని హామీ
- పోడు రైతులకు ప్రభుత్వం పట్టాల పంపిణీ తన విజయంగా అభివర్ణన



ఖమ్మం జిల్లా పాన్నెకల్లులో ఆవిష్కరించిన పైలాన్ వద్ద భట్టి దంపతులు, నాయకులు (ఫైల్)

సాక్షి, హైదరాబాద్/సాక్షి ప్రతినిధి, ఖమ్మం: కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టడమే లక్ష్యంగా 14 వారాల క్రితం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారంతో ముగియనుంది. మార్చి 16న ఆదివాసుల జిల్లా ఆదిలాబాద్‌లోని బోథ్ మండలం బజార్‌హత్నూర్‌లో ప్రారంభమైన భట్టి యాత్ర 109 రోజులపాటు 1,360 కి.మీ. మేర విజయవంతంగా సాగి ఆయన సొంత జిల్లా ఖమ్మంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో పూర్తి కానుంది. ఆదిలాబాద్ జిల్లా నుంచి 17 జిల్లాల మీదుగా 36 నియోజకవర్గాలలోని 750 గ్రామాల్లో పాదయాత్ర సాగేలా ప్రణాళికబద్ధంగా భట్టి ముందుకు సాగారు. ఈ పాదయాత్ర సందర్భంగా లేవనెత్తిన పలు అంశాలపై బీఆర్ఎస్ సర్కార్ స్పందించడాన్ని ఆయన పార్టీ సాధించిన విజయంగా పేర్కొంటున్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన తెలంగాణ గర్జన సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర నాయకులు హాజరవుతున్నారు. ఈ సభలోనే బీఆర్ఎస్ అసంతృప్త నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గురునాథ్‌రెడ్డి, కోరం కనకయ్య వంటి పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారు.

ఏఐసీసీ మార్గదర్శకత్వంలో...

ఏఐసీసీని ఒప్పించి పాదయాత్ర ప్రారంభించిన భట్టికి పార్టీ అగ్రనేతల నుంచి ప్రోత్సాహం లభించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వేందర్‌సింగ్ సుఖ్, తమిళనాడు సీఎల్పీ నేత సెల్వా పేరుతుంగై, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జి, ఎంపీ రంజీత రంజన్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, టీపీసీసీ నాయకులు పాదయాత్రలో పాల్గొనడం కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపింది.

నేతల ఐక్యతారాగం...

కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో ఐక్యతారాగం వినిపిస్తోంది. భట్టి పీపుల్స్ మార్చ్‌కు పలువురు టీపీసీసీ నేతలు సంఘీభావం తెలిపి ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు. అంతర్గత కలహాలతో ఉండే సీనియర్ నేతలంతా కలసికట్టుగా ఒకే వేదికపై పనిచేస్తూ ముందుకు సాగుతుండటం శుభపరిణామమని ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఉగాది, శ్రీరామ నవమి, రంజాన్‌తోపాటు తన పుట్టినరోజును కూడా భట్టి పాదయాత్రలోనే ప్రజల మధ్య జరుపుకున్నారు. బక్రీద్ పండుగను పాలేరు నియోజకవర్గంలోని చేగొమ్మలో ముస్లింలతో జరుపుకున్నారు.

రైతు సమస్యలను ప్రస్తావిస్తూ...

భట్టి విక్రమార్క తన పాదయాత్రలో పోడు భూములు, ధరణి సమస్యలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తడంలో విజయం సాధించారు. ధరణి సమస్యను లేవనెత్తడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తదితరులు ఈ సమస్యపై తమ వాదనను వినిపించేలా చేశారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేయనున్నట్లు పార్టీ విధానాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూములు, ధరణి సమస్యలను పరిష్కారిస్తామన్న భరోసాను ప్రజల్లో కల్పించగలిగారు. భట్టి పాదయాత్రలో భాగంగా లేవనెత్తిన పోడు భూములకు పట్టాల సమస్యకు పరిష్కారం కల్పిస్తూ శుక్రవారం ఆసిఫాబాద్‌లో సీఎం కేసీఆర్ పట్టాల పంపిణీ ప్రారంభించడాన్ని ఆయన తన విజయంగానే పేర్కొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే ప్రగతి భవన్ పేరు మార్పు

కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి



కాచిగూడ (హైదరాబాద్): తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ పేరును ప్రజా ప్రగతి భవన్‌గా మారుస్తామని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌ను కల్వకుంట్ల భవన్‌గా మార్చివేశారని ఆయన విమర్శించారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు అధ్యక్షతన శనివారం రాత్రి కాచిగూడ డివిజన్ లింగపల్లి చౌరస్తాలో మహాజన్ సంపర్క్ అభియాన్ బహిరంగ సభ జరిగింది. సభలో కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, 9 సంవత్సరాలుగా సీఎం ఎక్కడ ఉన్నారో తెలియదని, ఆఫీసుకు రాలేదని, ప్రజలను కలువలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలను, ఎంపీలను కలువడు, ప్రజలను కలవడు, రైతులను, మహిళలను, విద్యార్థి సంఘాలను కలువడు. ఎంతసేపూ ఆయన ఆయన కుటుంబ సభ్యులను మాత్రమే కలుస్తారని అన్నారు. కేసీఆర్ కుటుంబం డైనింగ్ టేబుల్ వద్ద కూర్చుని తెలంగాణ ప్రజల బ్రతుకులు రాస్తారని విమర్శించారు. 12 వందల మంది ప్రాణాలు త్యాగం చేసి తెలంగాణ తెచ్చుకుంది కల్వకుంట్ల కుటుంబం కోసమా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఖాళీ స్థలాలు కనిపిస్తే కబ్జాలు చేస్తున్నారని విమర్శిం చా రు. ప్రభుత్వ దోపిడీపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌కు భద్రాద్రి జెడ్పీ చైర్మన్ రాజీనామా

ఇల్లెందు/టేకులపల్లి: కొన్నాళ్లుగా బీఆర్ఎస్‌తో విబేధిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఆయన ఇల్లెందులో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో సీనియర్లకు గౌరవమర్యాదలు దక్కకపోగా, హామీల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీంతో పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట ఆదివారం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆయనతో పాటు గార్ల జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ సహా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు పలువురు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు. దీనిపై ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ మాట్లాడుతూ, 56 మంది రాజీనామా చేసినట్లు కనకయ్య ప్రకటించటం అవాస్తవమని, ఆయనతో ఎవరూ వెళ్లటం లేదన్నారు.

తెలంగాణలో దూకుడు పెంచాల్సిందే

- తొమ్మిదేళ్ల కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షుల సమావేశంలో జేపీ నడ్డా



సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే నాలుగైదు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తెలంగాణపై మరింత దృష్టి సారించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచించారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దక్షిణాదిన ముఖ్యంగా తెలంగాణలో పాగా వేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మరింత దూకుడు పెంచాలన్నారు. ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులతో జరిగిన కీలక భేటీలో జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌లు తరుణ్ ఛుగ్, సునీల్ భన్సల్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఏపీ నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంస్థాగత వ్యవహారాలు, పార్టీ బలోపేతం సహా పలు అంశాలపై జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్ పలు సూచనలు చేశారు. ఈ ఏడాది నవంబర్–డిసెంబర్ నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లోని తాజా రాజకీయ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి గురించి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌లను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో ఐదు రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మధ్యప్రదేశ్, మిజోరం మినహా బీజేపీ అధికారంలోలేని ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, తెలంగాణ రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని, గత తొమ్మిదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించిన పూర్తి సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాతీయ ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులకు జేపీ నడ్డా సూచించారని తెలిసింది.

నాయకత్వ మార్పుపై చర్చ లేదు: కె.లక్ష్మణ్

తెలంగాణలో నాయకత్వ మార్పుపై అధిష్టానం దగ్గర ఎలాంటి చర్చ జరగలేదని.. కేవలం మీడియాలో మాత్రమే చర్చ జరుగుతోందని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు, మోర్చా అధ్యక్షులతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం ముగిసిన తర్వాత లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్, కేసీఆర్‌లు కలిసి బీజేపీని అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రను దీటుగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. బీజేపీ జన్ సంపర్క్ అభియాన్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, త్వరలోనే బీసీ గర్జనలు, సామాజిక సమ్మేళనాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించామని లక్ష్మణ్ వెల్లడించారు. వచ్చేవారం ఢిల్లీలో మరోసారి మోర్చాల సమావేశం ఉంటుందని తెలిపారు.

'ఉమ్మడి పౌరస్మృతి' మతాలను రెచ్చగొట్టే కుట్ర

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ



సాక్షి, హైదరాబాద్: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి పౌరస్మృతిని తెరపైకి తీసుకువచ్చారని, ఈ అంశం ద్వారా మతాలను రెచ్చగొట్టి లబ్ధి పొందడానికి కుట్ర చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి పౌర స్మృతిని వ్యతిరేకించిన మోదీ, ప్రధాని అయ్యాక సమర్థిస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన మఖ్దూం భవన్‌లో పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, ఎస్.బాలమల్లేశ్, నరసింహలతో కలసి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి పౌరస్మృతికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. మణిపూర్‌లో అల్లర్లను ప్రధాని మోదీ పట్టించుకోవడం లేదని, ఆ రాష్ట్రంలో అటవీ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు మోదీ సర్కార్ కుట్ర చేయడంతోనే అల్లర్లు జరుగుతున్నాయని విమర్శించారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు ఢిల్లీలో పార్టీ జాతీయ సమితి సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు.

శ్రీలంకకు నారాయణ

శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ 80వ మహాసభలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయని నారాయణ తెలిపారు. ఈ సభలకు సీపీఐ తరఫున తాను హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు.

ఖమ్మం సభను అడ్డుకోవడానికి కుట్రలు

- ఆర్టీసీ బస్సులను ఇవ్వలేదు..
- ప్రైవేట్ వాహనాలను అడ్డుకోవడానికి చెక్‌పోస్టులు పెట్టారు
- నాకు ఏం జరిగినా కేసీఆర్‌దే బాధ్యత
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పొంగులేటి

ఖమ్మం మయూరి సెంటర్: ఖమ్మంలో రాహుల్ గాంధీ పాల్గొనే తెలంగాణ జనగర్జన సభ విజయవంతం కాకుండా ఉండేందుకు అధికార పార్టీ కుట్రలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తోందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అయితే, రాజ్యం ఎప్పుడూ ఒకరి సొత్తు కాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. శనివారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ కొద్ది నెలలు ఆగితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్‌ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలో జరిగే జనగర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో తనతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరనున్నారని చెప్పారు. అయితే ఈ సభకు ప్రజలు వచ్చేందుకు ఆర్టీసీ బస్‌లు ఇవ్వకపోగా, ప్రైవేట్ వాహనాలను అడ్డుకునేలా చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తమ చేతుల్లో ఉందనే భావనతో ఇలా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలు సభ పెట్టుకున్నప్పుడు ఒక బస్‌కు నగదు చెల్లించి.. 4 బస్సులను ఉపయోగించుకున్నారని ఆరోపించారు. కాగా, సభకు ఖమ్మం నుంచి ఎవరూ రాకుండా శనివారం ఉదయం 7 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 4 గంటల వరకు తాగునీటి సరఫరా నిలిపివేశారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతాం..

కార్యకర్తలను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతూ వారికి అండగా నిలుస్తామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ నేతల చెప్పు చేతల్లో ఉన్న కొందరు అధికారులు.. ఇకనైనా తీరు మార్చుకోవాలని సూచించారు. తనకు, కార్యకర్తలకు ఏదైనా జరిగితే అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు.

పోస్టర్లు అవాస్తవం: సీపీ

ఖమ్మం క్రైం: డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబును హత్య చేస్తామని ఖమ్మంలో పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ విచారణలో దీనిపై ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లభించలేదని, ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సామాజిక మాధ్యమాల్లో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గతంలోనూ మువ్వా విజయ్‌బాబుకు ప్రాణహాని ఉందని ఆయన కానీ, ఆయన తరఫున మరెవరుకానీ ఫిర్యాదు చేయలేదని, ముప్పు జాబితాలో ఆయన లేరని స్పష్టం చేశారు. తప్పుడు కథనాలు సృష్టించి ప్రజలు తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

క్లుప్తంగా...

ఐఎస్‌బీసీ గౌరవ చైర్మన్‌గా ఎస్ఎస్ రాజమౌళి



సాక్షి, హైదరాబాద్: క్రికెట్ ఆటను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన పెంచి ఉత్తమ ఆటగాళ్లను తయారు చేసే దిశగా ఇండియన్ స్కూల్ బోర్డ్ ఫర్ క్రికెట్ (ఐఎస్‌బీసీ) ఏర్పాటైంది. కొత్తగా ఏర్పాటైన ఐఎస్‌బీసీకి గౌరవాధ్యక్షుడిగా ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని ఎన్నుకున్నట్లు ఐఎస్‌బీసీ ఫౌండర్ సీఈఓ సునీల్‌బాబు కొలనుపాక వెల్లడించారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ఐఎస్‌బీసీ నిర్వహించిన మీడియా సమావేశంలో కార్యాచరణ ప్రకటించారు. క్రికెట్ క్రీడాకారుల తయారీకి ఐఎస్‌బీసీ మూడంచెల పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. 2024 జనవరిలో స్కూల్స్ క్రికెట్ ప్రపంచకప్ నిర్వహించనున్నామని ఈ ప్రపంచకప్‌లో ఎనిమిది దేశాలు పాల్గొంటాయని తెలిపారు.

ఎనిమిది ఫ్రాంచైజీలతో టాలెంట్‌లీగ్...

అంతకుముందు ప్రాజెక్ట్ స్కూల్ వరల్డ్‌కప్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 766 జిల్లాల్లో ఇంటర్ డిస్ట్రిక్, ఇంటర్ స్టేట్, ఇండియన్ స్కూల్ టాలెంట్ లీగ్ (ఐఎస్‌టీఎల్) నిర్వహించనున్నారు. ఇండియన్ స్కూల్ టాలెంట్ లీగ్‌లో ఎనిమిది ఫ్రాంచైజీలు ఆడతాయి. ఈ లీగ్‌లో విజేతగా నిలిచిన జట్టు స్కూల్ ప్రపంచకప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది.

ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల గడువు పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫస్టియర్ ప్రవేశాలకు చివరి తేదీని ఈ నెల 25 వరకు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ మేరకు విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకోవాలని అన్ని కాలేజీల ప్రిన్సిపాళ్లకు సూచించింది.

'బీసీ రాజకీయ పాలసీని ప్రకటించాలి'



సాక్షి, హైదరాబాద్: ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న తెలంగాణ గర్జన సభలో బీసీ రాజకీయ పాలసీని ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. కర్ణాటక రాష్ట్రం తరహాలో తెలంగాణలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని కోరారు. బీసీలకే ముఖ్యమంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటిస్తూ బీసీ రాజకీయ పాలసీని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బహిరంగ లేఖ విడుదల చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సామాజిక సమీకరణలు, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు, బీసీలకే సీఎం పీఠం కట్టబెట్టినట్టు.. అదే ఫార్ములాను అమలు చేస్తామని ఖమ్మం బహిరంగ సభలో రాహుల్ గాంధీ స్పష్టం చేయాలని కోరారు.

ట్రాక్‌ల నిర్వహణ.. వివిధ మార్గాల్లో 24 రైళ్లు రద్దు

సాక్షి, హైదరాబాద్: ట్రాక్‌ల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి దృష్ట్యా వివిధ మార్గాల్లో ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు 24 రైళ్లను రద్దు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్.రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మరో 7 రైళ్లను పాక్షికంగా రద్దు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కాజీపేట్–డోర్నకల్, విజయవాడ–డోర్నకల్, భద్రాచలం–విజయవాడ, సికింద్రాబాద్–వరంగల్, సికింద్రాబాద్–వికారాబాద్, సిర్పూర్ టౌన్–కరీంనగర్, సిర్పూర్‌టౌన్–భద్రాచలం, కాచిగూడ–నిజామాబాద్, కరీంనగర్–నిజామాబాద్, తదితర మార్గాల్లో నడిచే రైళ్లు రద్దు కానున్నట్లు వెల్లడించారు. అలాగే కాచిగూడ–మహబూబ్‌నగర్, కాచిగూడ–కర్నూలు, కాచిగూడ–నంద్యాల మార్గాల్లో నడిచే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు హైదరాబాద్‌లో 22 ఎంఎంటీఎస్ రైళ్లను కూడా ఈ నెల 3 నుంచి 9 వరకు రద్దు చేయనున్నట్లు సీహెచ్.రాకేశ్ పేర్కొన్నారు.

స్కూల్లో దింపుతానని వెళ్లి.. కుమారుడితో కలిసి తండ్రి బలవన్మరణం

కాజీపేట: మానసిక స్థితి సరిగ్గా లేని ఓ తండ్రి.. కుమారుడిని పాఠశాలలో దించివస్తానని వెళ్లి వడ్డెపల్లి ట్యాంక్‌బండ్ రిజర్వాయర్‌లో కొడుకుతో సహా దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా కాజీపేటలో శనివారం వెలుగులోకి వచ్చింది. వరంగల్ నగరంలోని కనకదుర్గ కాలనీకి చెందిన శిలమంతుల రవీందర్ (35) రెండేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యుల సహకారంతో చికిత్స తీసుకుంటున్నాడు. శుక్రవారం ఉదయం కుమారుడు శ్రీచరణ్ (7)ను పాఠశాలలో దించి వస్తానంటూ ఇంట్లో చెప్పి వెళ్లిన రవీందర్ తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు బంధుమిత్రుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో భార్య దివ్య భర్త, కుమారుడు కనిపించట్లేదంటూ సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం వడ్డెపల్లి ట్యాంక్ బండ్‌లో రెండు మృతదేహాలు తేలినట్లు అందిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని దివ్యను పిలిపించగా అవి భర్త, కుమారుడివేనని ఆమె గుర్తించారు.



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి పరిస్థితిదీ..



ఇది జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో ఓ రైతు వేసిన పత్తి పంట. భూమిలోనే గింజలు మురిగిపోకుండా బాటిళ్లతో నీళ్లు పోస్తున్న రైతు కూలీలు వీరు.

సాగని సాగు..!

▶ మొదటి పేజీ తరువాయి

మొలకెత్తలేదు. మొలకెత్తిన చోట కూడా వాటిని కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. దీనితో చాలాచోట్ల రైతులు సాగు పనులు ఆపేసి.. వానల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ సహా ప్రధాన రిజర్వాయర్లన్నింటిలో జల మట్టాలు అడుగంటి పోయాయి. జూరాలలో సగం నీరు కూడా లేకపోగా, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల (కేఎల్ఐ) ప్రాజెక్టు అడుగంటే ఉన్నాయి. దీనితో ఈసారి వ్యవసాయంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

వానల జాడ లేక..

సాధారణంగా జూన్ తొలివారంలో నైరుతి రుతుపవనాలు తెలంగాణకు చేరి, వానలు మొదలవుతాయి. కానీ ఈసారి చాలా ఆలస్యంగా జూన్ మూడో వారంలో రుతుపవనాలు ప్రవేశించాయి. ఆ సమయంలో రెండు, మూడు రోజుల పాటు కొన్ని జిల్లాలో ఓ మోస్తరు వానలు పడ్డాయి. తర్వాత అవీ తగ్గిపోయాయి. చాలా జిల్లాల్లో తీవ్ర స్థాయిలో లోటు వర్షపాతం ఉంది. అప్పుడప్పుడు పడుతున్న వానలపై ఆధారపడి బోర్లు, బావుల కింద పలుచోట్ల రైతులు పంటల సాగు మొదలుపెట్టారు. అందులో ఎక్కువ మొత్తంలో పత్తి వేశారు. కానీ వానల జాడ లేక పత్తి విత్తనాలు మొలకెత్తకుండా నేలలోనే మాడిపోతున్నాయి. పలుచోట్ల మొలకెత్తినా వాన లేక వాటిని కాపాడుకునేందుకు రైతులు నానాతంటాలు పడాల్సి వస్తోంది. కుండలు/బిందెలతో, ట్రాక్టర్లతో, స్ప్రింక్లర్ల ద్వారా మొలకలకు నీళ్లు పోస్తూ భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

ముందస్తు వెనక్కే..!

ఇటీవలి రబీ సీజన్ ముగింపులో అకాల వర్షాలకు పంటలు దెబ్బతినడంతో.. పంటల సాగును ముందుకు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఖరీఫ్ సాగును జూన్ తొలి వారంలో మొదలుపెట్టాలని సూచించింది. కానీ వర్షాలు పడక సాగు ఆలస్యం అవుతున్న పరిస్థితి నెలకొంది. ఇలా ఖరీఫ్ ఆలస్యమైతే, తర్వాత రబీ సాగు మొదలవటానికీ జాప్యం తప్పదని వ్యవసాయ వర్గాలు చెప్తున్నాయి.

అత్యధికంగా వేసింది పత్తి పంటే..

సాధారణంగా ఖరీఫ్‌లో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈసారి వానల్లేక వరినార్లు వేయడానికే రైతులు ముందుకు రావడం లేదు. కొంతమేర రైతులు పత్తి సాగు మొదలుపెట్టారు. వరంగల్ జిల్లాలో అత్యధికంగా 3,99,675 ఎకరాల్లో పత్తి వేశారు. నల్లగొండ జిల్లాలోనూ 2.50 లక్షల ఎకరాల్లో పత్తి వేశారు. ఈ రెండు జిల్లాల్లో వరిసాగు మొదలుకాలేదు. కరీంనగర్ జిల్లాలో వర్షాధారంగా పత్తి, బోర్లు, బావుల కింద కొంతమేర వరి పంట వేశారు. పెద్దపల్లి జిల్లాలో సాగు మొదలే కాలేదు. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే బావుల కింద వరి నారు పోశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువగా పత్తి సాగు చేశారు. నిజామాబాద్ జిల్లాలో 30,054 ఎకరాల్లో వరి వేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు సాగైన దానిలో 70 శాతం పత్తి పంటే ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

అడుగంటిన జలాశయాలు.. అందని నీళ్లు..

- నాగార్జునసాగర్ జలాశయం నుంచి ప్రస్తుతం వ్యవసాయానికి ముందస్తుగా నీరిచ్చే పరిస్థితి లేదు. సాగర్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులు (312.50 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 519.70 అడుగులే (148.72 టీఎంసీలు) ఉంది. కుడి, ఎడమ కాల్వలకు నీరివ్వాలంటే జలాశయంలో 570 అడుగుల మేర నీరుండాలి.
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 20 టీఎంసీలే నీరుంది. ఒక్క పంటకు నీరు ఇవ్వాలన్నా ప్రాజెక్టులో 56 టీఎంసీల నీళ్లు ఉండాలి.

ఇప్పటివరకు జరిగిన పంటల సాగు (ఎకరాల్లో)

ఉమ్మడి జిల్లా	అంచనా	ఇప్పటి వరకు సాగు
వరంగల్	14,76,649	5,19,735
నల్లగొండ	22,48,651	3,23,900
కరీంనగర్	11,62,061	2,22,505
మహబూబ్‌నగర్	20,17,917	2,64,274
నిజామాబాద్	10,03,622	61,218
ఖమ్మం	12,27,409	1,31,251
ఆదిలాబాద్	18,43,000	10,16,000
మెదక్	16,47,315	3,03,620

- గోదావరి, ప్రాణహితలో ప్రవాహాలు లేక.. కాళేశ్వరం (మేడిగడ్డ) వద్ద నీటి మట్టం తగ్గింది. సరస్వతి బ్యారేజీలో 10.87 టీఎంసీలకుగాను 6 టీఎంసీలు, లక్ష్మీ బ్యారేజీలో 16.17 టీఎంసీలకుగాను 3.35 టీఎంసీలే ఉన్నాయి. దేవాదులకు నీటి సరఫరా నిలిచిపోయింది.
- లోయర్ మానేరు డ్యామ్ సామర్థ్యం 24 టీఎంసీలకుగాను ప్రస్తుతం 7.3 టీఎంసీలే ఉన్నాయి. 10 టీఎంసీలకుపైన నీళ్లు ఉంటేనే సాగుకు వదులుతారు. • జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9.657 టీఎంసీలకు 7.371 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఇక్కడ 7.9 టీఎంసీల పైన ఉంటేనే సాగు నీటిని విడుదల చేస్తారు. • కోయిల్‌సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 2.27 టీఎంసీలుకాగా.. ప్రస్తుతం 0.4 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (కేఎల్ఐ) ప్రాజెక్టు సామర్థ్యం 4 టీఎంసీలుకాగా.. ప్రస్తుతం ఒక టీఎంసీ నీరు కూడా లేదు. ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యం 4 టీఎంసీలకుగాను 0.03 టీఎంసీలే నీళ్లున్నాయి.

ఈ రైతు పేరు శెవ్వ రామస్వామి, మహబూబ్ నగర్ జిల్లా ఉప్పునుంతల మండలం. ఇటీవలే మూడెక రాల్లో పత్తి విత్తనాలు వేశారు. కానీ వానల్లేక స్ప్రింక్లర్లతో తడుపుతూ మొలకలను బతికించుకుంటున్నారు. మొలకలు ఎండిపోతున్నాయని, ఇంకా వానలు పడకుంటే అంతా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఈయన నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని గాగిళ్లాపురం గ్రామానికి చెందిన కొండ్ర మల్లయ్య. మూడెకరాల్లో పత్తి వేశారు. అందులో కొన్ని మాత్రమే మొలకెత్తాయి. స్ప్రింక్లర్లతో నీటిని పెడుతూ కాపాడుకుంటున్నారు.



ఈ నెలంతా వానలే!

- సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదుకు అవకాశం
- గత నెలలో ఏకంగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు
- ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- ఈ నెల 4, 5, 6 తేదీల్లో రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు



సాక్షి, హైదరాబాద్: వానాకాలం ఇక జోరందుకోనుంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. నైరుతి రుతుపవనాల సీజన్ జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు పరిగణిస్తారు. అయితే జూన్ నెలలో మూడు వారాల తర్వాత రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడంతో వానలు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వానలు జోరందుకున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఈనెలలో సాధారణ వర్షపాతం 24.44 సెంటీమీటర్ల మేర నమోదు కావాల్సి ఉంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండటంతో ఈ నెలలో సాధారణంకంటే ఎక్కువగా వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. జూలై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా వర్షపాతం నమోదు అంచనాలను వాతావరణ శాఖ విడుదల చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో సాధారణం కంటే 10 శాతం అధికంగా వర్షాలు కురుస్తాయని వివరించింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులు పలుచోట్ల మోస్తరు నుంచి భారీవర్షాలు, ఒకట్రెండు చోట్ల అతి భారీ వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ సూచించింది. ఈనెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

జూన్‌లో 46 శాతం లోటు....

జూన్ 22న రాష్ట్రంలోకి వచ్చిన నైరుతి వచ్చినప్పటికీ చాలాచోట్ల మోస్తరు వానలే కురిశాయి. జూన్‌లో 12.93 సెంటీమీటర్ల సగటు వర్షం కురవాల్సి ఉండగా, నెలా ఖరు నాటికి 7.27 సెంటీమీటర్లు మాత్రమే నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 46శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 7 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, నారాయణపేట్ జిల్లాల్లో జూన్ నెల సాధారణ వర్షపాతం నమోదైంది. 18 జిల్లాల్లో లోటు వర్షపాతం, మరో 8 జిల్లాల్లో అత్యంత లోటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. జూలైలో మాత్రం వర్షాలు ఆశించిన స్థాయిలో కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

8 జిల్లాల్లో టీ-డయాగ్నొస్టిక్ సెంటర్లు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

- కొండాపూర్‌లో టీ–డయాగ్నొస్టిక్ సెంటర్, రేడియాలజీ ల్యాబ్ ప్రారంభం
- టీ–డయాగ్నొస్టిక్ సెంటర్లలో ఉచితంగా 134 రకాల పరీక్షలు
- నారాయణపేట్, మేడ్చల్‌లో త్వరలో ల్యాబ్‌లు



కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో టీ–డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గచ్చిబౌలి (హైదరాబాద్): రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల్లో ఉచితంగా 134 రకాల పరీక్షలు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు. శనివారం ఆయన కొండాపూర్ జిల్లా ఆస్పత్రి నుంచి వర్చువల్‌గా 8 జిల్లాల్లో టీ–డయాగ్నొస్టిక్ సెంటర్లు, 16 జిల్లాల్లో రేడియాలజీ ల్యాబ్‌లను ప్రారంభించారు. అనంతరం కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో టీ–డయాగ్నొస్టిక్ సెంటర్, రేడియాలజీ ల్యాబ్, న్యూ బార్న్ బేబీ కేర్ సెంటర్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ 31 జిల్లాలలోని పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలలో రోగులకు ఉచితంగా 134 రకాల పరీక్షలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా పీహెచ్‌సీలలో నమూనాలు ఇస్తే టీ–డయాగ్నొస్టిక్ సెంటర్లలో పరీక్షలు చేసి 24 గంటల్లో పేషెంట్, డాక్టర్ల ఫోన్‌లకు రిపోర్ట్‌లు పంపుతారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే రోగులకు ఉచిత పరీక్షలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రేడియాలజీ ల్యాబ్‌లలో మహిళల్లో కేన్సర్‌ను గుర్తించేందుకు మెమోగ్రామ్, హై అండ్ అల్ట్రాసౌండ్, టీఫా స్కాన్, ఎక్స్‌రే మిషన్, 2డికో ఏకో మిషన్‌లు ఏర్పాటు చేశామన్నారు. నారాయణపేట, మేడ్చల్ జిల్లాలలో త్వరలోనే ల్యాబ్‌లు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. పేదలు ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలన్నారు.

కొత్తగా 1,400 మంది ఆశావర్కర్లు

నిమ్స్‌లో త్వరలో రోబోటిక్ వైద్య పరికరాలు తీసుకొచ్చి.. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా మంచి వైద్య సేవలందిస్తామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌కు కొత్తగా మరో 1,400 మంది ఆశావర్కర్లు రానున్నారని మంత్రి తెలిపారు. కాగా, తెలంగాణ డాక్టర్లు కరోనా సమయంలో చాలా అద్భుతంగా పని చేశారని, ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, బండ ప్రకాశ్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్వేత మొహంతి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, రంగారెడ్డి జిల్లా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ వరదాచారి తదితరులు పాల్గొన్నారు.

గురునానక్, శ్రీనిధి కళాశాలల విద్యార్థులకు న్యాయం

- ఇతర కళాశాలల్లో సర్దుబాటు
- నిర్ణయించిన ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: అనుమతుల్లేని గురునానక్, శ్రీనిధి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరిన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారిని ఇతర ఇంజనీరింగ్ కళాశాలల్లో చేర్చేందుకు విధానపరమైన నిర్ణయం తీసుకోనుంది. ఈ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన దాదాపు 3 వేల మంది విద్యార్థులను ఇతర కళాశాల ల్లో చేర్చి, విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనుమతుల్లేని కళాశాలల్లో చేరిన విద్యార్థులు ఆందోళన పడవద్దని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, విజ్ఞప్తి చేశారు. వారి తగిన న్యాయం చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.

అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కుమారస్వామి



మన్సూరాబాద్: అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మన్సూ రాబాద్ డివిజన్ అమ్మదయకాలనీకి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాతి కుమారస్వామిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

రక్షణ భూములను బదలాయించండి

కేంద్రానికి మంత్రి కేటీఆర్ వినతి

- నార్సింగి వద్ద ఇంటర్‌చేంజ్ ప్రారంభం



నార్సింగిలో ఔటర్‌రింగ్ రోడ్డు ఇంటర్‌చేంజ్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

మణికొండ: హైదరాబాద్ అభివృద్ధికి అవసరమైన 150 ఎకరాల రక్షణ భూమిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి వచ్చేలోపు తీపికబురు చెప్పాలని ఐటీ, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. అలా చేయలేదంటే ప్రజల వద్దనే తేల్చుకుంటామని స్పష్టంచేశారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో రూ.29.50 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేసిన ఔటర్‌రింగ్ రోడ్డు ఇంటర్‌చేంజ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలిసి జూబ్లీబస్ స్టేషన్ నుంచి షామీర్‌పేట, కండ్లకోయ, సుచిత్ర సర్కిల్ వరకు 36 కి.మీ. స్కైవే, మెహిదీపట్నంలో స్కైవాక్, అత్తాపూర్, మణికొండలలో లింక్‌రోడ్ల నిర్మాణాలకు రక్షణ భూములను ఇవ్వాలని కోరామన్నారు. మరో వారం రోజుల్లో ప్రధానమంత్రి హైదరాబాద్ వస్తున్నట్టు తెలిసిందని, అంతలోపు రక్షణశాఖ మంత్రి, అధికారులకు ఆదేశాలు ఇచ్చి భూములను బదలాయించాలని కోరారు. పలుచోట్ల రక్షణ శాఖకు చెందిన 150 ఎకరాలు హైదరాబాద్ అభివృద్ధికి అవసరం పడుతోందని, దానికి బదులుగా శామీర్‌పేటలో 500 ఎకరాల భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. హైదరాబాద్‌లో వరదలు వచ్చినా, ఎస్టీపీలు కట్టినా ఎలాంటి సహాయం చేయటం లేదన్నారు. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే చేయాలని, మిగతా సమయాల్లో అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పి.సబితారెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

విశ్వనగరంగా అభివృద్ధి

హైదరాబాద్‌కు మరిన్ని హంగులు కల్పించి విశ్వనగరంగా మార్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. వచ్చే నెలలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న సైకిల్ ట్రాక్, కోకాపేట, మల్లంపేటలలో మరో రెండు ఔటర్ ఇంటర్‌చేంజ్‌లను ప్రారంభిస్తామన్నారు. నార్సింగి ఇంటర్‌చేంజ్ వల్ల నార్సింగి, మెహిదీపట్నం, గండిపేట, కోకాపేట, శంకర్‌పల్లి ప్రజలు ఔటర్‌రింగ్ రోడ్డు ఎక్కే అవకాశం సమీపంలోనే ఏర్పడిందన్నారు. రాబోయే రోజుల్లో మూసీనదిని శుద్ధి చేయడంతోపాటు దాని వెంట నార్సింగి నుంచి నాగోల్ వరకు 55 కి.మీ. మేర రూ.10వేల కోట్లతో ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మిస్తామని వెల్లడించారు.

వందశాతం శుద్ధీకరణ

వందశాతం మురుగునీటి శుద్ధీకరణను వచ్చే సెప్టెంబర్ వరకు పూర్తి చేసి దేశంలోనే మొదటి నగరంగా హైదరాబాద్‌ను నిలుపుతామని మంత్రి కేటీఆర్ చెప్పారు. కోకాపేటలో ఆయన రూ.66.15 కోట్లతో జలమండలి ఏర్పాటు చేసిన అధునాతన 15 ఎంఎల్‌డీల ఎస్టీపీని ప్రారంభించిన. అనంతరం మాట్లాడారు. వంద శాతం మురుగునీటిని శుద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో మొదటి అడుగు కోకాపేటలో వేశామన్నారు. రూ.3,866 కోట్లతో 31 చోట్ల 1200 ఎంఎల్‌డీల ఎస్టీపీలను ఏర్పాటు చేస్తున్నామని వాటిని సెప్టెంబర్‌కల్లా ప్రారంభిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 2వేల ఎంఎల్‌డీల మురికినీరు ఉత్పత్తవుతోందన్నారు. దేశంలో ఏ మహానగరంలో కూడా 30 నుంచి 40 శాతం మురుగునీటి శుద్ధి జరగటం లేదని పేర్కొన్నారు.

అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

దళారుల సమాచారం ఇస్తే రూ.3 లక్షల బహుమతి: టీఎస్ఎల్‌పీఆర్‌బీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినట్లు చైర్మన్ వి.వి. శ్రీనివాస్‌రావు ప్రకటించారు. కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు వివిధ స్థాయిల్లో నిర్వహించిన పరీక్షలకు సంబంధించి తుది రాతపరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి సరిఫికెట్ల పరిశీలన పూర్తయి, క్రోడీకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాథమిక రాత పరీక్ష, ఆ తరువాత దేహదారుఢ్య పరీక్ష, తుది రాత పరీక్ష తరువాత మొత్తం 1.2 లక్షల మందికి చెందిన దరఖాస్తులు పూర్తి పారదర్శకంగా వెరిఫికేషన్ జరిగినట్లు వివరించారు. ఉద్యోగుల ఎంపిక తుది దశకు చేరుకుంటున్న తరుణంలో బ్రోకర్లు, మధ్యవర్తులు రంగప్రవేశం చేస్తారని, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని హామీలు ఇస్తారని, అలాంటి వారి పట్ల అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇలాంటి మధ్య దళారులకు సంబంధించిన సమాచారం అందిస్తే రూ. 3 లక్షల రివార్డు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. ఉద్యోగాలు మెరిట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. మధ్యదళారీలు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే 93937 11110 లేదా 93910 05006కు ఫోన్ చేసి చెప్పవచ్చని బోర్డు చైర్మన్ తెలిపారు.



ఆకాశమునకెక్కి మరల దిగినవాడెవడు? తన పిడికిళ్లతో గాలిని పట్టుకొన్నవాడెవడు? భూమియొక్క దిక్కులన్నిటిని స్థాపించిన వాడెవడు? ఆయన పేరేమో ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా?

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** చతుర్దశి రా.7.19 వరకు, తదుపరి పౌర్ణమి, **నక్షత్రం:** జ్యేష్ఠ ప.12.34 వరకు, తదుపరి మూల, **వర్జ్యం:** రా.8.16నుండి 9.47 వరకు, **దుర్ముహూర్తం:** ప.4.48 నుండి 5.40 వరకు, **అమృతఘడియలు:** తె.5.24 నుండి 6.54 వరకు (తెల్లవారితే సోమవారం).

సూర్యోదయం : 5.33
సూర్యాస్తమయం : 6.34
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

కదిలిన ఉమ్మడి తేనెతుట్టె

కేంద్ర ప్రభుత్వం 'ఉమ్మడి పౌర స్మృతి' (యూనిఫామ్ సివిల్ కోడ్ – యూసీసీ) తేనెతుట్టెను మళ్లీ కదిలించింది. ఫలితంగా దానిపై చర్చోపచర్చలు, వాదోపవాదాలు జరుగుతున్నాయి. లౌకికవాద రాజకీయవాదులూ, మైనారిటీ మతాలవారూ దీనిని హిందూయేతరుల హక్కులనూ, ఆచార సంప్రదాయాలనూ హరించడానికి తెస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. కానీ ప్రభుత్వ సమర్థకులు మాత్రం... రాజ్యాంగంలోని ఆర్టికల్ 44లో పేర్కొన్న 'ఒకే రకమైన సివిల్ కోడ్'ను తేవడం ద్వారానే మత, వర్గ, లింగభేదాలకు అతీతంగా సమానత్వాన్ని అందించడం సాధ్యమవుతుందని అంటున్నారు.

ప్రతిపక్షాలు బీజేపీ ఉచ్చులో పడరాదు!

అభిప్రాయం



యోగేంద్ర యాదవ్

యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)పై వివాదాన్ని మళ్లీ రాజేసేందుకు బీజేపీ ప్రభుత్వం చేపట్టిన చర్య ఊహించదగిన ప్రతిస్పందనలనే రాబట్టగలిగింది. అనేక మంది ప్రతిపక్ష నాయకులు యూసీసీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముస్లిం సంస్థలు ఒక అడుగు ముందుకేసి దీన్ని మైనారిటీలకు, రాజ్యాంగానికి విరుద్ధమైన ప్రమాదకరమైన చర్యగా ఖండించాయి. రాజ్యాంగం వాగ్దానం చేసిన సమానత్వాన్ని అందరికీ అందించడం కోసం అంటూ యూసీసీని బరిలోకి దించింది బీజేపీ. అయితే లౌకికవాద రాజకీయాలు సంప్రదాయ (మైనారిటీ) మతనాయకులతో గొంతుకలుపుతూ దానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. దీంతో విషాదకరమైన, హాస్యస్ఫోరకమైన సైద్ధాంతిక పోరాటానికి వేదిక సిద్ధమైంది.

లౌకికవాదం పేరుతో ప్రతిపక్షాలు యూసీసీకి వ్యతిరేకంగా నిలబడటం ఖాయమని ఊహించే బీజేపీ ఈ చదరంగాన్ని ప్రారంభించి ఉంటుంది. ఆరెస్సెస్, బీజేపీలు చట్టవిరుద్ధంగా హిందూ మతాన్నీ, సంప్రదాయాలనూ, జాతీయవాదాన్నీ ఆక్రమించి ముందుకు వెళుతుంటే లౌకికవాద రాజకీయాలు ఆ మేర వెనకబడిపోతూ వస్తున్నాయి. ఇప్పుడు బీజేపీ ముందుకు తీసుకువచ్చిన ఉమ్మడి పౌర స్మృతి విషయంలోనూ ప్రతిపక్షాలు పప్పులో కాలువేసి బీజేపీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడటానికి కారణమవుతున్నాయి. ఈ తిరోగమనం ఆగాలంటే, లౌకిక రాజకీయాలు ఉమ్మడి పౌరస్మృతి పట్ల సూత్రప్రాయమైన, ప్రగతిశీలమైన పాత్ర పోషించాలి. యూసీసీకి ఏ ఒక్క మతానికి చెందిన ఆచారాలు, సంప్రదాయాలతో ప్రమేయం ఉండదనీ, దీని ద్వారా వివిధ మతపరమైన సమూహాల్లోనూ, సమూహాల మధ్య రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వాన్ని పాదుకొల్పడమే ప్రధాన ఉద్దేశం అనే సంగతినీ గుర్తెరగాలి. స్త్రీ పురుషుల మధ్య ఉన్న అసమానతలను తొలగించి అందరికీ ఒకే విధమైన న్యాయాన్ని ప్రదానం చేయడం దీని ఉద్దేశమని గ్రహించాలి. యూసీసీని వ్యతిరేకించడం పేలవమైన రాజకీయం! 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు లౌకికవాదులకు ఇది చెడు రాజకీయ వ్యూహం అని చెప్పక తప్పదు.

ఉమ్మడి పౌర స్మృతి ఆలోచన చట్టం ముందు సరళమైన, శక్తిమంతమైన హేతుబద్ధ సమానత్వాన్ని ప్రతిపాదిస్తోంది. పౌరులందరినీ ఒకే శిక్షాస్మృతి ద్వారా పాలించగలిగితే, సివిల్ కోడ్‌కు అదే సూత్రాన్ని ఎందుకు వర్తింపజేయకూడదు? అలాగే వివిధ సంఘాలు వారి ప్రత్యేక ఆచారాలను సంప్రదాయాలను ఆస్వాదించవచ్చు, అయితే వ్యక్తుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఏ సంఘాన్నైనా అనుమతించవచ్చా? ఒక మతం లేదా సంస్కృతికి చెందినవారు తమ ఆచారం పేరుతో సొంత సమాజంలోని మహిళల సమానత్వ హక్కును హరించడాన్ని అనుమతించవచ్చా? ఇవి బీజేపీ వాదనలు కావు. యూసీసీ కోసం మహిళా సంస్థల అసలు డిమాండ్ వెనుక ఉన్న కారణం ఇదే.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ఈ న్యాయబద్ధం కాని ఆదేశిక సూత్రము (సమానత్వం)ను కలిగి ఉంది. భారత భూభాగం అంతటా పౌరులకు ఒకే విధమైన సివిల్ కోడ్‌ను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేస్తూనే ఉన్న మనలాంటి వారు ఈ కీలక సూత్రాలలో ఒకదాని నుంచి అకస్మాత్తుగా వెనుదిరగలేరు.

జాతీయ ఎన్నికలకు 10 నెలల ముందు, లా కమిషన్ అంతకు ముందు తిరస్కరించిన యూసీసీనే తిరిగి ప్రవేశపెట్టాలని బీజేపీ భావించడం మైనారిటీలను దెబ్బతీయడానికి మరొక సైట్‌ను తెరవడమే. కాంగ్రెస్ వంటి పార్టీలు కుటుంబ చట్టాల సంస్కరణలను హిందువుల గొంతుకపైకి నెట్టేయగలవనీ, అయితే ముస్లింలు, క్రిస్టియన్ల విషయంలో అలా చేయడానికి ధైర్యం చేయవనీ దీని ఉద్దేశ్యం. ముస్లిం, క్రైస్తవ వర్గాల సంప్రదాయవాద నాయకత్వంతో ప్రతిపక్షాలు గొంతు కలుపుతాయని ఊహించే బీజేపీ ఈ ఎత్తుగడ వేసింది. ఇంతకు ముందు ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించి తప్పు చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు బీజేపీ పన్నిన యూసీసీ ఉచ్చులో పడిపోతున్నాయి.

ప్రతిపక్షాలు యూసీసీ ఆలోచనను వ్యతిరేకించే బదులు, 'యూనిఫాం' సివిల్ కోడ్‌ను బీజేపీ ఏ విధంగా తప్పుగా వ్యాఖ్యానిస్తుందో చెప్పాలి. 'యూనిఫాం' సివిల్ కోడ్ అంటే దేశంలో బహుళ కుటుంబ చట్టాల స్థానంలో ఒకే చట్టం ఉండాలి. పైగా ఆ చట్టం అన్ని మత వర్గాల సభ్యులకు వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం కోసం ఒకే విధమైన నిబంధనలను కలిగి ఉండాలి. ఇదే ముందుకు తేవాల్సిన వెర్షన్. కానీ బీజేపీ విమర్శకులు ప్రతిఘటిస్తున్న సంస్కరణ ఇది. ఇది రాజ్యాంగ ఆదేశాన్ని తప్పుగా అర్థం చేసుకోవడమే అవుతుంది.

సంఘ సంస్కర్తల దార్శనికత, రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశం, స్త్రీవాద ఉద్యమం డిమాండ్ వంటివి 'ఉమ్మడి పౌర స్మృతి' అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. ఏకరూప కోడ్ అనేది ఒకే రూపంలో కానీ ఒకే సూత్రంగా కానీ ఉండదు. బదులుగా, ఇది ఉమ్మడి సూత్రాలు, విభిన్న నియమాలను కలిగి ఉంటుంది. ఇక్కడ, ఏకరూపత అంటే అన్ని మత, సామాజిక సంఘాలు ఒకే రాజ్యాంగ సూత్రాలకు లోబడి



ఉండడం. సమానత్వ హక్కును, వివక్షకు వ్యతిరేకంగా ఉన్న హక్కును, లింగ న్యాయం ఆలోచనను ఉల్లంఘించేలా ఏ కమ్యూనిటీకి చెందిన కుటుంబ చట్టం అనుమతించబడదు. ఈ సూత్రాలను ఉల్లంఘించే ఏ ఆచారం లేదా కుటుంబ చట్టానికి స్థానం ఉండదు.

అదే సమయంలో, ఈ ఉమ్మడి సూత్రాలు వివిధ సంఘాలకు వేర్వేరు రూపాలను తీసుకోవచ్చు, వాటి ప్రస్తుత లేదా క్రోడీకరించిన పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది. హిందూ ఆచారాల మాదిరిగా కాకుండా, ముస్లిం వివాహం 'నిఖా నామా'పై ఆధారపడిన ఒప్పందం. 'యూనిఫాం' సివిల్ కోడ్‌కు ముస్లింలు దీనిని విడిచిపెట్టాల్సిన అవసరం లేదు, లేదా హిందువులు దానిని స్వీకరించాల్సిన అవసరం లేదు. వివిధ సంఘాలు అందరికీ ఉద్దేశించిన రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించనంత కాలం... వివాహం, విడాకులు, దత్తత, వారసత్వానికి సంబంధించి పూర్తిగా భిన్నమైన, పరస్పర విరుద్ధమైన ఆచారాలు, పద్ధతులను అనుసరించడం కొనసాగించవచ్చు.

చాలా కాలంగా, లౌకిక రాజకీయాలు బీజేపీ చొరబడిన నేలను ఖాళీ చేశాయి. ప్రతిపక్షాల ఈ స్వీయ-ఓటమి రాజకీయాలకు యూసీసీ మరొక ఉదాహరణగా మారకూడదు. బీజేపీ రచించిన స్క్రిప్ట్ ప్రకారం ఆడటానికి, మైనారిటీ వర్గాల సంప్రదాయవాద నాయకత్వంతో చేతులు కలపడానికి బదులుగా, లౌకిక రాజకీయాలు బీజేపీ బుకాయింపునకు ఎదురొడ్డాలి. ప్రతిపాదిత యూసీసీ గణనీయమైన ముసాయిదాను సమర్పించమని అడగాలి.

వ్యాసకర్త రాజకీయ విశ్లేషకులు
('ద ప్రింట్' సౌజన్యంతో)

పౌర స్మృతి ప్రయోజనాలెన్నో!

అభిప్రాయం



మకరంద్ ఆర్. పరాంజపే

భారతదేశం సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న వైవిధ్య భరితమైన దేశమని లేదా అది భిన్నత్వంలో ఏకత్వం గురించి గర్వించే దేశమని నొక్కి చెప్పడం మూసధోరణే అవుతుంది. అయితే, వ్యక్తిగత చట్టాల (పర్సనల్ లా) విష యానికి వస్తే, మన దేశంలో పూర్తి వైరుధ్యం ఉంది. తమ 'విభజించు, పాలించు' విధానంలో భాగంగా మన వలస పాలకులు ప్రత్యేక వ్యక్తిగత చట్టాలు రూపొందిస్తూ వచ్చారు. చివరకు చట్టాలనే కాదు, స్పోర్ట్స్ టీమ్‌లు, జింఖానాలను కూడా మతపరంగా విభజించారు. ఉమ్మడి పౌరస్మృతి లేదా యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) అమలు కోసం జూన్ 27న భోపాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన తర్వాత, దానిపై మరింత చర్చ జరుగుతోంది. ఈ సమస్యను రాజకీయం చేయడానికి ప్రయత్నించే ముందు, రాజ్యాంగం కూడా యూసీసీకి కట్టుబడి ఉందని గుర్తుంచుకోవాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం 'భారత భూభాగంలోని పౌరులందరికీ ఒకే విధమైన సివిల్ కోడ్‌ను తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది'. అయితే ఈ రాజ్యాంగ నిర్దేశాన్ని పాటించే విషయంలో మనకు ఇంత సమయం ఎందుకు పట్టిందన్నది అసలు ప్రశ్న.

ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టంగా ఉండాలి. మైనారిటీలుగా పిలిచేవారిని బుజ్జగించడం, ఓటు బ్యాంకు రాజకీయాల ఒత్తిడి అనేదే దీనికి సమాధానం. యూసీసీ అమలు అనేది అధికార బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగమేననీ, కేవలం మెజారిటీ కమ్యూనిటీ అంటున్న హిందువులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాన్ని అమలు చేస్తున్నారనీ వాదన కోసమైనా సరే... మనం ఊహిద్దాం. అయితే, హిందూ అనుకూల దిశలో ఉన్నప్పటికీ, ఎన్నికల లాభాల విషయానికి వస్తే ఇతర పార్టీల కంటే బీజేపీకి తక్కువ లాభాలను సమకూర్చే నిర్ణయంగా యూసీసీ ఆలోచనను చెప్పాలి.

రాజకీయాలను పక్కన పెట్టి, ఉమ్మడి పౌర స్మృతి అంశాన్ని ఒకసారి పరిశీలిద్దాం. దీని సానుకూల అంశాలన్నిటిలోకి మొదటిది... యూసీసీ మరింత న్యాయమైన, సమానమైన సమాజానికి దోహదపడుతుంది. ఇది మతపరమైన సరిహద్దులను దాటి పౌరులలో జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుంది. ఈ చర్య వారి మతపరమైన అనుబంధంతో సంబంధం లేకుండా చట్టం ముందు అందరూ సమానమని నిరూపిస్తుంది. విభిన్న 'పర్సనల్ లా'ల ఉనికి తరచుగా సమాజాల మధ్య విభేదాలకు, విభజనలకు దారి తీస్తుంది. యూసీసీని అమలు చేయడం వల్ల దేశ పౌరులందరిలో సామరస్య భావన పెరుగుతుంది. ఇది కమ్యూనిటీల మధ్య అంతరాలను తొలగిస్తుంది. సాధారణ విలువలు, సూత్రాల ఆధారంగా భాగస్వామ్య గుర్తింపును ప్రోత్సహిస్తుంది. తద్వారా మన రాజ్యాంగంలో పొందుపర్చిన సమానత్వం, న్యాయం, ఐక్యతా విలువలను సమర్థిస్తూ జాతీయ సమగ్రతను ప్రోత్సహిస్తుంది.

రెండవది, యూసీసీ లింగ న్యాయానికి, మహిళా సాధికారతకు దారి తీస్తుంది. మతపరమైన సంప్రదాయాలలో పితృస్వామ్య నిబంధనలు ఎంత లోతుగా వ్యాప్తి చెందాయో మనందరికీ తెలుసు. ఉమ్మడి పౌరస్మృతి ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి ఏమిటంటే, పర్సనల్ చట్టాలలో ప్రబలంగా ఉన్న లింగ అసమానతలను సరిదిద్దగల సామర్థ్యం. నిజానికి, అనేక పర్సనల్ చట్టాలు మహిళలపై వివక్ష చూపుతున్నాయి, వారి ప్రాథమిక హక్కులను నిరాకరిస్తున్నాయి, జెండర్‌పరమైన మూస పద్ధతులను బలపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూసీసీ ఈ అన్యాయాలను సరిదిద్దడానికీ, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికీ అవకాశాన్ని అందిస్తుంది. వివాహం, విడాకులు, వారసత్వ నిర్వహణ వంటి రంగాలలో మహిళలకు సమాన హక్కులను నిర్ధారించడం ద్వారా, యూసీసీ... మహిళలకు సాధికారత కల్పిస్తుంది. అలాగే గౌరవంగా, స్వాతంత్ర్యంతో కూడిన జీవితాన్ని గడపడానికి వీలు కల్పిస్తుంది.

యూసీసీ విమర్శకులు దాన్ని లౌకికవాదానికీ, మత స్వేచ్ఛ సూత్రాలకూ విరుద్ధంగా ఉందని వాదిస్తున్నారు. అయితే, వాస్తవానికి, యూసీసీ మతపరమైన స్వేచ్ఛను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకోలేదు. ఇది వ్యక్తిగత చట్టాలుప్రాథమిక హక్కులను ఉల్లంఘించకుండా చూస్తుంది. యూసీసీ ప్రతి మతానికి చెందిన సూత్రాలనూ గౌరవిస్తుంది; కానీ న్యాయం, సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉండే ఏ వ్యక్తిగత చట్టాలనైనా తిరస్కరిస్తుంది. ఇది మత స్వేచ్ఛకూ, రాజ్యాంగంలో పొందుపరిచిన విస్తృతమైన సూత్రాలకూ మధ్య సమతుల్యతను సాధిస్తుంది.

యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడంలో ఉన్న మరో ప్రయోజనం ఏమిటంటే న్యాయ వ్యవస్థకు అది తీసుకురాగల సరళీకరణ, ప్రాప్యతేనని చెప్పాలి. ప్రస్తుతం, వివిధ వ్యక్తిగత చట్టాలు చట్టపరమైన ప్రాకృతిక దృశ్యాన్ని సంక్లిష్టంగానూ, గందరగోళంగానూ మారుస్తున్నాయి. యూసీసీ ఈ వ్యవస్థను సులభతరం చేస్తుంది, పౌరులు చట్టాలను అర్థం చేసుకోవడాన్నీ, అవి అమలవ్వడాన్నీ అది సులభతరం చేస్తుంది. ఇది న్యాయాన్నిఅందుబాటులోకి తీసుకురావడాన్ని మెరుగుపరుస్తుంది, అదే సమయంలో న్యాయవ్యవస్థపై భారాన్ని కూడా తగ్గిస్తుంది.

అంతేకాకుండా, సామాజిక పురోగతికీ, ఆధునికీకరణకు కూడా యూసీసీ అవసరం. ప్రస్తుతం ఉన్న వ్యక్తి గత చట్టాలు ఎక్కువ శాతం పురాతనమైనవి. మారుతున్న సమాజ అవసరాలనూ, ఆకాంక్షలనూ తీర్చడంలో అవి విఫలమవుతున్నాయి. యూసీసీని అమలు చేయడం ద్వారా భారతదేశం... సమకాలీన విలువలకు అనుగుణంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న సమాజంలోని సవాళ్లను పరిష్కరించే మరింత ప్రగతిశీల చట్టపరమైన చట్రం వైపు వెళ్లవచ్చు. కాబట్టే యూసీసీని అమలు చేసే సమయం ఆసన్నమైంది. మైనారిటీ సంస్థల్ని పాడుచేసే వారితో ఆటాడటానికి బదులుగా, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ యూసీసీని సమర్థించడంలో ముందంజలో ఉండాలి.

వాస్తవానికి, నేను ఇక్కడ కొంత వ్యంగ్యధోరణితో ఉన్నాను. నేను రాసిన ఈ 'కాలమ్' ప్రెస్‌కు చేరుతూ ఉన్న సమయంలోనే వారు ఇప్పటికే యూసీసీని 'పూర్తి శక్తి'తో నిరోధించే వ్యూహాన్ని రూపొందించారు. డీఎంకే వంటి కొన్ని ఇతర 'హిందూ వ్యతిరేక' పార్టీలు ఉమ్మడి పౌర స్మృతి పట్ల తమ వ్యతిరేకతను ఇప్పటికే ప్రకటించాయి. అయినప్పటికీ, వివిధ వర్గాలలో, యూసీసీని ప్రతిపాదిస్తున్నవారు ఈ కథన యుద్ధంలో విజయం సాధిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇక్కడ, ఏకాభిప్రాయాన్ని రూపొందించడంలో 'పస్మాందా' (వెనుకబడిన) ముస్లింల సహకారం కీలకం అవుతుంది. రాబోయే వారాల్లో మాటల యుద్ధానికీ, అధికార పార్టీ రాజకీయ సంకల్పానికీ మధ్య మనల్ని మనం కట్టడి చేసుకోవలసి ఉంటుంది.

వ్యాసకర్త జేఎన్‌యూ ప్రొఫెసర్, కాలమిస్టు
('ఫస్ట్ పోస్ట్' సౌజన్యంతో)

నరేంద్ర మోదీ (భారత ప్రధాని) రాయని డైరీ


మాధవ్ శింగరాజు

ఇండియా వచ్చి అప్పుడే వారం అయింది! అసలైతే.. 'అమెరికా నుంచి వచ్చి అప్పుడే వారం అయిందా..!' అనిపించాలి. దీనర్థం ఏమిటో కాంగ్రెస్ వాళ్లకు, కేజ్రీవాల్‌కు చెప్పినా అర్థం కాదు.

'ఇండియా వచ్చి అప్పుడే వారం అయిందా!' అని అనిపించడం అంటే.. అమెరికా నుంచి ఎప్పుడెప్పుడా అని ఇండియా తిరిగి వచ్చేసినట్లు. 'అమెరికా నుంచి వచ్చి అప్పుడే వారం అయిందా!' అని అనిపించడం అంటే అమెరికాను వదల్లేక వదల్లేక ఇండియాకు తిరిగి వచ్చినట్లు.

అమెరికాతో ట్రేడ్ అగ్రిమెంట్లు, డిఫెన్స్ అగ్రిమెంట్లు, స్పేస్ అగ్రిమెంట్‌లు.. ఎన్ని అగ్రిమెంట్‌లు చేసుకుని వచ్చినా అక్కడ ఉన్న నాలుగు రోజులూ.. పరాయి గ్రహంపై తిరిగినట్లే ఉంది. ఈజిప్టులో మాత్రం అక్కడ భూగోళంపై దిగినట్లుగా ఉంది!

కైరోలోని 11వ శతాబ్దపు అల్ హకీమ్ మసీదులో ఉన్న ఆ కొద్దిసేపూ క్రీ.పూ. మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడి ఆత్మ నాలో ప్రవేశించిన అనుభూతి కలిగింది!! భారతీయు



లతో సహజీవనంలో నేడు ముస్లిములు పొందుతున్న సాంత్వన వంటి భావననే నేను అల్ హకీమ్ మసీదు ప్రాంగణంలో పొందానా!

అమెరికా, ఈజిప్టు దేశాలకు వెళ్లడం నాకిదే మొదటిసారి అయినా, ఈజిప్టుకు నేను గత జన్మ నుంచే కనెక్ట్ అయి ఉన్నట్లుగా అనిపించింది.. అక్కడున్న రెండు రోజులూ.

పరమత సహనం కలిగిన వారికి భూగోళం మొత్తం స్వర్గధామమే. మరి అమెరికాలో నాకెందుకు అలా లేదు? భూగోళం మీదే కదా అమెరికా కూడా ఉంది! కానీ భూగోళమే తన మీద ఉందని అమెరికా అనుకుంటుంది. అదే అమెరికాతో సమస్య.

పర్యటన ముగించుకుని సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ విమానాశ్రయంలో దిగగానే.. మీనాక్షీ లేఖి, జె.పి.నడ్డా, హర్షవర్ధన్, హంసరాజ్, గౌతమ్ గంభీర్ నాకోసం ఎదురు చూస్తూ కనిపించారు.

"ఏంటి విశేషాలు నడ్డాజీ.." అని అడిగాను.

'మీకు తెలియని విషయాలు, విశేషాలు ఏముంటాయి మోదీజీ..' అన్నట్లుగా నవ్వారు నడ్డా. మిగతావాళ్లు వంత నవ్వారు.

నిజానికి నేను 'ఢిల్లీలో ఏం జరుగుతోంది నడ్డాజీ?' అని అడిగి ఉండాల్సింది. అప్పుడు వంత నవ్వుల్లేకుండా సొంత నవ్వులు ఉండేవి.

మీనాక్షీ లేఖి న్యూఢిల్లీ ఎంపీ. హర్షవర్ధన్ ఢిల్లీ–చందీచౌక్ ఎంపీ. హంసరాజ్ నార్త్–వెస్ట్ ఢిల్లీ ఎంపీ. గౌతమ్ గంభీర్ ఈస్ట్ ఢిల్లీ ఎంపీ.

ఢిల్లీ వాళ్లంతా ఎయిర్‌పోర్ట్‌కి వచ్చారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కూడా వచ్చి ఉంటే.. ఇండియాలో పరమత సహనంతో పాటుగా పరపార్టీ సహనం కూడా ఉందన్న సంకేతం ప్రపంచ దేశాలకు అంది ఉండేది. కేజ్రీవాల్ ఆర్టికల్ 370 కి లైక్ కొట్టారు. ఉమ్మడి పౌరస్మృతికి లైక్ కొడతానంటున్నారు. పరపార్టీ సహనానికి లైక్ కొట్టడానికే ఇష్టపడటం లేదు.

శనివారం 'పంచవటి' లాన్‌లో.. నేను, షా, సంతోష్, నడ్డా.. కూర్చొని ఉన్నాం.

"ఏం జరుగుతోంది నడ్డాజీ?" అన్నాను.

"మీ కళ్లలో భయం కనిపిస్తోందట మోదీజీ! పవార్ అంటున్నారు" అన్నారు నడ్డా.

"అది తొమ్మిదేళ్లుగా వాళ్లకు కనిపిస్తున్నదే కదా నడ్డాజీ. లేటెస్టుగా ఏం జరుగుతోంది?" అన్నాను.

సంతోష్, నడ్డా, అమిత్‌షా నవ్వారు.

"ఇప్పుడేం జరగడం లేదు మోదీజీ. ఇకముందు జరగొచ్చు. నిన్ననే కదా పుతిన్, మీరు ఒకరితో ఒకరు ఫోన్‌లో మాట్లాడుకున్నారు..!" అన్నారు నడ్డా నవ్వుతూ.

"...మాట్లాడుకుంటే?!" అన్నాను.

"ముందు మీరు పుతిన్‌కి ఫోన్ చేశారా, పుతినే ముందు మీకు ఫోన్ చేశారా అని బయట టాక్ మొదలైంది.." అన్నారు నడ్డా.

టాక్ నడిస్తే చాలు.. కాంగ్రెస్ వాళ్లకు, కేజ్రీవాల్‌కు టాపిక్ దొరికినట్లే.

అటూ ఇటూ ఎవరూ డయల్ చేయకుండా.. అటో ఇటో మొదట ఫోన్ రింగ్ అయ్యేదెలా?!

బాబూజీ నా రోల్‌మోడల్!

సందర్భం



సుశీల్ కుమార్ శిందే

జవహర్‌లాల్ దర్డా (1923–1997) లేదా 'బాబూజీ' ఇప్పుడు మన మధ్య లేకపోవచ్చు కానీ... ఆయన ఆలోచనలు నిత్యం మన వెంటే ఉంటాయి. రాజకీయాల్లో అత్యంత మేధతో ఆయన పనిచేశారు. జీవితాంతం మహాత్మాగాంధీ ఆలోచనలతోనే గడిపారు. ఆ కాలంలో ఇంకా చాలామంది నేతలు చురుకుగానే వ్యవహరించారు కానీ... బాబూజీ మాత్రం మహారాష్ట్రలో అజాతశత్రువుగా ఉండిపోయారు. మహారాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. మహారాష్ట్ర రాష్ట్రంలో వార్తా పత్రికల ద్వారా సామాజిక సేవ చేయాలన్నది బాబూజీ ఎంచుకున్న మార్గం!

అచార్య వినోభా భావేను కలిసేందుకు నేను ఒకానొక సందర్భంలో విదర్భ వెళ్లాను. ఆ పర్యటన నాకు బాగా గుర్తుంది. బాబూజీ ఆలోచనలు బోలెడన్ని నన్ను చుట్టుముట్టాయి. బాబూజీ కలం మహాత్మగాంధీ, వినోభా భావేల ఆలోచనలతోనే రచనలు చేస్తుందని అప్పుడే గుర్తించాను. వాస్తవానికి నేను రాజకీయాల్లోకి రాకముందే బాబూజీని కలిశాను. ఓ హౌసింగ్ సొసైటీ మరమ్మతుల విషయమై ఆయన్ని కలవాల్సి వచ్చింది. హౌసింగ్ ఫైనాన్స్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండేవారు ఆయన అప్పట్లో. తొలి సమావేశంలోనే ఆయన నన్ను ఆకట్టుకున్నారు. స్వభావం కూడా బాగా నచ్చింది. భిన్నమైన వ్యక్తిత్వమని అర్థమైంది. హౌసింగ్ సొసైటీ సమస్యలను ఏకరవు పెట్టినప్పుడు ఆయన వాటిని వెంటనే అర్థం చేసుకోగలిగారు. సొసైటీ పేదవారికి చెందినదని తెలుసుకున్న తరువాత వెంటనే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఆ సొసైటీ ఇప్పుడు ముంబైలోని శాంతాక్రూజ్ ప్రాంతంలో ఉంది.

1974లో నేను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. ఆ తరువాత బాబూజీని వేర్వేరు సందర్భాల్లో రకరకాల అంశాల విషయంలో కలిశాను. అంతేకాదు, రాజకీయాల్లో బాబూజీని (మహారాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేశారు) నా రోల్‌మోడల్‌గా ఎంచుకున్నాను కూడా. ఇష్టమైన విషయాలపై ఎంత లోతుగా తెలుసుకోవాలి, ఎంతగా ఆనందించాలి? ఇష్టం లేని విషయాలను కూడా ఎంత మేరకు పట్టించుకోవాలో నేను బాబూజీ ప్రవర్తన ద్వారా అర్థం చేసుకోగలిగాను. అందుకే ఆయన రాజకీయాల్లో ఓ ఆదర్శ వ్యక్తి అని నేను భావిస్తాను. రాజకీయాలకు అతీతంగా కూడా ఆనందం ఉందని మాకు బాగా తెలుసు. ఆ జీవితాన్ని కూడా అనుభవించాలి, ఆనందించాలి. అయితే ఈ విషయంలో బాబూజీ నాకంటే ఎప్పుడూ ఒక అడుగు ముందుండేవారు.


ప్రస్తుత పరిస్థితుల్లో మనకంటూ ఓ సిద్ధాంతం కలిగి



నెహ్రూతో బాబూజీ



ఇందిరా గాంధీతో బాబూజీ



బాబూజీతో వ్యాసకర్త

ఉండటం ఎంతో ముఖ్యం. బాబూజీ ఎప్పుడూ సైద్ధాంతిక, వ్యక్తిగత సంబంధాల మధ్య అంతరాన్ని స్పష్టంగా గుర్తించేవారు. బాబూజీకి వసంతరావ్ నాయక్ అతిదగ్గరి మిత్రుల్లో ఒకరు. అయితే రాజకీయపరమైన, సైద్ధాంతిక పరమైన విషయాల్లో వసంతరావ్ నాయక్‌కు (మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి) దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. అయితే ఎంతటి విభేదాలున్నా వ్యక్తిగత మైత్రిని మాత్రం వదులుకోలేదు. బారిస్టర్ ఎ.ఆర్.అంతులే విషయంలోనూ ఇంతే. బాబూజీకి ఆయనతో మంచి సంబంధాలుండేవి. కానీ అంతులే కాంగ్రెస్‌ను వదిలేశారు. బాబూజీ మాత్రం కాంగ్రెస్‌ను, రాజీవ్‌జీని (మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ) మాత్రం వదల్లేదు. నేను రాజకీయాల్లోకి రావడానికి శరద్ పవార్ (అనంతరం, ఎన్సీపీ వ్యవస్థాపకుడు) కారణం. అయితే రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకునే సందర్భంలో మాత్రం ఇందిరాజీ, రాజీవ్‌జీ, పీవీ నరసింహరావుజీ, కాంగ్రెస్ పార్టీలకు నేను దూరం కాలేదు.


ప్రస్తుతం దేశం అలివికానీ సమస్యలు ఎదుర్కొంటోంది. విషయం రాజ్యాంగానికి సంబంధించినది. మహానేతలు మనకు అందించిన రాజ్యాంగం ప్రకారం ఈ దేశాన్ని నడిపేందుకు మనం ప్రయత్నిస్తున్నాం. ఈ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ నమ్మిన ఆలోచనలు, సిద్ధాంతాలు చాలా ముఖ్యం. ఈ సిద్ధాంతాలు, ఆలోచన ధోరణితో ముందుకెళితేనే దేశంలో శాంతి సాధ్యం.

బాబూజీ బతికి ఉన్నంత కాలం మహాత్మాగాంధీ సిద్ధాంతాలనే నమ్మారు, ఆచరించారు. గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడినట్లుగానే తన వార్తా పత్రికకు(లోకమత్) ఆయన విశ్వాసంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన కుమారులు విజయ్‌జీ దర్డా, రాజేంద్రజీ దర్డా బాబూజీ ఆశయాలను, జాతీయత స్ఫూర్తిని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. బాబూజీ మహారాష్ట్ర ముద్దుబిడ్డ మాత్రమే కాదు, ఈ దేశానికి సంబంధించిన ముఖ్య నేత కూడా. ఆయనకు నా మనఃపూర్వక శ్రద్ధాంజలి.

వ్యాసకర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్; కేంద్ర మాజీ హోంమంత్రి
(నేడు జవహర్‌లాల్ దర్డా శతజయంతి)

స్థిర చిత్తానికి చిహ్నాలు

అదుపులో ఉండని ఆలోచనలను చేసే మనసును వీధికుక్కతో పోల్చాడు మడికి సింగన. 'యాన్ ఐడిల్ మైండ్ ఈజ్ ఎ డెవిల్స్ వర్క్‌షాప్' అని ఆంగ్లంలో ఒక సామెత ఉంది. మనిషి శరీరానికి పని లేకున్నా ఫరవాలేదు కాని, చిత్తానికి పనిలేకపోతే అనర్థం. ఈ అత్యాధునిక యుగంలో మనిషి సగం బాధలకు కారణం అదుపులో ఉండని ఆలోచనలు అన్నా అతిశయోక్తి కాదేమో! అదుపులోకి రాని అర్థరహిత భయాలెన్నో ఆధునిక జీవనంలో అంతర్భాగాలైనాయి. అస్థిరత, అనిశ్చితి కారణంగా మనసు పరిపరి విధాలుగా ఆలోచించడం తప్పని స్థితి అయి కూర్చుంది. సామాన్యుడి చిత్తాన్ని, అన్నింటికంటె ముందు, తన శక్తిహీనత అనే ఒక భూతం ఆవహించి ఉంటుంది. అది



జ్యోతిర్మయం

లేని ఆపదలను కూడా ఊహించుకునేలా చేస్తుంది. ఆ గాబరాలో బలహీనపడిన మనసుని భయం అనే మరొక భూతం హేతుబద్ధతకు దూరం చేసి, శునకంలా పరిగెత్తిస్తుంది.

'దూరము పనిగలగతి జను/నూరక యిల్లిల్లు సాచ్చు, నొగి జీయనగా/గూరదు సిగ్గున, సుజనుల/జేరదు, చిత్తంబు, గ్రామ సింహము వోలెన్' అని మడికి సింగన 'వాసిష్ఠ రామాయణం' కావ్యంలో చెప్పినట్లుగా, ఏదో పెద్ద పని ఉన్నదానిలా ఊరి పొలి మేర దాకా వెళ్ళి వస్తుంది. ఎందుకు ఎవరి ఇంట్లోకి అడుగు పెడుతుందో తెలీకుండా ఒక ఇంట్లో ప్రవేశించి అంతలోనే ఆ ఇల్లు వదిలి మరొక ఇంట్లోకి, అలా ఇల్లు విడిచి ఇల్లు తిరుగుతుంది. 'ఛీ పో' అని విదిలించినా సిగ్గుపడదు. నిలుచున్న చోటి నుండి కదలదు. మంచివాళ్ళ దగ్గరికి వెళ్ళదు గాక వెళ్ళదు. సరిగ్గా అటువంటిదే ఆలోచనలను అదుపులో పెట్టుకోలేని చిత్తం. ఊరిలో కుక్క వంటిది సుమా! అని పైపద్యంలో భావం. ఆలోచనలను నియంత్రించుకోవడం, భయంలోనూ హేతుబద్ధతను పోగొట్టుకోక పోవడం అన్నవి ఆరోగ్యకరమైన ఆలోచనలు చేసే స్థిరమైన చిత్తానికి చిహ్నాలుగా నిలుస్తాయి అని తెలుసుకోవాలి.

– వెంకట్ భట్టు

మహారాష్ట్ర బస్సు ప్రమాదంపై
సీఎం దిగ్భ్రాంతి

సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్రలో శనివారం జరిగిన బస్సు ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని పలువురు ప్రయాణికులు మరణించడం, మరికొందరు తీవ్రంగా గాయపడడంపై బీఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

వర్క్‌షాప్ కాదు.. వ్యాగన్ ఫ్యాక్టరీనే!

కాజీపేటలో ఏర్పాటు చేయబోయే ప్రాజెక్టుపై పరోక్షంగా స్పష్టతనిచ్చిన రైల్వే

- తొలి ఏడాది 1,200 వ్యాగన్లను తయారు చేస్తామన్న అధికారులు
- తర్వాత ఈ సామర్థ్యాన్ని 2,400కు పెంచుతామని వెల్లడి
- గతంలో ప్రతిపాదించిన రిపేర్ వర్క్‌షాప్‌కు బదులుగా ఈ ప్రాజెక్టు మంజూరు
- ఈ నెల 8న అధికారికంగా ప్రకటన, శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోదీ
- కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదన్న విపక్షాల విమర్శలకు కౌంటర్‌గా ఈ నిర్ణయం!

సాక్షి, హైదరాబాద్: సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాజీపేటకు ప్రతిష్టాత్మక రైల్వే ప్రాజెక్టు రాబోతోంది. కాజీపేటలో వ్యాగన్ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌కు బదులుగా నేరుగా వ్యాగన్ల తయారీ ప్రాజెక్టునే రైల్వే ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి రైల్వే పరోక్షంగా స్పష్టతనిచ్చింది. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీలో తొలి ఏడాది 1200 వ్యాగన్లను తయారు చేస్తామని.. తర్వాత ఈ సామర్థ్యాన్ని 2400కు పెంచుతామని శనివారం రైల్వే అధికారులు వెల్లడించారు. మొత్తంగా మూడు దశాబ్దాల కింద కాజీపేటకు మంజూరై.. ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో వ్యాగన్ ఫ్యాక్టరీ వస్తుండటం గమనార్హం. ఇప్పటివరకు దేశంలో రైలు వ్యాగన్లు తయారు చేసేందుకు రైల్వేకు పశ్చిమ బెంగాల్‌లో ఒక్క సొంత యూనిట్ మాత్రమే ఉండగా.. కాజీపేటలో రెండోది ఏర్పాటుకానుంది. కాజీపేటలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి 'సాక్షి' ఫిబ్రవరి నెలలోనే కథనం ప్రచురించింది కూడా.

ఏడాదిన్నరలో ఉత్పత్తి ప్రారంభం

కాజీపేట సమీపంలోని మడికొండలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన 160 ఎకరాల స్థలంలో వ్యాగన్ ఫ్యాక్టరీని నిర్మించనున్నారు. తొలుత ఇక్కడ రూ.269 కోట్లతో ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్‌ను నిర్మించాలని నిర్ణయించి.. రైల్వే అనుబంధ సంస్థ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గతేడాది టెండర్లు పిలిచారు. మాదాపూర్‌కు చెందిన పవర్ మెక్-టైకిషా జెవీ అనే సంస్థ రూ.361.79 కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పుడా ప్రాజెక్టు వ్యాగన్ ఫ్యాక్టరీగా మారిన నేపథ్యంలో.. అదే సంస్థ పనులు చేపట్టనుందని సమాచారం. ఈ నెల ఎనిమిదిన ప్రధాని మోదీ వ్యాగన్ ఫ్యాక్టరీని అధికారికంగా ప్రకటించి, శంకుస్థాపన చేయనున్నారని అధికారులు చెప్తున్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి వ్యాగన్ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని అంటున్నారు.


కాజీపేటలోని మడికొండలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానున్న ప్రతిపాదిత స్థలం

విమర్శలకు కౌంటర్‌గా..

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కాజీపేటలో వ్యాగన్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటుకోసం రూ.160 కోట్లు కేటాయించారు. కానీ తర్వాత రాజకీయంగా వస్తున్న విమర్శలను కౌంటర్ చేసేలా కాజీపేట యూనిట్‌ను వాగన్ ఫ్యాక్టరీగా మార్చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ యూనిట్ వల్ల 2వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. యూనిట్‌ను ఫ్యాక్టరీగా మార్చినందున కొత్తగా గ్యాంగ్ డ్రిల్లింగ్ యంత్రం, షీరింగ్ యంత్రం, బెంచ్ ప్రెస్, యూనివర్సల్ అండర్ ఫ్రేమ్ వెల్డింగ్ మ్యానిప్యులేటర్స్, స్ట్రైటెనింగ్ యంత్రం, హుక్ బోల్టింగ్ యంత్రం వంటి పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు.

'రెరా' చైర్మన్‌గా సత్యనారాయణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్ రెరా) చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. మునిసిపల్ పరిపాలన డైరెక్టర్, కమిషనర్ (సీడీఎంఏ)గా బాధ్యతలు నిర్వర్తిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సత్యనారాయణ.. అదే రోజు సాయంత్రం రెరా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. రెరా ఏర్పాటైన తరువాత చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలి అధికారి సత్యనారాయణ కావడం విశేషం. 2017లో జాతీయ స్థాయిలో రెరా ఏర్పాటైన తరువాత 2018 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించిన సోమేశ్ కుమార్, శాంతి కుమారి తాత్కాలిక చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సాక్షితో మాట్లాడుతూ రెరా చైర్మన్‌గా తెలంగాణ మునిసిపల్ చట్టానికి అనుగుణంగా వ్యవహరిస్తానని తెలిపారు.


రెరా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యనారాయణ

జీఆర్‌టీ జ్యువెలర్స్ ఆషాఢం ఆఫర్

సాక్షి, హైదరాబాద్: ఆషాఢ మాసం సందర్భంగా జీఆర్ టీ జ్యువెలర్స్ తన వినియోగదారుల కోసం కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ప్రతి కొనుగోలుపై ఆకర్షణీయమైన, అసాధారణమైన బహుమతులను అందజేస్తున్నట్లు జీఆర్ టీ జ్యువెలర్స్ ఎండీ ఆనంద్ అనంత పద్మనాభన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి కొనుగోలులోపై ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు. పాత బంగారం మార్పిడిపై గ్రాముకు రూ.50 అదనపు నగలు ఇవ్వనుందని, ఈ ఆఫర్ ఆషాఢ మాసం అంతా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. వినియోగదారులకు ఆశ్చర్యకర మైన బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు.

- తాడ్వాయి కుట్ర కేసుకు నిరసనగా ఈ నెల 15న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ప్రజా కళాల గళాల గర్జన'జరపాలని నిర్ణయించినట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి మల్సూర్ తెలిపారు. ఈ సమావేశానికి దాదాపు 30 సంఘాల భాగస్వామ్యం తీసుకుంటామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని ప్రజా సాంస్కృతిక సంఘాలను ఆహ్వానించి ఉదయం 10 గంటలకు కళారూపాలతో నిరసన ప్రదర్శన చేపడతామని వెల్లడించారు.





అతిపై ప్రజాగ్రహం

ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడన్న ఆరోపణలపై పోలీసులు 17 ఏళ్ల యువకుడ్ని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ పౌరులు పెను విధ్వంసమే సృష్టిస్తున్నారు. మైనార్టీలపై ఫ్రాన్స్ పోలీసుల అకృత్యాలు ఇదేమీ కొత్త కాదు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. అమెరికాలో జాత్యహంకారంతో జార్జ్ ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడి హత్యపై కూడా అప్పట్లో ఫ్రాన్స్ నిరసనలతో దద్దరిల్లింది. గతంలో ఫ్రాన్స్‌లో పోలీసుల అతిపై పలుమార్లు తీవ్ర ప్రజాగ్రహం పెల్లుబిక్కింది. వాటి వివరాలు..

1 నేహల్ ఎం..

అల్జీరియా సంతతికి చెందిన నేహల్‌కు 17 సంవత్సరాలు. మంగళవారం అతను కారు డ్రైవ్ చేసుకుంటూ వెళుతూ ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద పోలీసులు ఆ కారు ఆపడానికి ప్రయత్నించారు. అయితే నేహల్ కారు ఆపకుండా తమ మీదకి దూసుకురావడంతో అతనిపై కాల్పులు జరపాల్సి వచ్చిందని, దీంతో అందరి ప్రాణాలు కాపాడడానికే అతనిపై కాల్పులు జరిపామన్నది పోలీసుల వాదన. ఆ కాల్పుల్లో నేహల్ మృతి చెందడంతో సామాన్యుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసుల తీరుని నిరసిస్తూ పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల వాదనకు పూర్తిగా విరుద్ధంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తోంది. ఆ యువకుడిపై పోలీసులు ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్టుగా తెలుస్తోంది. దీంతో వేలాది మంది యువతీయువకులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నిప్పు పెడుతున్నారు. దేశం ఒక అగ్ని గుండంగా మారింది.

2 మైకేల్ జెస్లర్..

2020 నవంబర్‌లో నల్లజాతీయుడైన మ్యూజిక్ ప్రొడ్యూసర్ మైకేల్ జెస్లర్‌పై పోలీసులు తమ కర్కశత్వం ప్రదర్శించారు. పారిస్‌లో ఉన్న జెస్లర్‌ని ఒక కేసులో అరెస్ట్ చేయడానికి నలుగురు పోలీసులు వెళితే అతను ప్రతిఘటించాడన్న సాకుతో వారు తమ దాష్టీకం ప్రదర్శించారు. జెస్లర్‌ను గొడ్డును బాదినట్టు బాదారు. ఈ వీడియో బయటకి రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసనలకు దిగారు. దీంతో ప్రభుత్వం ఆ నలుగుర్ని సస్పెండ్ చేసింది. ఈ ఘటనతో ఫ్రాన్స్‌లోని వ్యవస్థల్లో జాతి వివక్షపై మరోసారి విస్తృతంగా చర్చ జరిగింది.

3 జార్జ్ ఫ్లాయిడ్

2020 జూన్‌లో అమెరికాలో నల్లజాతీయుడైన జార్జ్ ఫ్లాయిడ్‌ను తెల్ల తోలు అహంకారంతో ఒక పోలీసు అధికారి నేలపై పడేసి తన మోకాలితో అతని గొంతుపై ఎనిమిది నిమిషాల సేపు నొక్కి ఉంచి హత్య చేయడంపై నిరసనలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పోలీసులు నల్లజాతి వారిని, అరబ్బులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపణలు గుప్పించారు. ఫ్లాయిడ్ మృతిపై అమెరికాను మించి ఫ్రాన్స్‌లో నిరసనలు మిన్నంటాయి. ఈ నిరసనలకు తలొగ్గిన ప్రభుత్వం నిందితుల్ని అరెస్ట్ చేసినప్పుడు వారి మెడపై చెయ్యి వెయ్యడాన్ని నిషేధించింది.

4 యెల్లో వెస్ట్స్ ఉద్యమం

2018లో ఫ్రాన్స్ ప్రభుత్వం చమురుపై పన్ను విధించడానికి సన్నాహాలు చేస్తోందనే వార్తలపై ప్రజాందోళనలు భగ్గుమన్నాయి. ప్రతిపాదిత పన్నుని నిరసిస్తూ వేలాది మంది రోడ్లపైకి వచ్చారు. ఈ నిరసనల్ని అణగదొక్కడానికి పోలీసులు మరింత హింసకు పాల్పడ్డారు. రబ్బర్ బుల్లెట్లు, బాష్పవాయువు ప్రయోగం, గ్రనేడ్స్ కూడా వాడడంతో క్షతగాత్రులైన వేలాదిమంది శాశ్వతంగా మంచానికే పరిమితమైపోయారు.

5 అడమా ట్రయోర్..

2016 జూలైలో 24 ఏళ్ల వయసున్న అడమా ట్రయోర్ అనే యువకుడు పోలీసు కస్టడీలో మరణించడంతో ఫ్రాన్స్‌లో ఘర్షణలు చెలరేగాయి. ఉత్తర పారిస్‌లోని బీమాంట్ పోలీసుల అదుపులో ఉండగా అడమా ప్రాణాలు కోల్పోయాడు. అతని మృతి గల కారణాలపై వైద్యులు భిన్న నివేదికలు సమర్పించడం, అనారోగ్యంతో అడమా మరణించాడని పోలీసులు చెప్పడంతో ప్రజలు రోడ్డెక్కారు. జస్టిస్ ఫర్ అడమా అంటూ పోస్టర్లు ప్రదర్శిస్తూ వేలాది మంది రోడ్లపైకి రావడంతో ఉద్రిక్తతలకి దారితీసింది.

6 ఇద్దరు ముస్లిం యువకుల మృతి

2005 నవంబర్‌లో పోలీసులను తప్పించుకుంటూ వెళ్లిన ఇద్దరు ముస్లిం అబ్బాయిలు జయ్యద్ బెన్నా, బౌనా టరయోర్ విద్యుద్ఘాతంతో మరణించడంపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఇద్దరు మైనార్టీలపై పోలీసులు దొంగలన్న ముద్ర వేసి వారి మరణానికి కారకులయ్యారన్న ఆగ్రహంతో ఆందోళనలకు దిగారు. ఈ ఆందోళనల్లో 10 వేల ప్రభుత్వ వాహనాలను తగులబెట్టారు. 233 ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేశారు. పోలీసులు 4 వేల మందిని పైగా అదుపులోనికి తీసుకున్నారు. ఈ సమయంలో అల్లర్లను అదుపు చేయడానికి ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది.

7 పారిస్ ఊచకోత..

ఫ్రాన్స్‌లో పోలీసుల హింస దశాబ్దాల క్రితం నుంచే ఉంది. వలస పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించిన అల్జీరియన్లపై పోలీసుల అకృత్యాలు ఫ్రాన్స్ చరిత్రపై ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయి. అరబ్బులు, ముస్లింలపై పోలీసులు ఎంత కర్కశంగా వ్యవహరిస్తారో తెలపడానికి ఇదే నిలువెత్తు ఉదాహరణ. పోలీసు కాల్పుల్లో 200 మంది ప్రాణాలు కోల్పోయారు.

పెరిగిపోతున్న పోలీసు హింస

- ఫ్రాన్స్‌లో పోలీసుల హింస రోజురోజుకి పెరిగిపోతోంది. గత అయిదేళ్లలో ఈ అకృత్యాలు 20% పెరిగినట్టు స్వచ్ఛంద సంస్థల నివేదికలు చెబుతున్నాయి. పోలీసులకుండే అధికారాలను పెంచుతూ 2017లో చట్టాలను సవరించారు. పోలీసుల కన్నుగప్పి పారిపోయే వారి వాహనాలపై కాల్పులు జరపవచ్చునని కొత్త చట్టాల్లో చేర్చారు. 2021లో వాహనాలపై పోలీసుల కాల్పుల ఘటనలు 157 జరగగా, 2022లో 138 జరిగాయి. ఇక గత ఏడాది పోలీసు కాల్పుల్లో 13 మంది అమాయకులు మరణించారు. దేశంలో శాంతి భద్రతల్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని వ్యవహరిస్తూ ఉండడంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఫ్రాన్స్ రణరంగం


పశ్చిమ ఫ్రాన్సులోని నాంటెస్‌లో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

దేశంలో ఆగని దహనాలు, లూటీలు, ఆస్తుల విధ్వంసం
- భద్రతా సిబ్బందితో యువత ఘర్షణలు
- నాలుగో రోజు 1,311 మంది అరెస్టు
- ఇప్పటిదాకా 2,400 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యువత బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని అధ్యక్షుడు మేక్రాన్ విజ్ఞప్తి

పారిస్: యూరప్ దేశం ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. నగరాలు, పట్టణాల్లో వాహన, గృహ దహనాలు, దుకాణాల లూటీలు, ఆస్తుల విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఏకంగా 45,000 మంది పోలీసులను రంగంలోకి దించినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రావడం లేదు. రేవు నగరం మార్సెలీలో ఆందోళనకారులు ఓ ఆయుధ దుకాణాన్ని లూటీ చేసి, ఆయుధాలు ఎత్తుకెళ్లారు. యువతీయువకులు బయటకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండేలా వారి తల్లిదండ్రులు చూడాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నాలుగో రోజు శనివారం సైతం పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శనివారం ఒక్కరోజే 1,311 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటిదాకా 2,400 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అరెస్టుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 2,500 దాకా దహనాలు, లూటీల ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. నిరసనకారుల దాడుల్లో వందలాది మంది పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాయపడ్డారు. అయితే, ఎంతమంది నిరసనకారులు గాయపడ్డారన్నది ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. మంగళవారం రాజధాని పారిస్ శివారులోని నాంటెర్రేలో పోలీసు కాల్పుల్లో నేహల్ అనే 17 ఏళ్ల యువకుడు మరణించడం దేశవ్యాప్తంగా తీవ్ర అశాంతికి దారితీసిన సంగతి తెలిసిందే. నేహల్ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, మిత్రులు శనివారం నిర్వహించారు. మతాచారం ప్రకారం తొలుత మసీదులో ప్రార్థనలు చేసి, నాంటెర్రే అనంతరం శ్మశాన వాటికలో ఖననం చేశారు.

సంగీత కచేరీలో ఫ్రాన్స్ అధ్యక్షుడు

ఫ్రాన్స్‌లో ఘర్షణలను నివారించడంలో దారుణంగా విఫలమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నారు. దేశమంతటా ఒకవైపు ఆందోళనలు, హింసాకాండ కొనసాగుతుండగా, మరోవైపు ఆయన పారిస్‌లో ఓ సంగీత కచేరీలో తన భార్యతో కలిసి పాల్గొన్నారు. సంగీతాన్ని ఆస్వాదిస్తూ ఆహ్లాదంగా గడిపారు. భార్యతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ సంగీత కచేరీ బుధవారం జరిగినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. మేక్రాన్ నిర్వాకంపై ప్రజలు సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. అధ్యక్షుడు చేయాల్సిన పని ఇదేనా? అని మండిపడుతున్నారు.

సోషల్ మీడియానే కారణం: మేక్రాన్

ఫ్రాన్స్‌లో అలజడికి సోషల్ మీడియానే కారణమని అధ్యక్షుడు మేక్రాన్ ఆక్షేపించారు. హింసను ప్రేరేపించడానికి కొందరు సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారని, వారిని కచ్చితంగా అరెస్టు చేస్తామని చెప్పారు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టే ఉద్దేశపూర్వక సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల నుంచి తొలగించాలన్నారు. ఈ విషయంలో ఆయా సంస్థలతో ప్రభుత్వం కలిసి పని చేస్తుందన్నారు. యువత బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించాలని అధికారులను మేక్రాన్ ఆదేశించారు. ఇదిలా ఉండగా, మేక్రాన్ సోమవారం నుంచి జర్మనీలో పర్యటించాల్సి ఉంది. స్వదేశంలోని పరిణామాల దృష్ట్యా ఈ పర్యటనను వాయిదా వేసుకున్నారు.

అంతమాత్రానికే కాల్చి చంపుతారా?

నేహల్ మృతి పట్ల అతడి తల్లి, అల్జీరియా మూలాలున్న మౌనియా స్పందించారు. తన బిడ్డను కాల్చి చంపిన పోలీసు అధికారిపై మాత్రమే తనకు ఆగ్రహం కలుగుతోందని, ఇతరులపై కాదని చెప్పారు. ఏ నేరమూ చేయని పిల్లల ప్రాణాలను బలిగొనే హక్కు పోలీసులకు ఎక్కడిదని ప్రశ్నించారు. తన కుమారుడు నేహల్ చూడడానికి అరబ్ దేశస్తుడిలా కనిపిస్తాడని, అంతమాత్రానికే కాల్చి చంపుతారా? అని నిలదీశారు.


బోండీ ప్రాంతంలో దుండగులు లూటీ చేసిన దుకాణం


పారిస్ శివారులో రోడ్డుపై చెత్త డబ్బాలను అడ్డు పెడుతున్న నిరసనకారులు

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- ప్రైవేట్ బస్సు బోల్తా..ఆపై మంటలు
- 25 మంది ప్రయాణికులు సజీవ దహనం
- సురక్షితంగా బయటపడిన ఆరుగురు
- ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి


ఘటనాస్థలం నుంచి బస్సును తొలగిస్తున్న సిబ్బంది

నాగ్‌పూర్: డ్రైవర్ తప్పిదం 25 నిండు ప్రాణాలను బలి తీసుకుంది. వేగంగా వెళ్తున్న ప్రైవేట్ స్లీపర్ కోచ్ బస్సు, విద్యుత్ స్తంభాన్ని, ఆపై డివైడర్‌ను ఢీకొట్టి పడిపోవడంతో మంటలు చెలరేగాయి. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు 25 మంది మంటల్లో సజీవ దహనమయ్యారు. బస్సు డ్రైవర్, క్లీనర్ మరో ఆరుగురు ప్రయాణికులు కిటికీ అద్దాలు పగులగొట్టుకుని బయటపడ్డారు. మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘోరం చోటుచేసుకుంది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదర్భ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ కోచ్ బస్సు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పుణె నుంచి నాగ్‌పూర్‌కు 33 మందితో బయలుదేరింది. యావత్మాల్ జిల్లా కరంజా వద్ద భోజనం కోసం ఆగింది. ఆ తర్వాత సింధ్‌ఖేడ్రజాకు సమీపంలోని పింపల్‌ఖుటా గ్రామం వద్ద 1.30 గంటల సమయంలో ప్రమాదానికి గురైందని బుల్దానా ఎస్పీ సునీల్ కడాస్నే చెప్పారు. బస్సు రోడ్డు కుడి పక్కన ఇనుప స్తంభాన్ని, ఆపై డివైడర్‌ను ఢీకొట్టి కుడివైపునకు అంటే ఎంట్రీ డోర్ పైవైపు ఉండేలా పడిపోయింది. డీజిల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగాయి. క్షణాల్లో బస్సు అంతటికీ వ్యాపించాయి. 'ఈ ఘటనకు డ్రైవర్ తప్పిదమే కారణమని భావిస్తున్నాం. నిద్రమత్తులో ఉండటం వల్లే బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు కనిపిస్తోంది. డ్రైవర్ చెబుతున్న విధంగా ఘటనకు టైర్ పేలడం కారణం కాదు. అందుకు తగిన ఆధారాలేవీ రోడ్డుపై కనిపించలేదు' అని అమరావతి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంతెలిపింది. పోలీసులు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

వాహనదారులు సాయం చేసుంటే..

బస్సు కిటికీ అద్దాలు పగులగొట్టి బయటకు వచ్చిన ప్రయాణికులు తమ అనుభవాలను వివరించారు. బస్సు నుంచి బయటపడ్డాక అటుగా వెళ్తున్న వాహనదారులను మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడాలని కోరామన్నారు. ఎవరూ పట్టించుకోలేదని, ఆగకుండానే వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా స్పందించి ఉంటే కొన్ని ప్రాణాలనైనా కాపాడి ఉండేవారమని చెప్పారు. మంటలు ఎగిసిపడుతుండటంతో అందులో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడలేక నిస్సహాయతతో చూస్తుండి పోవాల్సి వచ్చిందని సమీప గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను బుల్దానా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యులు గుర్తుపడితే వారికి అప్పగిస్తాం. లేనిపక్షంలో డీఎన్‌ఏ పరీక్షలు జరిపిస్తామని అధికారులు అన్నారు. సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఘటనాస్థలిని సందర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

తీస్తా షెతల్వాద్‌కు ఊరట

వారం రోజులపాటు అరెస్టు చేయకుండా స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు



అహ్మదాబాద్: గుజరాత్‌లో 2002 గోద్రా ఘటన అనంతరం జరిగిన అల్లర్ల కేసుల్లో సామాజిక కార్యకర్త తీస్తా షెతల్వాద్‌కు సుప్రీంకోర్టు ఊరట కలిగించింది. వెంటనే లొంగిపోవాలని ఆమెను ఆదేశిస్తూ శనివారం గుజరాత్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు వారం రోజులపాటు స్టే విధించింది. తొలుత తీస్తా షెతల్వాద్‌కు గుజరాత్ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. అల్లర్ల కేసుల్లో అమాయకులను ఇరికించేందుకు తప్పుడు సాక్ష్యాలను సృష్టించారంటూ నమోదైన కేసుపై శనివారం జస్టిస్ నిర్జర్ దేశాయ్ విచారణ జరిపారు. ఈ కేసులో తనకు సాధారణ బెయిల్ మంజూరు చేయాలని విన్నవిస్తూ షెతల్వాద్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించారు. తక్షణమే లొంగిపోవాలని ఆదేశించారు. ఈ ఆదేశాలపై 30 రోజుల పాటు స్టే ఇవ్వాలన్న షెతల్వాద్ తరఫు లాయర్ అభ్యర్థనను జడ్జి తోసిపుచ్చారు. దీంతో ఆమె వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మొదట ద్విసభ్య వెకేషన్ ధర్మాసనం విచారణ జరిపింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. షెతల్వాద్ విజ్ఞప్తి మేరకు జస్టిస్ బీఆర్ గావై, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం శనివారం రాత్రి ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఆమె విజ్ఞప్తిని అంగీకరిస్తూ హైకోర్టు ఉత్తర్వుపై వారం రోజుల పాటు స్టే విధించింది.

20 నుంచి పార్లమెంట్ భేటీ

- ఆగస్టు 11 వరకు వర్షాకాల సమావేశాలు
- యూసీసీ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం



సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 20న ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20న ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయి. ఈ సమావేశాల్లో సభా వ్యవహారాలు, వివిధ అంశాలపై ఫలప్రదమైన చర్చలకు సహకరించాలని అన్ని పార్టీలను కోరుతున్నా'అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 23 రోజుల పాటు జరిగే ఈ సెషన్‌లో మొత్తం 17 రోజుల పాటు పార్లమెంట్ సమావేశం కానుంది. సమావేశాలు పాత పార్లమెంటు భవనంలో ప్రారంభమై, సమావేశాల మధ్యలో కొత్త భవనానికి మారుతాయని తెలుస్తోంది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్న వేళ ఈ సమావేశాలు వాడీవేడిగా సాగుతాయని భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి పౌర స్మృతి(యూసీసీ)బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ అంశాన్ని ప్రధాని మోదీ ఇటీవల ప్రముఖంగా ప్రస్తావించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పును పక్కనబెడుతూ ఢిల్లీలో పరిపాలనాధికారాలపై పట్టుబిగించేందుకు జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అదేవిధంగా, ఇప్పటికే కేబినెట్ ఆమోదం పొందిన నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టనుంది. పార్లమెంట్ నూతన భవనాన్ని మే 28న ప్రధాని మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు

ముగ్గురు పౌరులు మృతి, 17 మందికి గాయాలు

కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా సైన్యం శనివారం ఉదయం జరిపిన దాడుల్లో ముగ్గురు మృతి చెందగా, మరో 17 మంది గాయపడ్డారు. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఈ కాల్పులు జరిగినట్లు ఉక్రెయిన్ తెలిపింది. డొనెట్స్క్ ప్రాంతంలోని బఖ్ముత్, లీమాన్, మరింకా నగరాల పరిసరాల్లో రెండు సైన్యాలకు మధ్య భీకర పోరు సాగుతోంది. ఇలా ఉండగా, ఉక్రెయిన్ నుంచి రష్యా బలగాలను వెళ్లగొట్టేందుకు జరుగుతున్న పోరాటంలో తుది వరకు యూరప్‌తోపాటు ఈయూ మద్దతుగా నిలుస్తాయని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ హామీ ఇచ్చారు. శనివారం ఈయూ అధ్యక్ష బాధ్యతలను స్పెయిన్ చేపట్టిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

51 మందిని బలి తీసుకున్న మృత్యు శకటం

నైరోబీ: మృత్యు శకటంలా మారిన ఓ ట్రక్కు 51 నిండు ప్రాణాలను కబళించింది. కెన్యాలోని లొండియాని పట్టణంలో శుక్రవారం సాయంత్రం హైవేపై వేగంగా వెళ్తున్న ఓ ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టింది. అనంతరం రహదారి పక్కనే ఉన్న మార్కెట్‌లో జనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మొత్తం 51 మంది మృతి చెందారు. మరో 32 మంది క్షతగాత్రులయ్యారు. మరికొందరు వాహనాల్లో చిక్కుకున్నట్లు భావిస్తున్నారు.

హాని చేయాలని చూస్తే బుద్ధి చెబుతాం



కాంకేర్(ఛత్తీస్‌గఢ్): భారత్‌కు ఎవరైనా హాని కలిగించాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పొరుగుదేశాన్ని హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్ట్ ప్రభావిత కాంకేర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. పుల్వామా, ఉడి ఉగ్రదాడులకు ప్రతిగా 2016, 2019ల్లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్‌లను ఆయన ప్రస్తావించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం శక్తివంతంగా మారింది, ఇప్పుడు బలహీన దేశం ఎంతమాత్రం కాదని చెప్పారు. కేంద్రం చేపట్టిన చర్యలతో వామపక్ష తీవ్రవాద సంబంధ ఘటనలు ఇప్పుడు కేవలం 10–12 జిల్లాలకు మాత్రమే పరిమితం అయ్యాయన్నారు.

'గ్యారంటీలు' అమలు చేస్తున్నాం

- 17వ భారత సహకార సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ
- కేవలం మాటలు చెప్పి ఊరుకోవడం లేదు
- వ్యవసాయం, రైతన్నలపై ఏటా రూ.6.5 లక్షల కోట్లు వెచ్చిస్తున్నాం
- ప్రతి రైతుకూ ఏటా రూ.50,000 మేర లబ్ధి

న్యూఢిల్లీ: దేశంలో వ్యవసాయ రంగంతోపాటు రైతన్నలపై కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ.6.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. హామీల గురించి కేవలం మాటలు చెప్పడం లేదని, క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు. శనివారం ఢిల్లీలో 17వ భారత సహకార సదస్సులో మోదీ మాట్లాడారు. సహకార సంఘాలు రాజకీయాలను పక్కనపెట్టి సామాజిక, జాతీయ విధానాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పారదర్శక, అవినీతి రహిత పాలనకు నమూనాగా మారాలని సూచించారు. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలని చెప్పారు. వంట నూనెలు, తృణధాన్యాలు, శుద్ధి చేసిన ఆహారం, చేపల దాణాను దిగుమతి చేసుకోవడానికి మనం ఏటా రూ.2.5 లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తోందని, ఈ భారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వంట నూనెల ఉత్పత్తిలో మనం స్వయం సమృద్ధి సాధించాలంటే దేశంలో నూనె గింజలు, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి సహకార సంఘాలు కృషి చేయాలని కోరారు.

చేసిందే చెబుతున్నాం..

గత తొమ్మిదేళ్లలో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఎంతో ప్రగతి సాధించామని ప్రధాని మోదీ వివరించారు. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో చౌక ధరలకే రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నామని గుర్తుచేశారు. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)తో భారీ మొత్తంలో పంటలను సేకరిస్తున్నామని చెప్పారు. పీఎం-కిసాన్ పథకం కింద నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే డబ్బులు బదిలీ చేస్తున్నామని తెలిపారు. గత నాలుగేళ్లలో రూ.2.5 లక్షల కోట్లు బదిలీ చేశామన్నారు. ప్రజలకు ప్రతిపక్ష కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రతి రైతుకు ఏటా వివిధ రూపాల్లో రూ.50,000 లబ్ధి చేకూరుతోందని, ఇది నరేంద్ర మోదీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. చేసిందే చెబుతున్నామని పేర్కొన్నారు. ఎంఎస్‌పీ ద్వారా గత తొమ్మిదేళ్లలో రైతులకు రూ.15 లక్షల కోట్లకుపైగా సొమ్ము అందజేశామని తెలియజేశారు. ఎరువుల రాయితీ కోసం ఏకంగా రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇంతకంటే పెద్ద గ్యారంటీ ఏముంటుందని ప్రశ్నించారు. మన దేశంలో రైతులకు ఒక్కో ఎరువు బస్తా కేవలం రూ.270కే లభిస్తోందని, అమెరికాలో దీని ధర రూ.3,000 పైగానే ఉందన్నారు. రైతుల జీవితాలను మార్చాలంటే చిన్న ప్రయత్నాలు సరిపోవు, భారీ ప్రయత్నాలు అవసరమని అభిప్రాయపడ్డారు.

విపక్షాల ఐక్యత నిలిచేది కాదు

షాదోల్: ప్రతిపక్షాలు ఐక్యంగా ఒక్క తాటిపైకి వస్తాయనడానికి ఎలాంటి గ్యారంటీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పాత గొడవలతో పార్టీలన్నీ మునిగిపోయినప్పుడు వారందరూ ఐక్యంగా ఉంటారని భావించలేమన్నారు. కాంగ్రెస్ ఇతర కుటుంబ పార్టీలన్నీ ప్రజలకి తప్పుడు హామీలిస్తున్నాయని ఇవన్నీ వారంతా ఐక్యంగా ఉండలేరనడానికి సంకేతాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడానికి కాంగ్రెస్ సహా 17 ప్రతిపక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడడానికి అంగీకారానికొచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2047 నాటికి దేశం ఎనీమియా (రక్తహీనత)ను పారద్రోలే లక్ష్యంతో మధ్యప్రదేశ్‌లోని షాదోల్‌లో ఒక మిషన్‌ను శనివారం ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ రాజకీయాలతో ఈ పార్టీలన్నీ తమ కుటుంబాల సంక్షేమమే చూస్తున్నాయే తప్ప ప్రజల సంక్షేమం కాదని అన్నారు. అవినీతి ఆరోపణల్లో చిక్కుకొని బెయిల్‌పై బయటకు వచ్చిన వారు, కుంభకోణాల్లో దోషులుగా తేలి జైల్లో ఉండి వచ్చినవారే ప్రతిపక్ష పార్టీల్లో ఉన్నారని నిందించారు. రాజకీయ పార్టీలిచ్చే హామీల్లో ఏమి అమలు చేయగలిగేవో ప్రజలే గుర్తించాలన్నారు. ఇలాంటి తప్పుడు హామీలిచ్చే వారంతా ఇప్పుడు ఒకే గూటికి వస్తామనడం విడ్డూరమేనని ఆయన ఎద్దేవా చేశారు.


షాదోల్ జిల్లా పకారియా గ్రామస్తులతో మోదీ



కాంట్రాక్టు అధ్యాపకుల వినూత్న నిరసన

లాలాపేట: తమను రెగ్యులరైజ్ చేయాలని ఓయూ కాంట్రాక్టు అధ్యాపకులు శనివారం ఆర్ట్స్ కళాశాల వద్ద ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు.



హుండీ ఆదాయం రూ.57,85,988

సనత్‌నగర్: బల్కంపేట ఎల్లమ్మ- పోచమ్మ దేవస్థానం హుండీ ఆదాయం 40 రోజులకు గాను జనరల్, అన్నదానం హుండీల మొత్తం రూ. 57,85,988 ఆదాయం సమకూరింది.

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం-12లోని కళింగ భవన్‌లో జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను శనివారం టాలీవుడ్ నటి తేజస్విని ప్రారంభించారు.

న్యూస్‌రీల్

ప్రతీ శుక్రవారం గోధుమల ఈ-వేలం

సాక్షి, సిటీబ్యూరో: ప్రతీ శుక్రవారం గోధుమల ఈ-వేలం నిర్వహించనున్నట్లు ఎఫ్‌సీఐ తెలంగాణ రీజియన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గోధుమల అధిక ధరను నివారించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ పథకం కింద ఈ-వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటికే రెండు పర్యాయాలు నిర్వహించగా.. తాజాగా ప్రతీ శుక్రవారం నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ అవకాశాన్ని ఫ్లోర్ మిల్లులు, ప్రైవేట్ వ్యాపారులు, బల్క్ కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

నేటి నుంచి ఆక్వాటిక్ స్విమ్మింగ్ పోటీలు



గచ్చిబౌలి స్టేడియంలో స్విమ్మర్ల సందడి

గచ్చిబౌలి: ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌నకు అర్హత పోటీలను గచ్చిబౌలిలోని స్విమ్మింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు కూడా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. 76వ నేషనల్ ఆక్వాటిక్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీలను ఈ నెల 5వ తేదీ వరకు నిర్వహించేందుకూ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా శనివారం తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి ఉమేష్, చీఫ్ ప్యాట్రన్ కొండా విజయకుమార్ గచ్చిబౌలి స్టేడియంలో విలేకరులతో మాట్లాడుతూ.. గచ్చిబౌలి స్విమ్మింగ్ కాంప్లెక్స్‌లో పోటీలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 500 మంది స్విమ్మర్లు 76వ జాతీయ అక్వాటిక్ పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు సమంతారెడ్డితోపాటు పలువురు కోచ్‌లు, స్విమ్మర్లు పాల్గొన్నారు.

తెలంగాణ వైభవం ఉట్టిపడేలా బోనాల జాతర

- మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని సమీక్ష

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండగను వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బోనాల ఏర్పాట్లు, నిర్వహణపై వారు సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లుగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాలకు కేటాయించిన రూ.15 కోట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 16న పాతబస్తీ బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలకు వారం రోజుల ముందే ఆలయాల్లో బోనాల ఏర్పాట్ల కోసం చెక్కులు అందజేయాలని అధికారులకు సూచించారు. బోనాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీలు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనీల్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, దేవాదాయ, పర్యాటక, సమాచార, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఆర్ కోసం భూములిచ్చినవారికి ప్లాట్లు

hmda Growing Global

సాక్షి, సిటీబ్యూరో: ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూములు కోల్పోయిన కుటుంబాలకు హెచ్ఎండీఏ శనివారం 28 ప్లాట్లను లాటరీ పద్ధతిలో కేటాయించింది. హెచ్‌జీసీఎల్ స్పెషల్ ఆఫీసర్ వి.విక్టర్, తహసీల్దార్ ఎం.భిక్షపతిల ఆధ్వర్యంలో నానక్‌రాంగూడలోని హెచ్‌జీసీఎల్ కార్యాలయంలో 28 మందికి ప్లాట్లను పంపిణీ చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. శంషాబాద్‌లోని సర్వే నంబర్ 626/1లో ఆర్‌అండ్‌ఆర్ కోసం అభివృద్ధి చేసిన లే అవుట్‌లో ఈ ప్లాట్‌లను కేటాయించారు. కార్యక్రమంలో హైదరాబాద్ గ్రోత్ కారిడార్ డీజీఎంలు రమేష్, రవీందర్, సంజయ్, వసుంధర, డిప్యూటీ తహసీల్దార్ సలీముద్దీన్ పాల్గొన్నారు.





70 శాతానికి పైగా..

గ్రూప్- 4 ప్రిలిమినరీ పరీక్ష నగరంలో ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు సమయం సమీపిస్తుండటంతో అభ్యర్థులు ఉరుకులు పరుగుల మీద కేంద్రాలకు చేరుకున్నారు. నిర్దిష్ట సమయానికి చేరుకోలేకపోయిన వారిని అధికారులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. హైదరాబాద్ జిల్లాలో రెండు సెషన్‌లకు కలిపి మొత్తం 70 శాతం మందికిపైగా అభ్యర్థులు హాజరైనట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

– సాక్షి, సిటీబ్యూరో

మెట్రో ప్రయాణికులు @ 40 కోట్లు

ప్రారంభం నుంచి ఇప్పటి దాకా..
- రోజుకు 4.90 లక్షల మంది రాకపోకలు
- 6.70 లక్షల వరకు ప్రయాణికుల సామర్థ్యం
- ప్రతిరోజూ 1.20 లక్షల మంది విద్యార్థులు
- హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి



సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మెట్రో రైల్ చరిత్ర సృష్టించింది. నగరంలో మెట్రో రైళ్లను ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రయాణికుల సంఖ్య 40 కోట్లకు చేరుకుంది. 2017 నవంబర్ 29న నగరంలో మెట్రో సేవలను ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రోజు రోజుకు ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. తొలుత నాగోల్ నుంచి అమీర్‌పేట్ వరకు మెట్రో రైలు పరుగులు తీసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఎల్బీనగర్ నుంచి అమీర్‌పేట్ మీదుగా మియాపూర్ వరకు.. నాగోల్ నుంచి అమీర్‌పేట్ మీదుగా రాయదుర్గం వరకు మెట్రో రైళ్ల పరుగులు తీశాయి. అదే విధంగా జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు మెట్రో అందుబాటులోకి వచ్చింది. దశలవారీగా ప్రయాణికుల రద్దీతో పాటే ట్రిప్పుల సంఖ్య సైతం పెరిగింది. ప్రస్తుతం ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సుమారు వెయ్యి ట్రిప్పులు తిరుగుతున్నట్లు అంచనా. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వివిధ మార్గాల్లో ట్రిప్పుల సంఖ్యను పెంచేందుకు హెచ్ఎంఆర్ చర్యలు చేపట్టింది.

అంచెలంచెలుగా..

నగరంలో మెట్రో రైళ్లను ప్రారంభించినప్పటి నుంచి ప్రయాణికుల నుంచి ఆదరణ లభించింది. ఐటీ కారిడార్‌లకు రాకపోకలు సాగించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మెట్రో సేవలను గణనీయంగా వినియోగించుకున్నారు. క్రమంగా విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు మెట్రో శాశ్వత ప్రయాణికులుగా మారారు. ప్రస్తుతం ప్రతి రోజు సుమారు 4.90 లక్షల మంది మెట్రో సేవలను వినియోగించుకుంటున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. త్వరలో ఈ సంఖ్య 5 లక్షలు దాటనున్నట్లు పేర్కొన్నారు. రోజుకు 6.70 లక్షల మంది ప్రయాణం చేసేందుకు అనుగుణంగా మెట్రో రైళ్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రయాణికుల్లో ప్రతిరోజూ 1.20 లక్షల మంది విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. మరో 1.40 లక్షల మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు, ఐటీ ఉద్యోగులు మెట్రో రైళ్లలో ప్రయాణం చేస్తున్నట్లు ఎండీ వెల్లడించారు.

మూడో లైన్ శరవేగం

గ్రాండ్‌ట్రంక్ మార్గంలో నిర్మాణం
- పలు రైళ్ల రాకపోకల్లో జాప్యం
- ట్రాక్‌ల మరమ్మతులు, మౌలిక సదుపాయాలు



సాక్షి, సిటీబ్యూరో: ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపే ప్రధాన మార్గంలో మూడోలైన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. దీంతో వివిధ మార్గాల్లో నడిచే రైళ్ల రాకపోకల్లో జాప్యం చోటుచేసుకొంటోంది. ఉత్తరాది నుంచి దక్షిణాది రాష్ట్రాలకు రాకపోకలు సాగించే మార్గాల్లో గూడూరు- బల్లార్ష గ్రాండ్ ట్రంక్ రైల్వేలైన్ అత్యంత కీలకమైనది. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. దీంతో పట్టాలపై ఒత్తిడి కారణంగా రైళ్ల రాకపోకల్లో జాప్యం నెలకొంటోంది. ఈ జాప్యాన్ని నివారించేందుకు దక్షిణమధ్య రైల్వే గూడూరు- బల్లార్ష మధ్య మూడు దశలుగా మూడోలైన్ నిర్మాణ పనులను చేపట్టింది. కాజీపేట్-బల్లార్ష, విజయవాడ-గూడూరు మధ్య పనులు వేగంగా కొనసాగుతున్నాయి. దీంతో సికింద్రాబాద్, కాజీపేట్‌ల మీదుగా నడిచే రైళ్లలో కొన్నింటిని అధికారులు నిలిపివేశారు. ముఖ్యంగా రద్దీ లేని వేళల్లో కొన్ని ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు. మరోవైపు నగరంలోని వివిధ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ట్రాక్ నిర్వహణ పనుల దృష్ట్యా ఎంఎంటీఎస్, సబర్బన్ రైళ్లకు కూడా అంతరాయం ఏర్పడింది. మరికొద్ది రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

ట్రాక్‌ల పటిష్టతకు చర్యలు..

మరోవైపు ఇటీవల జరిగిన ఒడిశా రైలు ప్రమాద దుర్ఘటన నేపథ్యంలో దక్షిణమధ్య రైల్వే అప్రమత్తమైంది. వర్షాకాలం దృష్ట్యా కూడా ట్రాక్‌లలో ఎలాంటి లోపాలు లేకుండా నివారించేందుకు ట్రాక్‌ల పటిష్టతకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వివిధ డివిజనల్ మేనేజర్‌లతో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఇటీవల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.వర్షాల వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉన్న రైల్వేలైన్‌లు, వంతెనలు, సొరంగాలు, తదితర మార్గాల నిర్వహణపైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనూహ్యమైన అవాంతరాలు ఏర్పడితే తొలగించేందుకు అత్యవసర పరికరాలను అన్ని చోట్ల అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఇసుక, బండరాళ్లు,పైపులు నిల్వ ఉంచాలని పేర్కొన్నారు.భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న వంతెనల వద్ద 24 గంటల పాటు నిఘాను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ట్రాక్‌ల పైకి వరదనీరు వచ్చి చేరకుండా ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకొనేందుకు కూడా యంత్రాంగం అప్రమత్తమైంది.

మూడోలైన్ పరిష్కారంగా..

దక్షిణమధ్య రైల్వే పరిధిలో సుమారు 6,800 ట్రాక్ కిలోమీటర్ల పరిధిలో రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతిరోజూ సుమారు 800 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. వీటిలో 300 వరకు గూడ్స్ రైళ్లు ఉన్నాయి.అలాగే వివిధ జోన్‌ల నుంచి దక్షిణమధ్య రైల్వే జోన్‌మీదుగా పెద్ద సంఖ్యలో రైళ్లు నడుస్తాయి. దీంతో ట్రాక్‌లపై ఒత్తిడి పెరుగుతోంది. సకాలంలో సిగ్నళ్లు లభించకపోవడంతో వివిధ రూట్లలో రైళ్లు ముందుకు కదలలేని పరిస్థితి. ఉదాహరణకు కాజీపేట్ మీదుగా నగరానికి చేరుకొనే రైళ్లకు సిగ్నల్ లభించకపోవడంతో చర్లపల్లి వద్ద నిలిపివేస్తున్నారు. కాజీపేట్ మీదుగా వెళ్లే రైళ్లకు సైతం గూడూరు, బల్లార్ష మధ్యలో బ్రేకులు పడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు మూడోలైన్ నిర్మాణ పనులను చేపట్టారు. ప్రస్తుతం ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. మూడోలైన్ అందుబాటులోకి వస్తే రైళ్ల సగటు వేగం బాగా పెరగనుంది.

10 ట్రిప్పులు ఫ్రీ

విద్యార్థులకు మెట్రో సూపర్ సేవర్ పాస్‌లు



- 20 ట్రిప్పుల చార్జీలపై 30 ట్రిప్పుల వరకు ప్రయాణం
- వచ్చే ఏడాది మార్చి వరకు సూపర్ సేవర్ ఆఫర్
- ప్రధాన స్టేషన్లలో కొత్త స్మార్ట్‌కార్డులు

సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థుల కోసం హైదరాబాద్ మెట్రో రైల్ బంపర్ ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేవలం 20 ట్రిప్పులకు చార్జీలను చెల్లించి 30 ట్రిప్పుల వరకు ప్రయాణం చేసే సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. విద్యార్థులు 10 ట్రిప్పులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఇందుకోసం హైదరాబాద్ మెట్రో రైల్ సూపర్ సేవర్ స్టూడెంట్ పాస్–2023ను శనివారం హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి విడుదల చేశారు. అన్ని ప్రధాన మెట్రో స్టేషన్లలో ఈ పాస్‌లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మెరుగైన మెట్రో ప్రయాణ సదుపాయం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. 1998 ఏప్రిల్ 1వ తేదీ తర్వాత పుట్టిన విద్యార్థులందరూ ఈ పాస్ పొందేందుకు అర్హులు. ఈ ఆఫర్ కింద విద్యార్థులు 20 ట్రిప్పులకు మాత్రమే చెల్లించి, అన్ని ఫేర్ జోన్‌లలో 30 ట్రిప్పుల వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఉదాహరణకు ఉప్పల్ నుంచి అమీర్‌పేట్ వరకు నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థి 20 ట్రిప్పుల చార్జీలతో స్మార్ట్‌కార్డు కొనుగోలు చేస్తే అది 30 ట్రిప్పుల వరకు చెల్లుబాటవుతుంది. ఆ తర్వాత తిరిగి రీచార్జ్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ ఐడెంటిటీ కార్డును చూపించి ఈ కార్డులను కొనుగోలు చేయవచ్చు. మరోవైపు ఈ సరికొత్త బ్రాండెడ్ స్మార్ట్ కార్డు ఈ జూలై నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు అంటే 9 నెలల పాటు ఉంటుందని ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఒక విద్యార్థికి ఒక స్మార్ట్ కార్డ్ మాత్రమే జారీ చేస్తారు. కొనుగోలు చేసిన తేదీ నుంచి 30 రోజుల వరకు చెల్లుబాటవుతుంది.

ఎక్కడ లభిస్తాయంటే..
- రెడ్‌లైన్‌లోని జేఎన్‌టీయూ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, విక్టోరియా మెమోరియల్, దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్‌లలో. గ్రీన్ లైన్‌లో నారాయణగూడ మెట్రో స్టేషన్.. బ్లూలైన్‌లో నాగోల్, పరేడ్‌గ్రౌండ్స్, బేగంపేట్, అమీర్‌పేట్, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో సూపర్ సేవర్ పాస్‌లు లభిస్తాయి.
- ప్రతిరోజూ ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెట్రో స్టేషన్లలో పాస్‌లను కొనుగోలు చేయవచ్చు.
- మరోవైపు సూపర్ సేవర్ మెట్రో పాస్‌లను కొనుగోలు చేసిన విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో రైలుతో అనుసంధానం కలిగిన రిలయన్స్ ట్రెండ్, 24 సెవెన్ కన్వీనియన్స్ స్టోర్‌లు, తదితర వాణిజ్య సంస్థల నుంచి రాయితీ కూపన్లు కూడా లభిస్తాయని అధికారులు తెలిపారు.
- ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ www.ltmetro.comను సంప్రదించవచ్చు.

కేపీ చౌదరితో ఎవరెవరికి లింక్?

నిందితుడి ఏడాది ఫోన్ కాల్స్, బ్యాంకు లావాదేవీల విశ్లేషణ
- 12 మంది అనుమానితుల గుర్తింపు
- పూర్తి ఆధారాల సేకరణలో సైబరాబాద్ పోలీసులు

సాక్షి, సిటీబ్యూరో: డ్రగ్స్ కేసులో అరెస్టయిన కబాలి తెలుగు సినిమా నిర్మాత కృష్ణ ప్రసాద్ చౌదరి అలియాస్ కేపీ చౌదరితో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయనే కోణంలో సైబరాబాద్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే బిగ్‌బాస్ తెలుగు షో ఫేం, మరో ఇద్దరు నటీమణులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గోవా, బిహార్ వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు, క్రీడాకారులు, వైద్యులతో చౌదరికి సంబంధాలున్నాయని పోలీసులు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈమేరకు రిమాండ్ రిపోర్ట్‌లోనూ ఆ 12 మంది అనుమానితుల పేర్లు, ఫోన్ కాల్స్ వివరాలు, బ్యాంకు లావాదేవీలను సైతం జతపరిచారు. వీరంతా కేపీ చౌదరి నుంచి కొకైన్ కొనుగోలు చేసి సేవించారా? లేక ఇతరుల కోసం కొనుగోలు చేశారా? అనే అంశాలను నిర్ధారించేందుకు పోలీసులు దర్యాప్తును సాగిస్తున్నారు. ఆయా అంశాలపై పూర్తి ఆధారాలను సేకరించేందుకు నిందితుడు కేపీ చౌదరి ఏడాది కాలం నుంచి జరిపిన ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, బ్యాంకు లావాదేవీలను ప్రత్యేక దర్యాప్తు బృందం విశ్లేషిస్తోంది. ఆధారాల సేకరణ పూర్తయ్యాక 12 మంది అనుమానితుల వాంగ్మూలం కూడా సేకరించనున్నారు. ఈమేరకు త్వరలోనే వారికి నోటీసులు జారీ చేసి విచారించనున్నట్లు ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు.

నటుడు ప్రభాకర్‌రెడ్డి సేవలు శ్లాఘనీయం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

మణికొండ: చిత్రపరిశ్రమ అభివృద్ధి, కార్మికుల గూడు కోసం సినీనటుడు, దర్శకుడు, నిర్మాత డాక్టర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి చేసిన సేవలు అమోఘమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌రెడ్డిలతో కలిసి జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు వస్తున్న తరుణంలో ఎంతో మంది పెద్దలు భూములు తీసుకుని స్టూడియోలు, ఇళ్లు నిర్మించుకున్నారని, ప్రభాకర్‌రెడ్డి మాత్రం కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రయత్నం చేశారన్నారు. ఆయన స్వతహాగా డాక్టర్ అయినా నటనారంగంపై ఆసక్తితో అప్పట్లోనే తెలంగాణ నుంచి సినీరంగానికి వెళ్లి రాణించారన్నారు. ఆయన సొంత డబ్బు, సమయం ఇతరుల కోసం వెచ్చించి 5 వేల మంది సినీ పరిశ్రమ కార్మికులకు ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ఒకే చోట గృహ సౌకర్యం కల్పించిన ఉదాత్తమైన వ్యక్తి అని కొనియాడారు. ప్రభాకర్‌రెడ్డిని చిత్రపురి కాలనీ వాసులు కలకాలం గుర్తుంచుకోవాలన్నారు. ప్రభాకర్‌రెడ్డి తన ఆశయాల కోసం తండ్రిపైనే పోరాటం చేసి భూమిని పేదలకు పంచిన మహనీయుడు అని దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి సతీమణి సంయుక్తరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దర్శకుడు శంకర్, టీఎస్ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, చిత్రపురి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనీల్‌కుమార్, కార్యదర్శి దొర, కౌన్సిలర్లు హైమాంజలి, వసంతరావు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు

80 కోచింగ్ సెంటర్లపై కొరడా

- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో నోటీసులు

సాక్షి, సిటీబ్యూరో: ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించని 80 కోచింగ్ సెంటర్లకు జీహెచ్ఎంసీ ఈవీడీఎం విభాగంలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత వారం రోజులుగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అశోక్‌నగర్, పద్మారావునగర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల్లోని కోచింగ్ సెంటర్లలో ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లు లేకపోవడంతో నోటీసులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని కోచింగ్ సెంటర్లు ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లు చేసుకుని https://firesafety.ghmc.gov.in/ Login/ Citizen&login. వెబ్‌సైట్ ద్వారా ఫైర్‌సేఫ్టీ మిటిగేషన్ సర్టిఫికెట్‌ను పొందాలని ఈవీడీఎం డైరెక్టర్ ఎన్. ప్రకాశ్‌రెడ్డి సూచించారు. ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లు చేసుకోని కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఔత్సాహికులకు డిజాస్టర్ రెస్క్యూలో శిక్షణ

యంగిస్తాన్ ఫౌండేషన్‌కు చెందిన 47 మంది వలంటీర్లకు ఫతుల్లాగూడ సెంటర్‌లో డిజాస్టర్ రెస్క్యూలో ఒకరోజు శిక్షణనిచ్చినట్లు ప్రకాశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరాపార్కులో బోట్ ఆపరేటింగ్‌లో కూడా శిక్షణనిచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ప్రజలను రక్షించేందుకు అవసరమైన టెక్నిక్స్ వివరించినట్లు తెలిపారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను కాపాడేందుకు తమ డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన వారిని అభినందించారు. తమ వలంటీర్లకు శిక్షణ ఇప్పించాలనుకునే సంస్థలు, ఎన్జీఓలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు ఎస్ఎఫ్ఓ కె. శ్యామ్‌సుందర్‌ను 79816 65687 నంబర్‌లో లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

నేడు విజయవాడ కనకదుర్గమ్మకు బంగారు బోనం

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించడానికి శనివారం భక్తులు అక్కడికి తరలి వెళ్లారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే తెలంగాణ బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని పాతబస్తీ గౌలిపురా కోట మైసమ్మ దేవాలయం నుంచి మార్కెట్ వరకు బాజా భజంత్రీలతో కళా బృందాలు, పోతరాజుల నృత్య ప్రదర్శనలతో దారిపొడవునా ఊరేగింపు నిర్వహించారు. ముందుగా గౌలిపురా కోట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి వద్ద బంగారు పాత్రను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు బయలుదేరారు.



■ **Free Handwriting Workshop for 8th, 9th and 10th Students Send <Name and Class> to Ph: 9248481331** [HA-14696]

MUSIC & DANCE

■ **Piano, Singing, Guitar, Violin, Flute,** Harmonium, Keyflute, Keyboard, Veena, Sitar, Drums Kit, Saxophone. Ph: 9246341990 (WhatsApp) [H-780892]



■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాగ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6949]

■ **Suchitra Circle Kompally Gated Community 2 & 3 BHK for Sale Ready to Move. No GST. Rate @ 4299per Sft. Ph: 9000091355** [HA-8582]

BUILDING MATERIAL

■ మీ భూమి/ప్లాట్ లోని లోతట్టు ప్రాంతమును మట్టితో చదును చేయదలుచుకున్నారా? అయితే మమ్ములను సంప్రదించగలరు. ఫోన్ : 7660011002. [H-797698]

COMMERCIAL SPACE

■ **For Rental 5195Sft. Storage Godown on Uppal Nagole Road & 10000Sft. at Balangar Main Road. Ph: 9000215191.** [HA-3035]

FLAT FOR SALE

■ 2BH ఫ్లాట్ 45 లక్షలు, 6 లక్షలకే గెలుచుకునే గొప్ప అవకాశం. ఈరోజే 6 లక్షలతో బుకింగ్ చేసుకున్న వారికి 121 గజాల ఫాం ప్లాట్ ఫ్రీ. ఇస్నాపూర్ హైవే కి ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫోన్ : 9949305654. [H-189260]

■ **Filmnagar: 3 BHK (1500Sft.) Flat** For Sale in Sai Castle, 1st Floor with all Amenities. Prime Area. Rs. 90Lakhs. Ph: 9885517755 [H-780929]

■ **3BHK Flats In 8Acre Gated Community, Quality Construction, Must SEE! Near NFC/ECIL, For Site Visit Call: 9849487470.** [H-780831]

■ **At Manikonda Flats Puppalaguda** Road GT Community with All Amenities Sourandings High Rise Apartment Proposed. Ph: 6304899354 [H-189256]

■ **Gandimaisamma Near Ayodhya X Road, New Apartments 3 BHK Super Deluxe Flat 4th Floor 1690 Sft. Good Vastu, Ready to Occupy in Green Villa, V. Ramulu. Ph: 8143435105, 9849591439.** [H-780924]

■ **Duluxe 2/3 BHK Flats, HMDA Approved in Green Fort, Kuntloor Near Hayathnagar, Starting @ 45L. Ph: 8008003349, 9948224118** [HA-274]

■ **2 BHK 100 Sq.yd. GF 55 Lakhs South East Corner Bit at Kondapur, Ghatkesar, Ph. No. 8328697783, 9030931172** [WB-13915]

HOUSE FOR SALE

■ రంగారెడ్డి (జిల్లా), జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరాం కాలనీ 60 Sq.yds Asbestos Registered ఇల్లు అర్జెంట్‌గా అమ్మకమునకు కలదు. ఫోన్ : 6301942080. [H-189257]

■ కుంట్లూరు హనుమాన్‌నగర్, Rd No. 6, Indep. House W/F 150Sq.Yds 1280 Sft. అమ్మకానికి కలదు 80Lakhs, Neg. ఫోన్ : 9581649885, 8096564102 [H-781340]

■ వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ / వెస్ట్ 270 గజాలు, న్యూ డూప్లెక్స్ హౌస్, G+2, 4800Sft. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626 [HA-1686]

■ **Near Bandlaguda, Keesara Mandal, 161 Sq. Yards, East Face Independent House for Sale. Ph: 9866999905, 8367444644.** [H-780930]

■ **Munaganoor, Hayath Nagar, 404 Sq.Yds** P.No. 63 & 64, Sy. No. 64 Indep. House 196Sq.Yds. P.No. 68, Plot For Sale. 100% Vaastu. Contact: 9010219658, 7901091081. [H-781242]

■ **2BHK Flats & Indp Houses with** Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy. Ph: 8008250044, 8885060741. [HA-11262]

■ **North East Corner Old House with 1,315 Sft. in 200 Sq.yds (30" X 60") for Sale @ Southend Park Colony, Mansoorabad, L.B. Nagar, Hyd. Rs. 1.85Cr. Ph: 9885908804.** [HA-93840]

PALWANCHA KOTHAGUDEM
300 SQ YARDS
PLOT FOR SALE
Pandurangapuram Road
Opp : KTPS School
720 789 3345
807 471 7564

■ **House For Sale G+2 Penthouse** 160Yards. Malkajgiri Near Police Station, Bodrai, Turkolabasti, Contact : 9491399160. [H-780920]

LAND FOR SALE

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-781505]

■ 133 చ॥గజాల ఈస్ట్ ఫేసింగ్ HMDA ప్లాటు అమ్మబడును. పార్కుకు & 100 అడుగుల రోడ్డుకు ప్రక్కన ఇండ్లకు దగ్గరలో కలదు. గజం: 6500/-. ఫోన్ : 9966521191 [H-788713]

PLOT FOR SALE

■ కుంట్లూరు (నాగోల్ రోడ్) ZP రోడ్ నుండి 4వ క్లియర్ టైటిల్ ఈస్ట్ ఫేస్ ప్లాట్ 180 గజాలు అమ్మబడును. గజం 19,000/- డైరెక్ట్ ఓనర్ 8885120018 [H-781430]

■ సాగర్‌హైవే ఆదిబట్ల & మంగళ్‌పల్లిలో విల్లా ప్లాట్స్. HMDA న్యూ లేఅవుట్స్ Near TCS, TAS, FOXCONN ఈస్ట్ & కార్నర్ ప్లాట్లు కలవు. Ph: 7680025725 [H-781239]

■ గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-9965]

■ హైదరాబాద్, మంచిరేవుల, ప్రైమ్ లొకేషన్లో 560 చ॥గ॥ల LRS మొత్తం కట్టబడిన W/Fలో గల ప్లాటు అమ్మకానికి గలదు. ✆.7680021004, 6304948520. [J-1436]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 89773 06689 [B-100]

■ **165 Sq. Yds East Face Koukur Near Alwal Plot For Sale, 35,000 Per Sq. Yd. Contact: 9908833477, 9963124333** [H-780931]

■ **Shamshabad Nagarkunta 50Sq. Yd.** East Face Plot for Sale Adjacent to Road (6.5 Lac Fix Price) Genuine Buyers Only. Call: 8712195905. [H-788772]

■ **Choutuppal B/side Devis Factory Very** Nr. H/Way, Ready House Construction 500Sq.Yd. W/F 40 Ft. Road, Part/Full 15,000 per Sq. yd. Call: 9676043301. [H-796911]

■ **100 Yds Plot N/Face Vidya Maruti Nagar Chinna Cherlapally @ 42,000 For Sale Call: 9246573766, 6305744592** [H-796910]

■ **Manikonda Panchvati Colony East/South Corner 300 Sq. Yds. Plot for Sale Contact 9am to 10 pm. Ph: 9246546336.** [HA-4247]

■ **Plot For Sale: 400Sq.Yds Plot in JB Serene City, Phase - 4, @ Adibatla. Contact: 9885792794** [H-796909]

■ **180Sq.Yds. Plot @ 7,900/-, Opp: J&J, P&G, Panjerla, Kothur, Negotiable. Contact: 7075372766** [H-781390]

■ **HMDA, DTCP, RERA Bank Loan Plots Near Amazon Data Centre 200Ft. Pharamacity Road. Ph : 9491400123.** [HA-93815]

■ **1/4, 1/2 Acres Farm Plots For Sale in 20 Acres @ Pharmacity-Kandukur Srisailam Highway, Contact: 9849692493** [HA-93906]

■ **Inole (Patancheru), Clean Title, 1068 (3 Road), Sq. Yards Plot(s), Price 23,000/- Sq. Yard. Owner. Ph: 7013377591** [HA-2733]

■ **Hyd Near Anthaipally (4Km from** Keesara ORR), E/F, 200Sq.Yards (30x60) Plot beside BITS Pilani, Janachaitanya Sai Divya Layout. Ph: 9701546337 [H-780922]

■ **Gandimaisamma Near Ayodhya X Road,** Plot No. 1, E/F, 185 Sq. Yds in Green Villa, Bhuvana Infra Developers. V. Ramulu Ph: 8143435105, 9849591439 [H-780923]

TO-LET

■ **Noiseless Godown / Workshop, Nr. Shiva Sai** Baba Temple, Adarsha Nagar, Uppal Resi. Colony, E/F, 3500Sft. Plot 2 abs Rooms, Water, Current, Tenant Event. 20K PM. Rent. Ph: 8008461115 [H-788903]

■ **4 Rooms a Small Family Only. H. No. 6-3-60/79, Anand Nagar Colony, Khairatabad. Contact : 9502144739, 24 Hrs Water Facility.** [H-781519]

VILLA FOR SALE

■ **New-age design Premium Villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact: + 91 7353585358 Sark Projects.** [HA-93970]

PLOT FOR SALE
KALYANIPURI, UPPAL
WEST FACE, 50 FEET ROAD, FACING, 413 SY. YARDS
FULL LRS PAID
DIRECT PURCHASERS CONTACT ONLY.
SEMI COMMERCIAL
9948969668
9346663988



■ **Soochi Fintech Private Limited, Consult** for Finance (From Pvt/ Nationalised Banks & in stitutions), Chits (1 Lakh to 2 Crore), Fixed Income plans (Monthly/Maturity), Insurance (Life, Health& General) & Abroad Education. Ph:040-24440129, 7337440129, Mail ID: gns.sharma@soochi.in [H-781447]


■ **Do you have a Plot in Hyderabad?** Design, Drawing & Build ur Dream House with our Exceptional & Professional Team. Call: 9985752406, http://www.yukthaa.com [HA-3228]

BEAUTY CARE



■ గోట్ మిల్క్, డి టాన్ సోప్, వైటనింగ్ సోప్, క్లానిక్ వైట్, ఫరెవర్ బ్యూటీ క్రీం, వాటర్ హెయిర్ ఆయిల్, స్త్రీల ఛాతీఫిట్ ఆయిల్స్ కొరకు సంప్ర: 6281503527 [H-781518]

BUSINESS SERVICE



■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును **Ph: 9100329739** [H-797551]

BUSINESS OFFER

■ బ్రాయిలర్ కోళ్ళు & నాటు కోళ్ళ పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9441015276 [HA-13613]

■ డిగ్రీలు, అనుభవంతో పనిలేదు స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్ గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్ : 9989747897 [H-189213]

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్ పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. ఫోన్ : 9491993545 [H-781516]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. దేవి గోల్డ్. ఫోన్: 7569849427 [H-189254]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

■ **GET Monthly Fixed Income** మీ అకౌంట్‌లో పెట్టుబడి పెట్టుకొని ప్రతి నెలా క్యాష్ 5 Digits సంపాదించుకునే అద్భుత అవకాశం More Details Contact: 7337416456 [H-189210]

FOR SALE

■ **Kitchen Equipments Clearance Sale Rice Boilers, Working Tables Stoves and SS Rack etc., Contact: 9581386789** [H-796912]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11271]

INVESTMENTS

■ **Buy Commercial Property @ 36L & Get Life Time Monthly 42K with 5% Increase in Every 5Yrs. Ph: 7799195959.** [H-189214]

MACHINERY FOR SALE

■ **USED** రెడీమేడ్ చపాతి & పూరి తయారుచేయు మెషినరీ (UNIT) అమ్మకమునకు కలదు హైదరాబాద్. ఫోన్ : 7396798623, 9948004224 [H-793447]

HOME NEEDS



INTERIORS

■ **Experience Modern, Comfortable,** Stylish Interiors For your Villa / Flat, with ontime Delivery and impeccable Finishing. Contact: 9392654401 [H-780928]

DTCP & RERA APPROVED
PLOTS IN ARUNACHALA TEMPLE TOWN
Plots from 100 - 300 Sq yards
Just 20 minutes from Arunachaleswar Temple, Tiruvannamalai, Tamil Nadu
ATTRACTIVE OFFERS FOR EARLY BOOKINGS
for Details contact :
97015 84440

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, Donthula Shobha Rani D/o. Madishetti** Veeramallaiah R/o. H.No. 54-55, Sri Sai Bhavan, S7, Rd. No. 3, Bapunagar, Chintal, Hyd, T.S. Changed my name as Donthula Shoba Rani D/o. Madishetti Veeranna. [H-781241]

■ **I, Diddi Bhavani R/o. H.No. 12-1-331/A/10/A, Asif Nagar, Dattetreya Nagar Colony, Hyd TS Changed my Name as Diddi Madhavi.** [H-780717]

■ **I, FREENA ANTO KAITHARATH, D/o.** ANTO ANTONY KAITHARATH, R/O: H.NO:18-461/1/2, Mallkarjun Nagar, Malkajgiri, Medchal, TS-47, Passport Bearing No. X8386378 my mother has been mentioned as BEEENA DAVID THAKOLKARAN (Before marriage) but my mother's Passport it has been mentioned as BEENA ANTO KAITHARATH (After marriage). my mother's Name Changed From BEEENA DAVID THAKOLKARAN to BEENA ANTO KAITHARATH for All Future Purposes [HA-780891]

■ **I, Nomula Varshini (**Existing name of wife as per change in official record/ service document) wife of 2621756X Rank Sep Name Keshamoni Ramesh (name of the husband) resident of Penimilla Village, Penimilla Post Office. Uppununthala - Police Station, Uppununthala - Tehsil, Mahabubnagar Dist, Telangana State, Pin - 509 375 (address) have changed my name from Nomula Varshini (existing name of wife as per change in official record) to Keshamoni Varshini vide affidavit dated 14 Jun 2023 (proposed/ adopted new name) [H-780832]

LOST

■ **I, Sikander S/o. Sridhar H.No. 3-67/3/376 Sher Lingampally Hyderabad R R Dist. I Lost my Original Sale Deed Document No. 13091/1985, Admeasuring 333 Sq. Yrds 168 Survey No. Situated at Nandigama Village, Patancheru Mandal, Medak District. While taking Xerox Balaji Xerox Centre Chandanagar if any find call: 6300779129.** [H-788773]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోమ్‌కేర్ సర్వీసెస్, 24గం॥ వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను, ఇంటి/వంట పనికి కేర్‌టేకర్స్ మీఇంటికి పంపబడును. ఫోన్ : 8374551099, 8977641099 [H-781238]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-781644]

■ శ్రీహర్ష ఓల్డేజ్‌హోమ్, YSR సర్కిల్, IRR, విజయవాడ, మీపెద్దలను ప్రేమాభిమానాలతో చూసుకొనుటకు మా హోమ్‌లో చేర్పించండి, మీరు నిశ్చింతగా ఉండండి. Ph: 7093911010/ 9573000987/ 8897730222 [H-780886]

YOGA TRAINING

■ **Himalaya Power Yoga. Hyd;** U.S.A. Free online yoga. Mor: 4.30 to 8.30., A.Noon : 10 to 12, Evening : 3.30 to 8.30 : ✆ 94411 19909 [B-1322]

TOURS & TRAVELS



■ అమర్‌నాథ్ యాత్ర తేది 18 జూలై 13 రోజులు, 21 యాత్రలు, భోజనం, వసతి కొన్ని సీట్లు మాత్రమే ఉన్నాయి. 35,000 3rd AC రైల్, ఫోన్ : 8309068853 [H-780932]

■ 29/7 రామేశ్వరం, శ్రీరంగం, అరుణాచలం, 22 యా॥ 10రో॥, 19/8 కర్ణాటక యాత్ర, 7 రో॥, 9/10 కాశీలో 9రా॥ 13 రో॥, 15/11/28 ఆష్టజ్యోతిర్లింగాలు, పంచ ద్వారకలు, 17రో॥, సంప్ర. భాస్కర రావు. ఫోన్ : 9848486847. [H-781645]

■ పూరి జగన్నాథ్, గిరిజాదేవి శక్తిపీఠం, కోణార్క్, భువనేశ్వర్, అన్నవరం, తలుపులమ్మలోవ, సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖ లింగం, పిఠాపురం, ద్రాక్షారామం, ద్వారకా తిరుమల దర్శనములతో 5 రోజులు ఏసీ బస్సుయాత్ర జూలై 4న లక్ష్మీటూర్స్. ఫోన్: 9866246466. [HA-14699]

■ గోవా, కర్ణాటక, గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి+ 20 క్షేత్రాలు 10రోజులు జూలై 13న, షిర్డీ+ మహారాష్ట్ర 5జ్యోతిర్లింగాలు 8రోజులు జూలై 25న, రామేశ్వరం, అరుణాచలగిరి ప్రదక్షిణ+ 30 క్షేత్రాలు 10 రోజులు ఆగస్టు 6న లక్ష్మీటూర్స్ ఫోన్: 9866246466. [HA-14683]

■ కాశీ, బద్రీనాథ్, నేపాల్, కేదార్‌నాథ్, హరిద్వార్, అయోధ్య మొదలగు టికెట్ వెల 25,000/- రోజులు 15, పొట్టి శ్రీరాములు సెంటర్ సూర్యాపేట విమానం. 26,500. ఫోన్: 9848782131 [H-780921]

■ **August 2 Amarnath 10 Days 12 Places Aug** 27 Nepal Sept.3 Chardaam 15 Days 12 Places Sept.25 Rameshwaram 10 Days 12Places Food+ Accom. Maatours. 9493652100, 6300577431. [H-189259]

Urgently Required
Delivery Boys/ Bikers in Hyderabad
Full / Part Time
Salary : Upto 25,000/- to 35,000/-
040-45206109



■ మహిళలు కావలెను: మీ పరిసర ప్రాంతాలలో మేము పెట్టబోయే 3 నెలల ఫ్రీ, వృత్తి, విద్యా కోర్సులలో Join అవుటకు మహిళలు కా॥ ట్రైనింగ్ తర్వాత స్టైఫండ్ + సర్టిఫికెట్+జీవనోపాధి. 938146 5517, 9000784818 [H-189354]

■ వృద్ధాశ్రమంలో రెసి॥ కంప్యూటర్, ఫీల్డ్ వర్క్, MSW for Palletive Care Under CSR ప్రాజెక్ట్ (జంటలు, ఒంటరి మహిళలు), గ్రౌండ్ వర్కర్లు, కిచెన్ పనికోసం ఆసక్తి, అనుభవం, ఉచిత భోజనం వసతి. సంప్ర: 9700006699, 9949520296, 7981467036. [H-781643]

■ ఇంట్లో కూర్చుని టెలికాలర్స్, యాంకర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, రిపోర్టర్లు, డ్రైవర్లు, వర్కర్లు, మేస్త్రీలు హెల్పర్లు మా॥ వైజర్స్, ఆయాలు. Q: 10, డిగ్రీ, ITI, PG, జీ. 10-20K,+ ఫ్రీ హాస్టల్. ఫోన్ : 9505261777 ఉప్పల్. [H-189211]

■ 40-60Y వారికి మాత్రమే R/E రంగంలో ప్రథమ స్థానంలో గల సంస్థలో భాగస్వాములు కండి నెల. 1-2 Laks, సంపాదించుకొండి. G.V. Reddy. ఫోన్ : 9491337309, 9618081560 [H-189209]

■ వంటవారు కావలెను: హైదరాబాద్ ఇంటి నందు రోజు వారి సాధారణ శాకాహార/ మాంసాహార వంట శుభ్రత తో వంటగది పూర్తి బాధ్యత వహించగలిగిన ఏ బాదరబందీ లేని ఆడ, మగ కావలెను, వయస్సు 25-40సం॥ జీతం: 30,000/-, ఇతర సౌకర్యాలు పొందవచ్చు - (షరతులు వర్తిస్తాయి). సంప్ర: 8985678833. [H-781521]

■ డ్రైవర్ కావలెను: జూబ్లీహిల్స్ ఇంటి నందు పనిచేయుటకు అనుభవం గల బ్యాచిలర్ డ్రైవర్ కావలెను. జీతం: 18-20 వేలు భోజనం వసతి ఇవ్వబడును ఇతర సౌకర్యాలు పొందవచ్చు - (షరతులు వర్తిస్తాయి). సంప్ర: 8985678833. [H-781520]

■ వినయ్ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో టెలికాలర్స్-5 (F) జీ: 25వేలు, మార్కెటింగ్ మేనేజర్ (10) జీ: 50వేలు, (టార్గెట్ నెలకు 2 ప్లాట్స్ బుకింగ్) Hyd. ఫోన్ : 9182594903 [H-781515]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11272]

■ బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు. 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డ్రైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K 6309807798, 9121099519 [H-788712]

■ ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీకి అనుభవం గల లేక ట్రైనీ టూరింగ్ చేయగల ఇంగ్లీషు, హిందీ వచ్చిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సొంత టూ వీలర్ ఉన్న Male కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 9515906315 [H-780716]

■ **Johnson n Johnson** లిఫ్ట్ కంపెనీ కు లేడీ రిసెప్షనిస్ట్/ Male ఎగ్జిక్యూటివ్స్ కా॥ మంచి జీతం. Q: డిగ్రీ, MS Office, కంప్యూటర్ నాలెడ్జ్, Off: మేడిపల్లి, చెంగిచెర్ల X రోడ్. ఫోన్: 9848835444, 9951334461 [H-788812]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీ:12వేల వరకు ఫ్రీ వసతి+భోజనం, వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, బేగంపేట్, ఫోన్: 9247192984. [H-189302]

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచం మీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780918]

■ శతాబ్ది ఆర్గానిక్ లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 16000/- నుండి 25000/-+ఇన్సెంటివ్స్ 2వీలర్ మస్ట్, వ॥35 సం॥ లోపు, ఇంటర్వ్యూ కొరకు సంప్ర: 9966189898 [H-788811]

■ **BSNL SIMS** అమ్ముటకు ఏజెంట్స్ కావలెను మంచి జీతం, కమీషన్ +Inc, ECIL, మల్కాజ్‌గిరి, నాగారం, చర్లపల్లి, కాప్రా, సైనిక్‌పురి వారికి ప్రాధాన్యత ఫోన్: 9491309136/9110563631. [H-781342]

■ అమీర్‌పేట్ లేడీస్ హాస్టల్ లో పనిచేయుటకు, ఇంటర్ లేదా డిగ్రీ చదివిన లేడీ వార్డెన్ కావలెను. సంప్ర: 9985163370 [H-780827]

■ టిఫిన్ సెంటర్‌లో క్యాషియర్, స్టాల్‌బాయ్స్, హా॥కీ॥ స్టాఫ్ కావలెను. ఇక్కడే వుండి చేసుకునే వారికి జీతం + భోజనవసతి కలదు. 9652134626/ 9666934949 [H-781517]

■ "జాబ్ గ్యారెంటీ" మహిళలు "డైరెక్ట్‌జాబ్" మా కంపెనీ కొరకు (49) మహిళలు, (39) పురుషులు వెంటనే కావలెను. ఫ్రీ రూం+భోజనం+జీతం: 16-30 వేల వరకు (ఏజెంట్‌కి 1 మనిషికి 6 వేలు కమిషన్) 9966310431/ 7799087387 [H-788909]

■ మా ఫుడ్ ప్రొడక్ట్ గురించి అన్ని షాప్స్‌కి వెళ్లి సేల్స్ చేయుటకు లేడీస్ & జెంట్స్ వెంటనే కావలెను. మంచి జీతం ఉంటుంది. 8019106299, 9573001542 [H-781391]

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-781641]

■ వార్డెన్, వంట మాస్టర్ కావలెను: కొంపల్లిలో గల బాయ్స్ హాస్టల్‌లో పనిచేయుటకు వార్డెన్ & మగ వంట మాస్టర్ కావలెను. జీతం+ భోజనం+వసతి. ఫోన్: 8125149083 [H-781510]

■ దిల్‌షుక్‌నగర్ పరిసరాల లో నివసించు కార్పెంటర్స్, (మాడ్యులర్) అల్యూమినియం ఫ్యాబ్రికేటర్స్, ఎలక్ట్రీషియన్స్, పెయిం టర్లు, టైల్స్‌లేయర్లు, హెల్పర్లు కావలెను. ఫోన్ : 9000779933 [HA-2761]

■ జెంట్స్ టైలర్ షాపులో పార్ట్‌టైం/ఫుల్‌టైం పనిచేయుటకు, కట్టింగ్ మాస్టర్ మరియు హెల్పర్స్ కావలెను. సిఖ్‌విలేజ్, సికింద్రాబాద్. సంప్ర:9949891292, 7995611292. [H-793446]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788702]

■ అనుభవంగల లేడీ డాక్టర్ MBBS, గైనకాలజిస్ట్ & ఫీమేల్ ల్యాబ్ టెక్నిషియన్స్ కావలెను. సంప్ర. డాక్టర్స్ డైగ్నోస్టిక్ సెంటర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి. Hyd. ఫోన్: 7893812348 [H-797548]

■ Hydలో 24 గం॥ ఇంట్లోనే ఉంటూ వంట, ఇంటిపని, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు స్త్రీలు కావలెను. వ॥ 18 to 45. జీతం : 15000-25000, భోజన వసతి ఫ్రీ ✆ 73864 44217, 96661 28467 [B-786379]

■ **Wanted Lady Telecaller Ph: 9395559626, 9652334426** [HA-94058]

■ **Wanted Bus Drivers for our Schools at Boduppal. Ph: 9000090946, 9996990969.** [H-781392]

■ **Wanted Tellecallers and Marketing** executives Female (Two Wheeler Must) attractive Salary. Kshetra Academy. Contact: 7997516969. [HA-10943]

■ **Wanted Female for System Admin** (MS Office) Salary: Up to 15k. Female Accountant (Tally ERP) Salary: up to 20K Exp. 3years for Both @ Mallapur (Nacharam) Ph: 9347454607, 9346929037. [HA-13608]

■ **Wanted M/F assistants & helpers for** Christian Mission (Church School & Charity) Free Food, Stay & Salary. Peace Mission, Malkajgiri. Ph: 9440965161 (W) [H-781344]

■ **Wanted Female Telecallers Experience & Freshers Goutham Nagar Malkajgiri, Hyderabad. Ph: 9849256990** [HA-5549]

■ **Wanted Female Telecallers Qly:** Any Degree GVR Educational Academy Chaitanyapuri Dilsuknagar. Ph: 9666072099, 9963823519. [H-189353]

■ **Wanted Security Guards Salary: 17,000+ESI+EPF, 12Hrs at Kukatpally, Nizampet, Miyapur, Ph: 9848523236, 9666266277.** [HA-11246]

■ **Wanted Collection Field Exe. Telecallers Male & Female All Areas Req. Personal Loans Credit Cards Recovery Experience Must, Salary+ Commissions 18+ Plus ESI+ PF Available Contact:8328698732, 8247015273** [H-189207]

FACULTY TEACHERS

■ **Wanted Teachers "Maths (I-V)"** &"Eng. Phy Sci (VI-X)" at Krishnaveni Talent School "Musheerabad" Contact: 9640800563 [H-780718]

■ **Exp. Lady Teachers for English & Social Golden Flower High School, Noor Khan Bazaar. Ph: 9515743694, 8367483235** [HA-94057]

■ **Wanted English, Social Studies,** Science, Maths, Hindi, Computer, Drawing, Singing Teachers for Primary and High School, Inerviews on monday between 10am to 3pm. St. Philips High School beside Bharatiya Vidya Bhavan, King Koti to Gunfoundry Road. Ph: 9908490208, 9160040044. [HA-11270]

■ **Wanted Teachers for all** Subjects CVP High School Kakaguda, Karkhana, Secunderabad - 15. WhatsApp 9618927650 [H-788770]

■ **Wanted Lady Teachers to Teach Telugu,** Social for VI to X E/M and Maths, EVS for I to V E/M and M/F PET at Nearby Hayathanagar, Ph: 9100921491, 8125533227, 8688894468 [H-780830]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

3న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీటీడీ ప్రతినిధులు

బంజారాహిల్స్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఈసారి వైభవంగా నిర్వహించనున్నారు. ఈమేరకు ఈ నెల 3న ఉదయం 10 గంటల నుంచి వివిధ ఆలయాల్లో వ్రతాలు నిర్వహిస్తున్నామని సహాయ కార్య నిర్వాహణ అధికారి చతుర్వేదుల సత్యనారాయణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్ వెల్లడించారు. ఈ వ్రతాలు కొత్తపేట నాగేశ్వరరావు నగర్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవస్థానంలో, మేడ్చల్ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం, కురుమిద్దలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో, కందనెల్లిలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భక్తులలో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన, భారతీయ సంప్రదాయాలను, ఆచారాలను పెంచడం కోసం టీటీడీ ఈ వేడుకలను నిర్వహిస్తుందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

ఉపా చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలి

● పౌరహక్కుల నేత హరగోపాల్

లక్డీకాపూల్: రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన 'ఉపా' వంటి అక్రమ నిర్బంధ కేసులన్నీ ఎత్తివేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్బంధ వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో ఉపా చట్టంపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ స్థాయిలో అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, పార్టీలు 'ఉపా' వ్యతిరేక ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రజల నుంచి ప్రతిఘటన లేకుండా..చట్టబద్ధ పాలన సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పౌర సమాజం స్పందించకపోతే పరిణామాలు తీవ్రతరం దాల్చునున్నాయన్నారు. కొత్తగా 152 మందిపై నమోదు చేసిన తడ్వాయి ఉపా కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ఐజేయూ నాయకులు కె. శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావు(సిపిఐ), డి.జి. నర్సింగరావు(సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు రూ.65 లక్షల జరిమానా

సాక్షి, సిటీబ్యూరో: సైబర్ భద్రతలు, నిబంధనలు పాటించని కారణంగా ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రూ.65 లక్షలు జరిమానా విధించింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం అందించిన నివేదిక ఆధారంగా ఆర్‌బీఐ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతేడాది జనవరి 24న ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిస్టమ్‌ను హ్యాకింగ్ చేసి రూ.12.48 కోట్లు అక్రమంగా స్వాహా చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు.. నైజీరియన్‌తో పాటు పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఆర్‌బీఐ నిర్దేశించిన యాంటీ ఫిషింగ్ అప్లికేషన్, రియల్ టైమ్ థ్రెట్ డిఫెన్స్, హ్యాకర్ల చొరబాటు గుర్తింపు, నివారణ వంటి సైబర్ భద్రతా చర్యలు తీసుకోవటంలో బ్యాంకు నిర్లక్ష్యం వహించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. దీనిపై సీపీ సీవీ ఆనంద్ ఆర్‌బీఐ గవర్నర్‌కు నివేదించారు. క్లిష్టమైన లోపాల కారణంగా బ్యాంకు లైసెన్స్‌నే నిలిపివేయాలని సూచించారు. ఈమేరకు ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుపై ఆర్‌బీఐ రూ.65 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది.

VANAMAHOTSAVA VAROTSAVALU (JULY 1 to JULY 7)
VIVEKANANDA DEGREE& PG COLLEGE
(Affiliated to Osmania University) UG DOST College Code:11250, PG College Code:1250 Co-Education
Opp. BJP Office, Kukatpally Bus Stop, KU KATPALLY, Hyd-72.
Ph: 93940 68321, 7843202977, 040-40116098
ADMISSIONS ARE IN PROGRESS
B.Sc M.C.Cs | M.PCs M.S.Cs | M.S.Data Science Mb.CBt | Bc.C.Bt
B.Com General Business Analytics Comp. Appl
BA History Economics Political Science
BBA Bachelor of Business Administration Retail Management
BCA Bachelor of Computer Applications
M.Sc Computer Science
M.Com

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids
At: Hyderabad

O. A. No. 4 of 2023

Between:Canara Bank ....Applicants
Versus
M/s. Ahmed Traders & Others ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. M/s. Ahmed Traders, Registered Office at 2-120, Shobana Colony, Balanagar, Hyderabad,Telangana-500047. Represented by proprietor Mr. Mohd. Khaizar Ahmed. ... Defendant No.1

2. Mr. Mohd. Khaizar Ahmed, S/o. Mohd Maqbool Ahmed, Aged about 27 Years, Occ: Business, R/o.H.No. 8-14-113/3, Ansari Road, Mustafa Nagar, Beside Milan Function Hall, Shivarampalli, Telangana-500052. ..Defendant No.2

Please take the summons in the above O.A.No. 4/2023 filed by the Applicant for Recovery of money of Rs.24,36,196.76/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Sakshi" Telugu Daily News Paper and posted the matter to 03.08.2023.

In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course or the business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be available to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.

You are hereby required to show cause on 03.08.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, I st Floor,Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and the seal of this tribunal on this day 30th June 2023

(By Order of the Tribunal)
DEBTS RECOVERY TRIBUNAL - II

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids
At: Hyderabad

O. A. No. 17 of 2023

Between:Canara Bank ....Applicants
Versus
M/s. ASAD Corporation & Others ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. M/s. Asad Corporation, Registered Office at 1-116 Fathe Nagar, Balanagar Mandal, Medchal,Malkajgiri Circle 34, Hyderabad,Telangana -500047. Represented by proprietor Mr. Mohammed Asad Khan. ... Defendant No.1

2. Mr. Mohammed Asad Khan, S/o. Mohammed Imthiyaz Khan, Aged about 25 Years, Om Business, R/o. H.No.3-11, Sy. No.433,Shahabad, Telangana -509217 ... Defendant No.2

Please take the summons in the above O.A.No. 17/2023 filed by the Applicant for Recovery of money of Rs.24,22,763.57/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Sakshi" Telugu Daily News Paper and posted the matter to 03.08.2023.

In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course or the business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be available to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.

You are hereby required to show cause on 03.08.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, I st Floor,Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and the seal of this tribunal on this day 30th June 2023

(By Order of the Tribunal)
DEBTS RECOVERY TRIBUNAL - II

క్లుప్తంగా...

నేడు ఉచిత వైద్య శిబిరం

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం 5లోని దేవరకొండ బస్తీ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. బియాండ్ లైఫ్ ఫౌండేషన్, మెడికవర్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, విన్ విజన్ కంటి ఆస్పత్రి, మాక్స్‌విజన్, మెడికవర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు పాల్గొని ఈఎన్‌టీ, న్యూట్రిషన్, డెంటల్, షుగర్, బీపీ, బీఎంఐ, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని నిర్వాహకులు ఇరిగి నర్సింగ రావు తెలిపారు. జనరల్ ఫిజీషియన్లు, కార్డియాలజిస్టులు, కంటి వైద్యులు శిబిరంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఖైరతాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల పర్యటన



ఖైరతాబాద్: బూత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి ఖైరతాబాద్ డివిజన్‌లో పర్యటించారు. 58వ బూత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



సాక్షి, సిటీ బ్యూరో: హోటల్ తాజ్ డెక్కన్ వేదికగా 3 రోజుల పాటు కొనసాగే 'లేబుల్ లవ్ 6 లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్' ప్రారంభమైంది. శనివారం ఈ ప్రదర్శనను డైరెక్టర్ షినాథ ప్రారంభించారు.

రేపటి నుంచి కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

ఖైరతాబాద్: గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగరి రాజ్‌కుమార్ తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, సీ లాంగ్వేజ్, ఎంఎస్ ఎక్సల్ కోర్సుల్లో బ్యాచ్‌ల వారీగా శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. వివరాలకు ఫోన్: 98666 61588లో సంప్రదించవచ్చని తెలిపారు.

మతం మత్తులో దేశం: పరకాల

లక్డీకాపూల్: దేశం మతం మత్తులో జోగుతోందని.. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే భావజాలం పెరిగిపోతోందని రాజకీయ, ఆర్థిక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (మెఫీ) సంస్థ «సంక్షోభంలో మన గణతంత్రం–విశ్లేషణ» అనే అంశంపై సదస్సు నిర్వహించింది. మెఫీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ... కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ముస్లిం మంత్రి.. ఉత్తర ప్రదేశ్‌లో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే లేరని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించిన దాఖలు లేవన్నారు. మతతత్వశక్తులకు అడ్డుగా నిలబడే శక్తి రావాలని పరకాల అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్‌అలీ, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.రాజేష్, హెచ్‌యూజే అధ్యక్షుడు శిగా శంకర్‌గౌడ్, పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



సనత్‌నగర్: టమాటా రూ.91, నల్లవంకాయ 35, పొడుగు వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 105, బజ్జీమిర్చి 73, క్యాప్సికమ్ 68, పచ్చకాకర 45, పందిరి బీర 35, క్యాబేజీ 18, క్యారెట్ 45, దొండ 28, గుండు బీన్స్ 105, గింజ చిక్కుడు 75, గోకరకాయ 35, కీర 35, దోసకాయ 21, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 19, ఆలుగడ్డ 21, చామగడ్డ 35, మొరంగడ్డ 23, కందగడ్డ 23, సొరకాయ 15, పొట్లకాయ 23, అరటికాయ 11, మునగకాయ 3–4, ముల్లంగి 4–6. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

సర్కారు బడికి 'స్వచ్ఛంద' సొబగులు



రౌండ్‌టేబుల్ ఉన్నత పాఠశాలలో పూజలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రతినిధులు

- ఫిలింనగర్ రౌండ్‌టేబుల్ స్కూల్‌కు సరికొత్త హంగులు
- రూ. కోటి వ్యయంతో అదనపు గదుల నిర్మాణం
- తరగతుల షిఫ్ట్ విధానానికి స్వస్తి
- రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ శాఖ సేవానిరతి



ఫిలింనగర్ స్కూల్‌లో రోటరీ నిర్మించిన వేదిక

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఇందు కోసం రూ. కోటి ఖర్చు చేయనున్నది. ఎనిమిది తరగతి గదులను అదనంగా నిర్మించి ఇవ్వనున్నారు.

- ఈ అదనపు గదుల నిర్మాణానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నుంచి పరిపాలనా అనుమతులు కూడా వచ్చాయి. ఈ నిర్మాణ పనుల కోసం రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ జ్యోతిరెడ్డి, లక్ష్మీరెడ్డి, మీరా తదితరులు ఇటీవలే పూజా కార్యక్రమం కూడా నిర్వహించారు.
- త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ సంస్థ గత పది సంవత్సరాల నుంచి ఈ పాఠశాలను దత్తతకు తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను పెద్ద సంఖ్యలో ఆకర్షితులను చేసింది.

సంస్థ ఆధ్వర్యంలో పనులు...

- రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఈ పాఠశాలల పరిసరాలలో పోలియో నిర్మూలనకు అవగాహన కలిగించడమే కాకుండా పోలియో చుక్కల పంపిణీని చేపట్టింది. విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టింది. నీటి సంపులను నిర్మించింది. విద్యార్థుల మధ్యాహ్న భోజనం షెడ్ నిర్మాణం చేపట్టింది. సమావేశ వేదిక నిర్మాణంతో పాటు లక్షలాది రూపాయలు వెచ్చింది సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది. టీచర్లకు ఆధునిక హంగులతో టాయిలెట్లను నిర్మించింది.

> సర్కారు బడుల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నాయి. రోజు రోజుకూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతోంది. అందుకు అనుగుణంగా మౌలిక సౌకర్యాలు కల్పించే విషయంలో ప్రభుత్వం చేతులెత్తేస్తుండగా మేమున్నామంటూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి.

- ఉపాధ్యాయులకు ఆధునిక శిక్షణ కూడా నిర్వహించడమే కాకుండా కరోనా ముందు వరకు విద్యా వలంటీర్లకు వేతనాలు కూడా అందజేసింది.
- ప్రస్తుతం ఆయాలకు వేతనాలు ఇస్తున్నారు.
- డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. స్కూల్ కాపలాదారునికి గదిని నిర్మించి ఇచ్చారు. తాజాగా కోటి రూపాయల వ్యయంతో ఎనిమిది తరగతి గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.
- తగినన్ని తరగతి గదులు లేకపోవడంతో ఫిలింనగర్ రౌండ్ టేబుల్ స్కూల్ ప్రస్తుతం షిఫ్ట్ విధానంతో కొనసాగుతోంది. ఉదయం ప్రాథమిక పాఠశాల, మధ్యాహ్నం నుంచి ఉన్నత పాఠశాల నడుస్తుంది.
- ఇప్పుడు నిర్మించబోయే తరగతి గదులతో ఈ షిఫ్ట్ విధానానికి స్వస్తి పలకనున్నారు.
- ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల కొనసాగింపుతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- కొత్తగా నిర్మించబోయే తరగతి గదులతో ఈ స్కూల్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యా శాఖ అధికారులు ఈ సంస్థ నిర్ణయాన్ని స్వాగతించడమే కాకుండా వారిని ప్రత్యేకంగా అభినందించారు.
- సర్కార్ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని జిల్లా పాలనాధికారి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఆ దిశగా వసతుల కల్పనకు వివిధ స్వచ్ఛంద సంస్థలు కదులుతున్నాయి.

సీఎం కేసీఆర్ హామీల అమలుకు ఎమ్మార్పీఎస్ ఆందోళన

నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

వెంగళరావునగర్: ఎనిమిదేళ్ల క్రితం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ధ్వజమెత్తారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో ఉన్న మహిళా శిశుసంక్షేమశాఖ కార్యాలయం వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో శనివారం ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న మధురానగర్ పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని ఎమ్మార్పీఎస్ నాయకులను బలవంతంగా పోలీసు వ్యానులో ఎక్కించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అనాథ పిల్లలకు నేనే తండ్రినవుతానంటూ నాడు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని అయితే నేటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. అనాథ పిల్లల సమస్యలు లెక్కకు మించి ఉన్నాయని, ఎవరికీ చెప్పుకోలేక పిల్లలు విలవిలలాడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఏహెచ్‌పీపీ నాయకులు బి.అనాథ వెంకటయ్య, రాజు మాదిగ, ఎం.రామకృష్ణ మాదిగ, పల్లె నర్సింగరావు మాదిగ, భవానీరాజు మాదిగ, రాజశేఖర్ మాదిగ, రాజు మాదిగ తదితరులను మధురానగర్ పోలీసులు అరెస్టు చేసి పంజగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తల్లి, కుమారుడి అదృశ్యం



అదృశ్యమైన తల్లి, కుమారుడు

వెంగళరావునగర్: బ్యాంకులో పని చూసుకుని వచ్చేలోపు భార్య, రెండేళ్ల కుమారుడు కనిపించలేదంటూ ఓ వ్యక్తి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల సమాచారం మేరకు... జి.పరశురామ్ అనే వ్యక్తి ఆటో నడిపిస్తూ బోరబండలో నివాసం ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల అద్దె చెల్లించకపోవడంతో యజమానులు ఇంటిని ఖాళీ చేయించారు. దీంతో అమీర్‌పేట సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఉంటూ ఆటోకు వెళ్లి వచ్చేవాడు. సాయంత్రం భార్య దీపిక, కుమారుడు దీపక్‌లను ఆటోలోనే ఉండేవారు. ఈ క్రమంలో వారికి సమీర్, గణేష్ అనే ఇరువురు పరిచయం అయ్యారు. వారితో కలిసి మెలిసి ఉండేవారు. శుక్రవారం పరశురామ్ ఆటో కిస్తీ చెల్లించడానికి బ్యాంకుకు వెళ్లాడు. తిరిగి అమీర్‌పేటకు వచ్చేసరికి భార్య, పిల్లలు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకుండా పోయింది. దీంతో మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన భార్య అదృశ్యం వెనుక సమీర్, గణేష్‌ల ప్రమేయం ఉందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాసవి హాస్పిటల్‌లో డయాలసిస్ మిషన్ల ప్రారంభం



డయాలసిస్ మిషన్లను ప్రారంభిస్తున్న రమేష్ గిల్లి, రణ్‌వీర్

ఖైరతాబాద్: సేవాభావంతో పేదలకు డయాలసిస్ సేవలను అందించే నిమిత్తం వాసవి హాస్పిటల్‌కు డాక్టర్స్ డే సందర్భంగా వీర్ కెమిక్ ఆరోమేటిక్స్ సంస్థ డైరెక్టర్ పొద్దుటూరి రణ్‌వీర్ రూ. 32 లక్షల విలువైన 4 డయాలసిస్ మిషన్లను అందజేశారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా పద్మశ్రీ రమేష్ గిల్లి, రణ్‌వీర్ వాటిని ప్రారంభించారు. నిరుపేదలకు తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యసేవలను అందజేస్తున్న వాసవి హాస్పిటల్‌కు తన వంతుగా డయాలసిస్ మిషన్లను అందజేయడం సంతోషంగా ఉందని రణ్‌వీర్ తెలిపారు. ప్రాణదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో డయాలసిస్ రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, వాసవి హాస్పిటల్ చైర్మన్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, కోశాధికారి రఘునందన్, ఉప్పల శారద, వాసవి సేవాకేంద్రం అధ్యక్షుడు ఆలంపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి



దాడికి పాల్పడిన యువకులు

రహమత్‌నగర్: మద్యం మత్తులో ఉన్న యువకులు పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి చేయడంతో ఆగ్రహించిన స్థానికులు యువకులను చితక బాదిన సంఘటన రహమత్‌నగర్‌లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. రహమత్‌నగర్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న పోచయ్య సాయంత్రం గ్రంథాలయం పక్కక మూత్ర విసర్జన చేస్తున్న యువకులను వారించాడు. అప్పటికే మద్యం మత్తులో ముగ్గురు యువకులు పోచయ్యను దుర్భాషలాడుతూ ఆయనపై దాడి చేశారు. గమనించిన స్థానికులు ఆ యువకులను దేహశుద్ధి చేసి మధురానగర్ పోలీసులకు అప్పజెప్పారు.

నేరాలకు పాల్పడకున్నా రౌడీషీటా?

వెంటనే ఎత్తివేయాలని హైకోర్టు ఆదేశం

బంజారాహిల్స్: ఎలాంటి నేరాలకు పాల్పడకున్నా సుదీర్ఘకాలంగా ఓ వ్యక్తిపై ఉన్న రౌడీషీట్‌ను ఎత్తివేయాలని హైకోర్టు బంజారాహిల్స్ పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే... బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని సయ్యద్‌నగర్ ఫస్ట్‌లాన్సర్‌లో నివసించే సయ్యద్ హమీద్‌షా(45)పై బంజారాహిల్స్ పోలీసులు 2007లో రౌడీషీట్ తెరిచారు. అతడు రెండు నేరాల్లో నిందితుడిగా ఉన్నాడని, అతడి వల్ల సమాజంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని రౌడీషీట్ తెరిచారు. కొన్నాళ్ల తర్వాత హమీద్ షా మీద నమోదైన రెండు క్రిమినల్ కేసులను విచారించిన కోర్టులు అతడిని నిర్దోషిగా ప్రకటించారు. అయితే సుమారు పదేళ్లుగా తాను ఎలాంటి నేరాలకు పాల్పడడం లేదని, అయినా రౌడీషీట్ తొలగించకపోవడంతో పాటు వందల సార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రోజంతా కూర్చోబెడుతున్నారని, తనపై రౌడీషీట్‌ను తొలగించాలని ఎన్నిసార్లు పిటిషన్ పెట్టుకున్నా పోలీసులు పట్టించుకోవడం లేదంటూ ఇటీవల హమీద్ షా హైకోర్టును ఆశ్రయించాడు. ఈ మేరకు కేసును విచారించిన జస్టిస్ టి.వినోద్‌కుమార్ ఇరుపక్షాల వాదనలు విన్నారు. ఎలాంటి నేరాలకు పాల్పడని తనపై రౌడీషీట్ తొలగించాలని, డ్రైవర్‌గా పని చేస్తూ తాను జీవనం సాగిస్తున్నానని, రౌడీషీట్ వల్ల తాను అనేక రకాలైన వేధింపులకు, అవమానాలకు గురవుతున్నానని పిటిషనర్ వాదించారు. గతంలో రెండు కేసులు ఉన్నాయనే కారణంతో రౌడీషీట్‌ను కొనసాగించడం సరికాదని వెంటనే అతడిపై ఉన్న రౌడీషీట్‌ను ఎత్తివేయాలని జస్టిస్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఒకవేళ పిటిషనర్ భవిష్యత్‌లో ఏవైనా నేరాలకు పాల్పడితే కొత్తగా రౌడీషీట్ వేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొంది. కోర్టు ఆదేశాలంతో సుదీర్ఘకాలంగా హమీద్‌షా మీద ఉన్న రౌడీషీట్‌ను తొలగించే దిశగా బంజారాహిల్స్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

ఉత్సాహంగా అవార్డుల ప్రదానం

సనత్‌నగర్: బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ఆరో తరగతి నుంచి 11వ తరగతి వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలతో పాటు పుస్తక బహుమతులను అందజేశారు. పాఠశాల విద్యార్థి సార్థక్ లంబా రాష్ట్ర టాపర్‌గా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో మూడో ర్యాంక్‌ను సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్కండ్‌బాలి హాజరై విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టుదల, నిబద్ధత, అంకితభావానికి నిదర్శనంగా ఈ అవార్డులు నిలుస్తాయన్నారు.

చెవి, ముక్కు, గొంతు సమస్యలపై అవగాహన

సనత్‌నగర్: అల్లావుద్దీన్ కోఠి బస్తీ కమ్యూనిటీ హాల్‌లో గౌడ ఈఎన్‌టీ ఆస్పత్రి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలపై శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ గౌడ రమేష్, డాక్టర్ నందిని బృందం వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. అలాగే అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి ప్రతినిధులు ప్రకాష్‌రావు, శ్రీధర్, శివ, శోభన్‌లతో పాటు బస్తీ అధ్యక్షులు కరీం లాల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

విద్యాశాఖ మంత్రి సబితకు ఆప్ నేతల వినతి



మంత్రి సబితకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆప్ నేతలు

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు వినతి పత్రం సమర్పించారు. శనివారం శ్రీనగర్‌కాలనీలోని మంత్రి నివాసంలో ఆమెను కలిసిన పార్టీ నేతలు మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వరంగ విద్యాసంస్థలలో సదుపాయాలను కల్పించేందుకు ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ సరిపోదన్నారు. అదే విధంగా బాసర ట్రిపుల్ ఐఐటీతో పాటు రాజీవ్‌గాంధీ యూనివర్సిటీఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌లో ఇటీవల వివిధ కారణాలతో 5మంది విద్యార్థులు మృతి చెందడం ఆందోళన కలిగిస్తుందన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ట్రిపుల్ ఐటీలోని సమస్యలపై ఇప్పటికే విచారణ జరిపిస్తున్నామని, మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బడ్జెట్‌కేటాయింపుల విషయంలో కూడా తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ విషయాన్ని గురించి ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, డాక్టర్ హరిచరణ్, బొర్రా రాములు గౌడ్, మాజిద్, డాక్టర్ పుట్టా పాండురంగయ్య, తేజ ప్రవీణ్, రాకేష్ సింగ్, రుద్రాక్ష మల్లేష్, మాలోత్ సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భవనంలోకి అక్రమంగా చొరబడిన వారిపై కేసు నమోదు

వెంగళరావునగర్: నిర్మాణంలో ఉన్న భవనంలోకి అక్రమంగా చొరబడటమే కాకుండా సిబ్బందిని సైతం భయభ్రాంతాలకు గురిచేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మధురానగర్ పోలీసుల సమాచారం మేరకు... అమీర్‌పేట సమీపంలోని సర్వే నెంబర్ 10, 11లో ఉన్న 2917.22 చదరపు గజాల్లో శాంతి శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు ఎం.నర్సయ్య జీపీఏ హోల్డర్ నుంచి డెవలప్‌మెంట్ కోసం తీసుకున్నాడు. ఈ క్రమంలో ఆ ఖాళీస్థలంలో బిల్డింగ్ నిర్మిస్తున్నాడు. గత నెల 6న రాత్రి 9 గంటల సమయంలో మహ్మద్ జాఫర్ అలియాజ్ మహబూబ్ అనే వ్యక్తి అక్రమంగా జొరబడి కిటికీ అద్దాలు పగలకొట్టాడు. అక్కడే ఉన్న కన్‌స్ట్రక్షన్స్ సిబ్బంది అప్రమత్తమై అతనిని పట్టుకునే లోపుగానే పారిపోయాడు. మరోసారి ఈనెల 28వ తేదీనాడు జాఫర్ తన అనుచరులతో వచ్చి కుక్కల షడ్డును నిర్మిస్తుండగా హల్‌చల్ చేశాడు. నిర్మాణ సిబ్బంది, కాపలాదారులు అడ్డుకోగా వారిని కూడా దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో బిల్డర్ నర్సయ్య మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అడ్మిన్ ఎస్ఐ ఉదయ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యులకు సన్మానం



వైద్యులను సన్మానిస్తున్న బసవతారకం కేన్సర్ ఆస్పత్రి యాజమాన్యం

బంజారాహిల్స్: ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రిలో శనివారంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆస్పత్రిలో 20 ఏళ్లుగా పనిచేస్తున్న వైద్యులను ఘనంగా సత్కరించారు. సీనియర్ వైద్యులు డాక్టర్ కల్పనా రఘునాథ్, డాక్టర్ ఎ.కె.రాజు, డాక్టర్ జంగయ్య, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ కుసుమ కుమారిలను ఆస్పత్రి ట్రస్ట్‌బోర్డు సభ్యుడు జేఎస్ఆర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సీఈవో డాక్టర్ ఆర్.వి.ప్రభాకర్‌రావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్.రావు, డాక్టర్ ఫణి కోటేశ్వర్‌రావు, ఇతర వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత ప్రదర్శన

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకుడు వినోద్‌జైన్ తెలిపారు. ఆషాఢ మాసం స్పెషల్ ఆఫర్లతో వివిధ రకాల చేనేత వస్త్రాలు, కాటన్ చీరలు, ఫ్యాన్సీ చీరలు, డిజైనరీ డ్రెస్ మెటీరియల్, చుడీదార్‌లతో పాటు వివిధ రాష్ట్రాల్లో చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. రోజూ ఉదయం 10 నుంచి రాత్రి 9.30 గంటల వరకు కళాసిల్క్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు



బీజేపీ విస్తారక్ కమిటీ సభ్యులతో కలిసి పర్యటిస్తున్న బీజేపీ నేత బొల్లంపల్లి ఇంద్రసేన్‌రెడ్డి

బంజారాహిల్స్: కేరళ నుంచి వచ్చిన బీజేపీ విస్తారక్ కమిటీ సభ్యులతో బీజేపీ ఖైరతాబాద్ నియోజకవర్గం నేత బొల్లంపల్లి ఇంద్రసేన్ రెడ్డి శనివారం హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి బీజేపీ సిద్ధాంతాలను గురించి వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను, పథకాలను గురించి తెలియజేశారు. ఖైరతాబాద్‌లో బీజేపీ పరిస్థితి గురించి ఇంద్రసేన్‌రెడ్డి వివరించారు. పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

కరోనా సంక్షోభంలోనూ ఆర్థిక శక్తిగా భారత్

రాంగోపాల్‌పేట్: ప్రపంచం మొత్తం కరోనాతో ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టులాతుంటే మోదీ పాలనతో భారతదేశం ప్రపంచంలో ఐదో ఆర్థిక బలమైన శక్తిగా ఎదిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని సిక్‌వాలా సమాజ్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్, రాణిగంజ్ మెటల్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మోదీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ప్రశంసిస్తున్నారని గత పాలకుల హయాంలో దేశంలోని పలు నగరాల్లో ఉగ్రవాదుల దాడులు జరిగేవని కానీ నేడు వాటికి ఆస్కారం లేకుండా అణచివేశారని అన్నారు. రాష్ట్రంలో వారసత్వ, కుటుంబ పాలన సాగుతుందని దేశ వ్యాప్తంగా బీజేపీలో అలాంటి సంస్కృతికి తావులేదని అన్నారు.

హాస్టల్స్‌లో మత్తు పదార్థాల సరఫరాపై సర్వత్రా ఆందోళన

- నిర్వాహకులు తమ పద్ధతులు మార్చుకోవాలి
- లేకుంటే తగు చర్యలు తథ్యం
- మధురానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతల స్పష్టీకరణ



హాజరైన కాలనీ ప్రతినిధులు, హాస్టల్స్ నిర్వాహకులు

వెంగళరావునగర్: మధురానగర్‌కాలనీలోని కొన్ని హాస్టల్స్‌లో నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా అవుతున్నాయంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాస్టల్స్ నిర్వాహకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కాలనీ ప్రతినిధులు హాస్టల్స్ నిర్వాహకుల తీరుపై మండిపడ్డారు. కాలనీలో దాదాపు 43 హాస్టల్స్ ఉండగా వాటిలో 80 శాతం హాస్టల్స్ నిర్వాహకులు ఎలాంటి నియమ నిబంధనలను పాటించడం లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా మత్తు పదార్థాలు కూడా హాస్టల్స్‌లో నిల్వ ఉంచుతూ పోలీసులకు కూడా దొరికిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇష్టానుసారంగా వాహనాలు నిలుపుతూ అదేమని ప్రశ్నిస్తే దాడులకు కూడా పాల్పడుతున్నారన్నారు. సిగరెట్లు, మద్యం సేవిస్తూ పక్కనే ఉన్న రెసిడెన్షియల్స్‌లోకి వేస్తున్నారని అన్నారు. పదేళ్ల క్రితం ఎంతో ప్రశాంతంగా ఉండే కాలనీ ప్రస్తుం లవర్స్ పార్కులా, రెండోరకం పబ్బులా తయారైందని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్‌కు చెందిన బిల్డింగ్ యజమానులు కేవలం అద్దెలు మాత్రమే వసూలు చేసుకుంటూ విదేశాల్లో, వివిధ రాష్ట్రాల్లో ఉంటూ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం వల్లనే ఇక్కడ నిర్వాహకులు ఇష్టానుసారంగా నడుపుతున్నారని మధురానగర్‌కాలనీ అసోసియేషన్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే కాలనీ అసోసియేషన్ నేతలు స్పందించి నిర్వాహకులకు పటిష్ట సూచనలు చేసి అమలయ్యేలా చూడాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ... హాస్టల్స్‌లో పార్కింగ్‌లు లేవని, సిల్ట్ చాంబర్స్ ఏర్పాటు చేసుకోలేదని, మత్తు పదార్థాల విషయంపై ఇప్పటికే తమకు ఫిర్యాదులు అందాయని, ఇకనైనా నిర్వాహకులు పోలీసు, జీహెచ్ఎంసీ అధికారులు ఇచ్చిన నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో అసోసియేషన్ తరఫున చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అసోసియేషన్ నేతలు, కాలనీనేతలు రవికుమార్, రాజన్‌బాబు, ఉప్పలయ్య, రాజేంద్రప్రసాద్, సుధాకర్, సుగుణ, పి.ఎస్.రెడ్డి, హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, లక్కీ శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, కిశోర్, రామిరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా...


శనివారం షిరిడీ సాయిబాబాను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ దంపతులు. చిత్రంలో దేవస్థానం సీఈవో శివశంకర్

పెచ్చులూడిన శ్లాబ్.. విద్యార్థులకు తప్పిన ముప్పు

రఘునాథపల్లి: జనగామ జిల్లా నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెను ముప్పు తప్పింది. శనివారం నాలుగో పీరియడ్ టైమ్‌లో ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి క్లాస్ తీసుకోవడానికి తరగతి గదిలోకి వచ్చారు. ఆ సమయంలో శ్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. అవి విద్యార్థులు ఉన్నచోట పడక పోవడంతో ప్రమాదం తప్పింది. శనివారం గ్రూప్–4 పరీక్షల నిమిత్తం ఈ స్కూలులోని టేబుళ్లను తీసుకెళ్లారు. దీంతో విద్యార్థులు తరగతి గది చివరిలో కూర్చున్నారు. వారికి ముందు భాగంలో పెచ్చులూడి పడటంతో ముప్పు తప్పింది. కాగా, రూ.55 లక్షలతో 2018లో ఈ పాఠశాల భవనం నిర్మించారు. ఐదేళ్లకే మొదటి అంతస్తు భవనం శ్లాబ్ పెచ్చులు ఊడిపోవడంతో నిర్మాణ పనుల్లో నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


తరగతి గదిలో ఊడి పడిన శ్లాబ్ పెచ్చులు

ఆర్టీసీలో యూనియన్‌లు పునరుద్ధరించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైదరాబాద్): ఆర్టీసీ యూనియన్‌లను పునరుద్ధరించి యూనియన్ గుర్తింపు ఎన్నికలను వెంటనే జరపాలని టీఎస్‌ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ హనుమంతు ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్‌ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీ వేతన సవరణలను చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గ్రూప్-4కు 80% మంది హాజరు

- పేపర్-1, పేపర్-2లో మధ్యస్తంగా ప్రశ్నల స్థాయి
- గణితం నుంచి ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకు ఎక్కువ సమయం పట్టిందన్న అభ్యర్థులు
- ఇటీవల విజయం సాధించిన బలగం చిత్రం నుంచి వచ్చిన ఓ ప్రశ్న


పసి పాపను లాలిస్తున్న గీసుకొండ ఎస్‌ఐ శ్వేత


జగిత్యాల సెంటర్‌లో ఆభరణం తొలగిస్తున్న అభ్యర్థిని


ఆలస్యంగా వచ్చి కామారెడ్డిలో ఆర్కే డిగ్రీ కళాశాల సెంటర్ వద్ద బయట నిల్చున్న అభ్యర్థులు

సాక్షి, హైదరాబాద్/నెట్‌వర్క్: వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 వేల ఉద్యోగాల భర్తీకి శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రెండు సెషన్లుగా ఉదయం, మధ్యాహ్నం జరిగిన ఈ పరీక్షలకు 80 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. రెండు పరీక్షలకు మొత్తంగా 9,51,205 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 9,12,380 మంది అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. టీఎస్‌పీఎస్సీ వెల్లడించిన ప్రాథమిక గణాంకాల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు జరిగిన పేపర్–1 పరీక్షకు 7,62,872 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పేపర్–2 పరీక్షకు 7,61,198 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలవారీగా ఓఎంఆర్ షీట్ల లెక్కింపు తర్వాత హాజరు శాతంపై స్పష్టత వస్తుందని తెలిపింది. పేపర్–1 (జనరల్ స్టడీస్), పేపర్–2 (సెక్రటేరియల్ ఎబిలిటీస్) పరీక్షల్లో ప్రశ్నలు మధ్యస్తంగా ఉన్నాయని అభ్యర్థులు పేర్కొన్నారు. పేపర్–1లో ఎక్కువగా సూటిప్రశ్నలు, అప్లికేషన్ తరహా ప్రశ్నలు వచ్చాయని, పేపర్–2లో గణితం నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఎక్కువ సమయం పట్టిందని చెప్పారు. గ్రాఫ్స్, చార్టులతో కూడిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు నిమిషం కంటే ఎక్కువ సమయం పట్టిందన్నారు. చాలా వరకు నంబరింగ్ సిస్టంలో ప్రశ్నలు రావడంతో అభ్యర్థులు కాస్త తికమకపడ్డట్లు తెలిసింది. చిన్న సినిమాగా ఇటీవల విడుదలై ఘన విజయం సొంతం చేసుకున్న బలగం చిత్రం నుంచి కూడా ఈ పరీక్షలో ఓ ప్రశ్న రావడం గమనార్హం.

- సూర్యాపేట జిల్లా కోదాడలోని ఓ సెంటర్‌లో శనివారం ఉదయం అభ్యర్థులకు ఇచ్చే ప్రశ్నాపత్రం బండిల్ సీల్ లేకుండా ఉండటంతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. సీలు ముందే తీసి పేపర్ లీక్ చేశారా అని ప్రశ్నించారు. ఓఎంఆర్ షీట్స్ బండిల్ అనుకొని పొరపాటున సీల్ తీశామని ఇన్విజిలేటర్లు, పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.
- హైదరాబాద్‌లోని మారుతీనగర్‌లో ఉన్న ఓ కేంద్రంలో కె.రాజేష్ (36) అనే అభ్యర్థి పేపర్–1 పరీక్షను సెల్‌ఫోన్లో చూసి రాస్తూ పట్టుబడ్డాడు. కలెక్టర్ ఆదేశంతో అతనిపై మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదైంది.
- మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన వల్లందాస్ మురళి అనే అభ్యర్థి కాస్త ఆలస్యంగా పేపర్–2 పరీక్ష రాసేందుకు రాగా అప్పటికే గేటుకు తాళం వేశారు. దీంతో గోడదూకి లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు.
- వరంగల్ జిల్లా కొనాయమాకుల వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ మహిళ 3 నెలల పాపతో వచ్చింది. అక్కడే డ్యూటీ చేస్తున్న గీసుకొండ ఎస్సై ఎ. శ్వేత ఆ బిడ్డను పరీక్ష సమయం ముగిసే వరకు అక్కున చేర్చుకుంది.
- ఖమ్మం దరిపల్లి ఆనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంలో ఉదయం పరీక్ష రాసిన వారిలో నలుగురు అభ్యరులు ఓఎంఆర్ షీట్లు ఇవ్వకుండానే బయటకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకొని షీట్లు తీసుకున్నారు. అలాగే వారు మధ్యాహ్నం పరీక్ష రాసేందుకు అనుమతి నిరాకరించారు.
- జగిత్యాల జిల్లాలోని గ్రూప్–4 పరీక్ష కేంద్రాల వద్ద మహిళా అభ్యర్థులు తమ ఆభరణాలు తొలగించడానికి ఇబ్బంది పడ్డారు.
- జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో పేపర్–1 పరీక్ష రాసేందుకు వచ్చి కిటికీ పక్కన కూర్చున్న ఓ అభ్యర్థి ఓఎంఆర్ షీట్ గాలికి కొట్టుకుపోయింది. దాన్ని తెచ్చుకొనేందుకు పోలీసులు అతన్ని అనుమతించకపోగా అక్కడి సిబ్బంది చివరకు షీట్‌ను తీసుకొచ్చారు.
- జడ్చర్లలోని బూర్గుల రామకృష్ణారావు డిగ్రీ కళాశాల కేంద్రంలో ఓ మహిళ అస్వస్థతకు గురి కావడంతో ప్రాథమిక చికిత్స అందించారు.
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఒరిజినల్ ఐడీ కార్డులు తీసుకురాని దాదాపు 100 మంది అభ్యర్థులను పరీక్షకు నిరాకరించారు.
- విద్యుత్ వైరు తెగిపోవడంతో ఖమ్మం జిల్లా కారేపల్లి రైల్వేస్టేషన్ వద్ద సికింద్రాబాద్ నుంచి మణుగూరు వెళ్తున్న రైలు సమీపాన నిలిచిపోయింది. దీంతో గ్రూప్–4 పరీక్ష రాసేందుకు రైల్లో వస్తున్న వందలాది మంది అభ్యర్థులు ఉరుకులు పరుగులు తీస్తూ ప్రైవేటు వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు బయలుదేరారు.
- వనపర్తి జిల్లాలోని 46 పరీక్ష కేంద్రాల నుంచి అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను తీసుకెళ్లేందుకు రాత్రి 11:15 గంటలు దాటినా టీఎస్‌పీఎస్సీ అధికారులు ఎవరూ రాలేదు. దీనిపై పరీక్షల నిర్వాహణ అధికారి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల, వనపర్తి జిల్లాలకు ఒక్కరే అధికారి ఉండటంతో ఆలస్యమైనట్లు చెప్పారు.

ఆర్టీసీ ఎండీకి హైకోర్టు షోకాజ్ నోటీసు

సహకార పరపతి సంఘానికి నిధుల చెల్లింపుల్లో ఆలస్యంపై ఆగ్రహం

సాక్షి, హైదరాబాద్: సహకార పరపతి సంఘాని (సీసీఎస్)కి నిధుల చెల్లింపుపై తాము ఆదేశించినా ఆ మేరకు ఎందుకు చెల్లింపులు చేయలేదో చెప్పాలని ఆర్టీసీ ఎండీకి, చీఫ్ మేనేజర్ (ఎఫ్అండ్ఏ)కు హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది. ఒకవేళ ఎవరూ హాజరుగాని పక్షంలో ఎక్స్‌పార్టీగా పేర్కొంటామని చెప్పింది. సీసీఎస్‌కు జమ చేయాల్సిన నిధులను ఆర్టీసీ సొంతానికి వాడేసుకోవడంతో వడ్డీ సహా రూ.900 కోట్ల బకాయిలు ఏర్పడ్డాయి. ఫలితంగా ఉద్యోగులకు ఈ సంఘం ద్వారా మంజూరు చేయాల్సిన రుణాలు ఆగిపోయాయి. ఈ సంఘంలో పొదుపు చేసుకున్న మొత్తానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన వడ్డీ విషయంలోనూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బకాయిల్లో కొంత మొత్తం చెల్లించాలని ఆ సంఘం ఆర్టీసీని కోరుతున్నా స్పందన రాలేదు. దీంతో హైకోర్టును ఆశ్రయించగా, మే 15వ తేదీలోగా రూ.50 కోట్లు, మరో రూ.100 కోట్లను నవంబర్ 25లోగా సీసీఎస్‌కు డిపాజిట్ చేయాలని ఏప్రిల్‌లో హైకోర్టు ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలిచ్చినా ఆర్టీసీ యాజమాన్యం పాటించడం లేదని, కావాలనే ఉల్లంఘిస్తోందని పేర్కొంటూ ఉద్యోగులు జూన్‌లో ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులుగా ఆర్టీసీ ఎండీ, చీఫ్ మేనేజర్‌ను పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ పి.మాధవీ దేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఏకే జయప్రకాశ్‌రావు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎండీ, చీఫ్ మేనేజర్ హాజరుకావాలంటూ ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

ఫ్యాను హోరు.. కారు జోరు..!

▶ మొదటి పేజీ తరువాయి

జాతీయ మీడియా సంస్థ 'టైమ్స్ నౌ–నవభారత్' సర్వే చేసి ఈ నివేదికను తాజాగా విడుదల చేసింది.

అన్ని సీట్లూ వైఎస్సార్‌సీపీకే..

ఆంధ్రప్రదేశ్‌లో వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలతో సుపరిపాలన అందిస్తూ దూసుకెళ్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజాదరణ మరింత పెరిగినట్టు సర్వేలో తేటతెల్లమైంది. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు 22 సీట్లను గెలుచుకున్న వైఎస్సార్‌సీపీ.. ఇప్పుడు ఎన్నికలు జరిగితే 51 శాతం ఓట్లతో 24–25 స్థానాలు దక్కించుకుంటుందని సర్వే వెల్లడించింది. ఇక టీడీపీ అడ్రస్ గల్లంతవడం ఖాయమని, ఆ పార్టీ 36 శాతం ఓట్లకే పరిమితం అవుతుందని, ఒక్క సీటైనా కచ్చితంగా గెలిచే అవకాశం కనిపించడం లేదని పేర్కొంది. లోక్‌సభలో ఎన్డీయే, కాంగ్రెస్ కూటముల తర్వాత వైఎస్సార్ సీపీ అత్యధిక స్థానాలతో మూడో స్థానంలో నిలుస్తుందని వెల్లడించింది.


తెలంగాణలో బీఆర్‌ఎస్ హవా: తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ 37% ఓట్లతో 9 నుంచి 11 స్థానాలు, 29.2% ఓట్లతో కాంగ్రెస్ 2 నుంచి 3 స్థానాలు, 25.3% ఓట్లతో బీజేపీ 3 నుంచి 5 స్థానాలు సాధించవచ్చని తెలిపింది.

మూడోసారీ బీజేపీ సర్కారే..

జాతీయస్థాయిలో వరుసగా మూడోసారి బీజేపీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని సర్వే పేర్కొంది. ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే 543 లోక్‌సభ స్థానాలకు.. బీజేపీ, దాని మిత్రపక్షాలు (ఎన్డీయే) కలసి 285 నుంచి 325 సీట్లు సాధిస్తాయని వివరించింది. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలసి 111 నుంచి 149 సీట్లకే పరిమితం అవుతాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 20 నుంచి 22 లోక్‌సభ సీట్లు, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ 12 నుంచి 14 సీట్లు, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ 4 నుంచి 7 స్థానాలు, అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ 4 నుంచి 8 స్థానాలకు పరిమితం అవుతాయని స్పష్టం చేసింది. ఇతరులు 18 నుంచి 38 సీట్లు సాధించే అవకాశం ఉందని అంచనా వేసింది.

2019 ఎన్నికలకంటే మిన్నగా..

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో 50శాతం ఓట్లతో 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం ద్వారా రికార్డు సృష్టించింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మేనిఫెస్టోలోని 95 శాతం హామీలను అమలు చేయడం ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశం మొత్తం చూపును తన వైపు తిప్పుకొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. అర్హతే ప్రామాణికంగా వివక్ష, లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నాలుగేళ్లలో సంక్షేమ పథకాల కింద డీబీటీ పద్ధతిలో పేదల ఖాతాల్లో రూ. 2.23 లక్షల కోట్లు జమ చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిపాలను వికేంద్రీకరించి ప్రజల ఇంటి గుమ్మం వద్దనే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. దాంతో సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఆదరణ నానాటికీ పెరుగుతోంది. 2019 ఎన్నికల తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ చారిత్రక విజయాలు సాధించడమే ఇందుకు తార్కాణం. ఇప్పటికిప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే 2019 ఎన్నికల కంటే మిన్నగా.. అంటే 51 శాతం ఓట్లతో 24 నుంచి 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయమని టైమ్స్ నౌ–నవభారత్ సర్వేలో వెల్లడైంది.



వైఎస్సార్‌సీపీ టీడీపీ

సర్వే ప్రకారం జాతీయ స్థాయిలో ఎవరికెన్ని సీట్లు?

పార్టీ/కూటమి	సీట్లు
బీజేపీ+మిత్రపక్షాలు	285-325
కాంగ్రెస్+మిత్రపక్షాలు	111-149
వైఎస్సార్‌సీపీ	24-25
తృణమూల్ కాంగ్రెస్	20-22
బిజూ జనతాదళ్	12-14
భారత్ రాష్ట్ర సమితి	9-11
ఆమ్ ఆద్మీ పార్టీ	4-7
సమాజ్‌వాదీ పార్టీ	4-8
ఇతరులు	18-38

తెలంగాణలో ఎవరికెన్ని?

పార్టీ	స్థానాలు
బీఆర్‌ఎస్	9-11
బీజేపీ	3-5
కాంగ్రెస్	2-3

నగర వార్తలు

అకారణంగా యువకుడిపై దాడి

- నలుగురిపై కేసు నమోదు

బంజారాహిల్స్: తన సహోద్యోగినికి లిఫ్ట్ ఇచ్చినందుకు ఓ యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడిచేశారు. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బాలానగర్ రాజుకాలనీకి చెందిన శ్రీరామ రాజేంద్రప్రసాద్ గచ్చిబౌలి సమీపంలోని ఓ మల్టీ నేషనల్ కంపెనీలో క్లెయిమ్స్ అసోసియేట్‌గా పనిచేస్తున్నాడు. ఇదే సంస్థలో మొయినాబాద్‌కు చెందిన సబా బేగం కూడా పనిచేస్తుంది. శుక్రవారం సాయంత్రం ఆఫీస్‌కు వెళ్లేందుకు ఆమెకు క్యాబ్ దొరకలేదు. ఇదే విషయాన్ని తనతో పాటు పనిచేసే రాజేంద్రప్రసాద్‌కు కాల్ చేసి తెలిపింది. ఇంటికి వచ్చి సబాను ఆఫీస్‌కు తీసుకు వెళ్లాలని ఆమె తల్లి కూడా కోరడంతో సాయంత్రం ఆరున్నర ప్రాంతంలో అక్కడకు చేరుకున్న రాజేంద్రప్రసాద్ తన హోండా యాక్టివాపై సబాను తీసుకుని ఆఫీసుకు బయలు దేరాడు. వీరి వాహనం విరాట్‌నగర్ నూర్ హోటల్ వద్దకు రాగానే నలుగురు యువకులు బైకులు అడ్డుగా పెట్టి అడ్డగించారు. రాజేంద్రప్రసాద్‌ను పేరు అడిగి..అనంతరం తీవ్రంగా కొట్టారు. ఈ మేరకు శనివారం ఉదయం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు 341, 153(ఎ), 323 రెడ్ విత 34 ఐపీసీ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న ఫొటో ప్రదర్శన



మాదాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్‌ఆర్ట్ గ్యాలరీలో శనివారం ఫొటోగ్రాఫర్ పల్లె సన్నీ తీసిన చిత్రాలతో 'మై రైడ్ ఎమోషన్స్' పేరిట ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్ అనిల్ కుర్మాచలం, భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణలు ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. పల్లె సన్నీ తీసిన ఫొటోలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 3వ తేదీ వరకు.. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

విజృంభిస్తున్న వ్యాధులు... బాధితుల్లో చిన్నారులు సైతం



సదస్సులో పాల్గొన్న డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు


ఆందోళన వ్యక్తం చేసిన అంతర్జాతీయ కాలేయ వ్యాధుల సదస్సు


- ఆల్కహాల్ వ్యసనంతో పాటు నాన్ ఆల్కహాలిక్స్‌లోనూ ఫ్యాటీ లివర్


సాక్షి, సిటీబ్యూరో: దేశంలో, కాలేయ వ్యాధుల విస్తృతి వేగవంతమవుతోందని పలువురు వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలేయ వ్యాధి చికిత్సకు పేరొందిన గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో ఏర్పాటైన ప్రప్రథమ లివర్ కాన్‌క్లేవ్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏఐజీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డి), హెపటైటిస్ బి–సి, హెపాటోసెల్లర్ కార్సినోమా (లివర్ క్యాన్సర్) చిన్నారులను ఎక్కువగా ప్రభావితం చేస్తోందని, ఊబకాయం ఉన్న పిల్లలలో సుమారు 60 శాతం మంది ఫ్యాటీ లివర్ వ్యాధికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేలవమైన ఆహారపు అలవాట్లు, నిశ్చల జీవనశైలి ద్వారా సంభవించే మధుమేహం, ఫ్యాటీలివర్ వ్యాధుల కలయిక తీవ్రమైన సిర్రోసిస్ (కాలేయం గట్టిపడటం)కు దారి తీస్తోందన్నారు.

కాలేయ వైఫల్యానికి దారితీసే అతిపెద్ద కారణాలలో ఒకటి మద్యపానం కాగా ఇటీవలి కాలంలో అది మరింత పెరిగిందన్నారు. అదే విధంగా ఆల్కహాల్ వినియోగంతో సంబంధం లేకుండా కూడా కాలేయ వైఫల్యంతో అనేకమంది బాధపడుతున్నారని, తమ హెపటాలజీ విభాగంలో ఇంతకు ముందెన్నడూ లేని స్థాయిలో రోగుల్ని తాము చూస్తున్నామని ఆసుపత్రికి చెందిన హెపటాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ మిథున్ శర్మ చెప్పారు. నగరాలు, పట్టణాలు మాత్రమే కాకుండా ఇది గ్రామీణ జనాభాపై కూడా ప్రభావం చూపుతోందన్నారు. ఇంత పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించడం వల్ల వైద్య నిపుణుల మేధో మధనాలు, విశ్లేషణల వల అంతిమంగా రోగులకి ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో తాను కనుగొన్న హెపటైటిస్ సి వైరస్ గురించి నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ హార్వే జె ఆల్టర్ కీలకోపన్యాసం చేశారు. దాదాపు 1300 మందికి పైగా అగ్రశ్రేణి అంతర్జాతీయ కాలేయ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతి




తారకేశ్ (ఫైల్)


భీముడు (ఫైల్)

అల్వాల్: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మూసాపేట్‌కు చెందిన తారకేశ్ (23), భీముడు (24) శామీర్‌పేట్ తుర్కపల్లిలోని ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. రోజు మాదిరి విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వెళ్తుండగా హకీంపేట్ సీఐఎస్ఎఫ్ గేటు వద్ద కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైన ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో వర్షం కురుస్తుండడం, ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగంగా బస్సు నడపడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

గ్రూప్-4 పరీక్షను బహిష్కరించిన ఓయూ విద్యార్థి నేతలు

లాలాపేట: టీఎస్‌పీఎస్సీ శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్షను బహిష్కరించినట్లు ఓయూ జేఏసీ నాయకులు రాజు నేత తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో నిర్వహించిన టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1 ప్రశ్నాపత్రం లీకేజీ కేసు విషయమై పోరాడితే అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు అసలైన నేరస్తులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అందుకే గ్రూప్–4 పరీక్షకు వెళ్లకుండా బహిష్కరించామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.


హాల్‌టికెట్ చూపిస్తున్న రాజు

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో గ్రూప్ –4 ప్రిలిమినరీ పరీక్ష– 2023 ప్రశాంతంగా జరిగింది. పలు కేంద్రాల్లో నిర్దిష్ట సమయానికి చేరుకోలేకపోయిన అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. దీంతో వారు నిరాశతో వెనుదిరిగారు. నగరంలోని ఒక కేంద్రంలో పరీక్ష రాస్తూ సెల్‌ఫోన్‌తో ఒక అభ్యర్థి పట్టుబడ్డాడు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం మారుతినగర్‌లోని సక్సెస్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్ష ప్రారంభమైన అరగంట అనంతరం ఒక అభ్యర్థి సెల్‌ఫోన్‌తో ఉన్నట్లు గుర్తించిన ఇన్విజిలేటర్ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లి ఫోన్ సీజ్ చేశారు. అనంతరం అభ్యర్థిపై మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. అదేవిధంగా గుడిమల్కాపూర్‌లోని ఒక పరీక్ష కేంద్రంలో ఒక గదిలోని ఇన్విజిలేటర్ గంట ముందుగానే సమయం అయిందని ప్రకటించడంతో అభ్యర్థులు హడావుడిగా ఓఎంఆర్ షీట్ పూర్తి చేశారని, అనంతరం ఆ కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రచారం సాగింది. దీనిపై ఆ కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ ఇక్కడ ఎలాంటి గందరగోళం జరగలేదని పేర్కొంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నివేదిక సమర్పించారు.


మూడు హత్య కేసుల్లో నిందితుడికి జీవిత ఖైదు


మహమ్మద్ ఖదీర్

నాంపల్లి: మూడు హత్య కేసుల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న ఓ నిందితుడికి నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.300 జరిమానా విధించింది. హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదబాబు, నాంపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని బగ్దాల్ గ్రామానికి చెందిన ఖదీర్ (48) ఉపాధి కోసం నగరానికి వలస వచ్చాడు. బోరబండ ప్రాంతంలో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్‌గా మారాడు. ఈ క్రమంలో అతడు మద్యానికి బానిసై సైకోగా మారాడు. అర్ధరాత్రి వేళల్లో నగరంలోని పుట్‌పాత్‌లపై నిద్రించే యాచకుల్ని టార్గెట్‌గా చేసుకుని వారి తలపై బండరాయిని వేయడం, తదనంతరం వారి దగ్గర ఉండే డబ్బులు ఎత్తుకెళ్లి మద్యాన్ని తాగేవాడు. ఈక్రమంలో హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో 2021, అక్టోబరు 31న హోటల్ తబందా ఎక్స్ రోడ్డులో 40 ఏళ్ల వయసు కలిగిన ఓ యాచకుడ్ని హత్యచేశాడు. అలాగే యూసుఫియన్ దర్గా వై జంక్షన్ వద్ద 2021, అక్టోబర్ 15న 65 ఏళ్ల వయసు కలిగిన ఓ వృద్ధుడ్ని చంపేశాడు. అంతకు ముందు 2019, డిసెంబరు 30న నాంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని బజార్‌ఘాట్‌లో పుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ముబారక్ అలీని కూడా ఖదీర్ హత్యచేసినట్లు తేలింది. ఈ కేసుల్ని పోలీసులు త్వరితంగా దర్యాప్తు చేసి నిందితుడ్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు జూన్ 30న నాల్గవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి, ఇన్‌చార్జి సీవీఎస్ సాయి భూపతి నిందితుడికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు.

న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి


సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి

నాగోలు: న్యాయవాదుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. న్యాయవాదుల పరస్పర సహకార సంఘం 12వ వార్షిక సాంస్కృతిక సమ్మేళనం శనివారం రాత్రి నాగోలులోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. న్యాయశాఖలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పెద్ద పీట వేస్తామని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోర్టు భవనాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పూర్తి స్థాయిలో స్టాఫ్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రేణుకా యారా, మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి ప్రేమవతి, న్యాయమూర్తులు భూపతి, మధుసూదన్ రావు, సుదర్శన్, న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, కార్యదర్శి ఆకుల మాణిక్ ప్రభు, ప్రముఖ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, కన్వీనర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

గచ్చిబౌలి: అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాటు చేయాలని ఆయా విభాగాల అధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ ఆదేశించారు.

శనివారం గచ్చిబౌలి స్టేడియంలో సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. 4వ తేదీన ఇక్కడ జరిగే ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానుండటంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ప్రొటోకాల్‌ను అనుసరించి సమన్వయంతో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేపట్టాలన్నారు.


గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ హరీష్, స్టీఫెన్ రవీంద్ర తదితరులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



మాదిగ (హిందూ)/29 సం॥/ 5'11"/ B.Tech(Civil)SWE/14L PA/Own House/ కోట్ల ప్రాపర్టీ గల/ఏకైక వరునికి వధువు కావలెను. Ph: 6281925716 [H-781243]

క్రిస్టియన్ మాదిగ/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. Asst. ఇంజినీర్/NTPC/ 1 Lakh pm/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13607]

2వ పెళ్లి/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ పంచాయతీరాజ్ Dept./ 55,000/-pm/ 5'10" ఎత్తు/ 35 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13610]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/B.Tech, IIT/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 1,25,000/- pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 8897389698 [HA-13610]

క్రిస్టియన్ మాల/27/5'7"/B.Tech, IIT/SWE/60Lakhs PA/వరుడుకి తగిన వధువు కావలెను. Ph: 8919759359 [H-780719]

రెడ్డి 50 సం॥లు, వ్యవసాయం వరునికి 35/45 మధ్య వయసు గల బాధ్యతలు లేని విడో/ డైవర్స్/ ఒంటరి/ అనాథ అయిన/ OK పిల్లలు లేని వధువు కావలెను. డైరెక్ట్: 7989232843 [HA-13611]

హిందూ కమ్మ/5'10"/ 51 yrs, కోట్ల స్థిరాస్తి గల ఒంటరి వ్యక్తికి కుల, వయో ప్రసక్తిలేని మంచి మనసు గల వధువు కావలెను. Ph: 9949642660 [H-781345]

కాపు/ 56 y/ 5'10"/ ఎటువంటి బాదరాబందీ లేని ఒంటరి వరుడుకి వధువు కావలెను. కుల, మత పట్టింపులేదు. 60 సం॥ లోపు వారు సంప్రదించండి. Ph: 9381571775 [H-781345]

రజక/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/- pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13609]

యాదవ/కట్నం ప్రసక్తిలేదు/M.Tech, IIT/ Govt. A.E.E / ఇరిగేషన్ Dept./ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడుకి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13609]

SC మాదిగ క్రిస్టియన్/M.Tech, IIT/ Govt. A.E.E / ONGC/ 14 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడుకి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13609]

SC మాదిగ/MA/ Govt. Sr. అసిస్టెంట్/75,000/- pm/ 5'7" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి తగిన వధువు కావలెను. Ph: 7032068965 [HA-13609]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/28/ 5'10"/ B.Tech/ C. Govt. Asst. మేనేజర్/SBI/ 1 Lakh pm/ అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13609]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech / MS /(SWEDEN)/5L/ M and 3L/M Rental income Very Handsome Boy/1997/5'9"/60Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business / B.Tech /Very Handsome Boy/1997/ 5'11"/ 100Cr/ 4Cr/yr Income-Hyd. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business / Very Handsome Boy/ 1995/5'9"/500Cr/8L/M Rental Income/ BA/Hyd. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech / MS/H1 / USA/Handsome Boy/1994/5'11"/100K/150Cr/ Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Very Handsome Boy/1995/5'10"/400Cr/Hyd. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee/ IIT/ B.Tech/ M.Tech/ Dual degree/India or USA Flexible/ 200K /1992/6'/H1/Visa/Now in Hyd. * Cont:K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/USA Doctor V.Handsome Boy/ 1995/5'8"/10Cr. *USA Citizen/ MD/ 1988/6'/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor / H1 / Visa / MD/ 1990/5'10"/700K/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/BE/BITS/MS/ USA/140K/400Cr/One Week Stay in Hyd-1995/6'/ *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/Rich Family/Business/ B.Tech/ 1990/6'/1000Cr. *1989/5'11"/500Cr. *1994/ 5'11"/250Cr. *1993/5'10"/200Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy /Divorcee/B.Tech/ Software Job Hyd/1993/5'4"/ 50L/yr/10Cr/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/(NIT)/Most Beautiful/1998/5'3"/Software Job Hyd/ 70L/yr/Rich Family. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/IIT/B.Tech/MS/USA/Beautiful/ 1996/5'7"/Rich Family. *IIT/USA/H1/ 1994/5'4"/ * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/High Class Family/Rich. *B.Tech/ MBA/1995/5'5"/100Cr. &1997/5'4"/150Cr. *1994/5'6"/100Cr. *1994/5'3"/200Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Doctors/Hyd/High Class Family/ Rich. *MBBS/ MD/1994/5'6"/ 100Cr. *1998/5'5"/25Cr. *1998/5'7"/ 50Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Most Beautiful/Very Young/ Rich. *B.Tech/2001/5'3"/25Cr. *1998/ 5'4"/25Cr. *1999/5'2"/ *Cont: K.C. Reddy -Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech / Most Beautiful / Hyd/ 1992/ 5'3"/40Cr. *1996/5'7"40Cr. *1998/ 5'5"/100Cr. *1999/5'8"/15Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/ Rich Family/ B.Tech/ Most Beautiful. *1991/5'4"/10Cr. *MBBS/ 1994/ 5'5"/50Cr. *B.Tech//1985/5'5"/400Cr. *Cont: K.C.Reddy-Hyd-Ph: 9849321309

Reddy/USA Doctors/MBBS/ MD/ 1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1990/5'6"/. *1989/5'4" *1992/ 5'4"/15Cr. *1996/ 5'2"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Needs Doctor (or) Engineer USA/1996/5'8"/40Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015 [D-519]

బ్రాహ్మణ/2వ పెళ్లి / 35yrs / పిల్లలు లేరు/కట్నం ప్రసక్తి లేదు/పురోహిత్ well settled వరుడికి వధువు కావలెను. Ph: 8688860224 [WB-14113]

మాల/30 సం॥/ 5'10" / B.Tech/ IIT (కాన్పూర్) SWE Job 25L P/A Well Settled Family వరుడికి తగిన వధువు కావలెను. 7702195227 [HA-10942]

గంగపుత్ర (బెస్త)/30 సం॥/5'9"/ సెంట్రల్ Govt.Job/B.Tech/MBA/12L P/A/ Only Son బాగా స్థిరపడిన Family వరుడికి తగిన వధువు కావలెను. 6301621607 [HA-10942]

పద్మశాలి/29 సం॥/5'9"/B.Tech/ MBA/ 20L P/A/SWE Job/Well Settled in Hyd/10Cr ఆస్తి, సంప్రదాయపు కుటుంబము వరుడికి తగిన వధువు కావలెను. 8897091964 [HA-10942]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్నం ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్స్/విడో అయినా OK. డైరెక్ట్. Ph: 7989079290 [H-781441]

★★

నో బ్రోకర్స్ : 48 సం॥ ఆర్థికంగా స్థిరపడి, బిజినెస్ చేస్తున్న, పిల్లలు లేని, BC, డివోర్స్ వరుడికి OC / BC వధువు కావలెను. మీ ఫోటో + బయోడేటా పంపగలరు. డైరెక్ట్ : 9515999969. [A-776735]

కాపు : 54 సం॥ 5.7" వెల్ సెటిల్డ్ బిజినెస్ 30,000/– PM ఒంటరిగా గల వరునకు వెల్ సెటిల్డ్ ఒంటరి మహిళ O.C / B.C కావలెను. ✆ 63020 12275 [O-787274]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 11", Engineer, 170 K, 200 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 0", Associate, 140 K, 200 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 8", SWE, 140 K, 26 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5' 11", Sr. Analyst, 250 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BS, 28, 5' 7", Sr. Engineer, 150 K, 5 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 6' 0", SWE, 200 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 11", SWE, 105 K, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 11", H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen BBA, 27, 5' 7", Associate, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 3", 25 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 7", SWE, 100 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి BE, MTech, 26, 5' 7", SWE, 6 L P/A, 4 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 6", 5 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, MD, 25, 5' 2", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 7", SWE, 120 K, 2 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

వరుడు కావలెను



No Caste bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చేసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-781345]

కమ్మ/కుల పట్టింపు లేదు/48yrs/5'4"/కలర్ ఫెయిర్/Govt జాబ్/85K Per Month/No Children/ ఇల్లరికం కావలెను. స్వంత ఇల్లు గల వధువుకి వరుడు కావలెను. #9581120134 [H-780719]

కుల ప్రసక్తి లేదు/విడో/46y/Mines & Geology (Dept)/1L PM/Own Villa/21 ఎ॥ ల్యాండ్స్ /మంచి ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790120745 [H-781243]

వైశ్య/విడో/48y/5'4" / C.Govt.Job / VRS /70K PM/ Granite Business Finance/Own House/20 ఎ॥ పొలం /4 L PM/కోట్ల ప్రాపర్టీ గల ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9160725801 [H-781243]

కుల పట్టింపు లేదు/విడో/59y/Fair / ఆంధ్ర/ Govt Rtd/పెన్షనర్/40,000/PM/Real Estate, Lands/ Own House పిల్లలులేని ఏ బాదర బందీలేని ఏకైక వధువుకు FC/BC (ఇల్లరికం వరుడు కావలెను) Ph: 8519803423 [H-781243]

బ్రాహ్మణ/విడో/60y/ తెల్లని ఛాయ/ప్రభుత్వ రిటైర్డ్/ సొంత ఇల్లు/ పొలాలు మంచి ఆర్థిక స్తోమత గల సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9010484478 [H-788912]

కాపు/53y/ విడో/B.Ed/ సొంత ఇల్లు/ 4 ఎకరాల ల్యాండ్ మార్బుల్ షాప్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-788912]

రెడ్డి/58y/ విడో/5'5"/V.Fair/ Govt. (HM), సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల కొబ్బరితోట, బిజినెస్ గల సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-788912]

రెడ్డి/విడో/58y/5'4"/Fair/ పెన్షనర్ రెండు చిన్న ఇల్లులు ఏ బాదరాబందీలేని వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-788912]

OC/విడో/60y/ తక్కువ వయస్సు 8 ఎకరాల పంట పొలం/ 2 వాటాల సొంత ఇల్లు & రెంట్స్/ 50K pm గల అందమైన ఒంటరి వధువుకి కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 6301342958 [H-788912]

SC హిందుమాల/B.Tech/Govt. Asst. ఇంజినీర్/ ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13607]

ముదిరాజ్/C.A/ C. Govt. బ్యాంక్ P.O/ పంజాబ్ నేషనల్ బ్యాంక్/54,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-13607]

SC హిందు మాదిగ/50 లక్షల ఆస్తి/ B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept./ 60,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13607]

యాదవ/M.Sc/ C. Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ ఇన్‌కమ్ ట్యాక్స్ Dept./ 50,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-13607]

SC మాదిగ/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. Asst. మేనేజర్/SBI/ 70,000/- pm/ 5'4" ఎత్తు/ 36 సం॥ల పిల్లలులేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-13610]

SC మాల/26/5'4"/ B.Tech/ SWE/ 60K pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సప్: 9346691344 [HA-13610]

మాదిగ/B.Tech/ C. Govt. ఎంప్లాయి/ రైల్వే/50,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-13610]

కుల పట్టింపులేదు/2వ పెళ్ళి/37yrs/ Govt. ఎంప్లాయ్/ 3,00,000/- (pm) బాగా స్థిరపడి కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok) సంప్రదించండి: 7386559413 [H-788771]

కాపు/45yrs/ కుల పట్టింపులేదు/ఫెయిర్/ Govt. ఎంప్లాయ్/ 1.2 లక్ష (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: 8374802603 [H-788771]

కాపు/కుల పట్టింపులేదు/రెండవ పెళ్ళి/32y/ విడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ/ ఎలాంటి బాదరాబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్). (ఇల్లరికం Ok) (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [H-788771]

OC/40yr/ 5'3"/ Govt. ఎంప్లాయ్/ 70K (pm), MD/ ఫెయిర్, అందమైన వధువుకి Any OC & BC గవర్నమెంట్ OR ప్రైవేట్ జాబ్ వరుడు కావలెను. సంప్ర: 8688671906 [H-788771]

బ్రాహ్మణ/45yrs/5'2"/కలర్ : fair/PG,M.Ed/ Govt.Job/85K Per Month. Plots/Own House వెల్ సెటిల్, ఇల్లరికం/any caste అయినా OK వధువుకు వరుడు కావలెను. Ph: 79958 25318 [H-780719]

రెండో పెళ్ళి/59y &57y & 55y/Govt& 53y/ 51y&49y/&47y&45y&43y/Govt&41y/40y&39y&37y&36y&34y&33y&32y&31&30y& 29y&27y/ "మా సేవ" PH/WA : 9291503949. [H-780719]

రెడ్డి విడో/ కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం OK) ఫోన్: 9515673252 [HA-13611]

కాపు 2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 29, చదువు: డిగ్రీ/ సాఫ్ట్‌వేర్ అందమైన వధువుకి మంచి వరుడు కావలెను. 1st/ 2nd అయినా OK. ఫోన్: 9121300377 [HA-13611]

మాల: 26/5'4"/ B.Tech, IIT, MBA, IIM, 30 Lakhs PA/ వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers. ఫోన్: 9493285326 [HA-13611]

హిందూ/5'4"/32 yrs, పేద యువతి, Q: 10th, సంప్రదాయ కుటుంబం గల యువతికి తగిన వరుడు కావలెను. కుల, వయో ప్రసక్తి లేదు. Ph: 8374672391 [H-781345]

SC మాదిగ/5'5"/ 29 yrs. వధువుకి సొంత ఇల్లు Hydలో ఉండే Well Settled వరుడు కావలెను. డైరెక్ట్. Ph: 9110559126 [H-781345]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13609]

SC మాల/B.Tech/ C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్/55,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13609]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-13609]

క్రిస్టియన్ మాల/40 లక్షల ఆస్తి/ ఏకైక కుమార్తె/ 25/5'4"/ B.Tech/ C. Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/50,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13609]

రజక/ఏకైక కుమార్తె / C.A /చార్టర్డ్ అకౌంటెంట్/50,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13609]

II డైవర్స్/CNOB 32 సం॥/ 5'4"/B.Tech/SWE/Job 10L P/A/Own House అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 8897091964 [HA-10942]

Reddy, Widow 37 సం॥లు, 18 సం॥లు వయస్సు గల పాప ఉన్నది. ఉద్యోగస్తుడు గాని, బాగా స్థిరపడిన Reddy వరుడు కావలెను ✆ : 94417 57088 [R-73]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189212]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189212]

★★

Wanted Bridegroom for BARIKI / SC MBBS / 26 yrs / 5'5' / medium to fair complexion, NEET PG aspirant, suitable Super Specialist / Specialist doctor. contact WhatsApp : Retd. Professor No: 9949442343. NO MEDIATORS Pls. [A-776762]

వేదికలు



కుల పట్టింపులేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేట్/విడో/పెన్షనర్స్ స్త్రీలకు & పురుషులకు వ: 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్ర: 8886577413 [H-788771]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781243]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph: 9346631045 [H-780719]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13611]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est:1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.వాణీయు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-781497]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

కుల పట్టింపు లేని అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు చూడబడును. SWE, Govt, Pvt, Business మొదలగు సంబంధములు కలవు. 6301621607 [HA-10942]

సెకండ్ మ్యారేజీలకు మాత్రమే. అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066/6302543297 [HA-10941]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Kamma-Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

పెళ్లి-పెళ్లి-పెళ్లి, ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా !!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్‌రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్. 20 years, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-23 తేది ఉ. 9 గం॥లకు 63వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం॥లకు 18వ పునర్వివాహ పరిచయవేదిక విజయవాడ, KBN కాలేజీలో జరుగును. వివరాలకు ✆ 99895 00130 [B-422]

Only Reddys కళ్యాణం మ్యారేజ్ బ్యూరో, గచ్చిబౌలి ఆంధ్రా, తెలంగాణ, US, UK, AS, Canada సంబంధములు కుదుర్చబడును. 9392234044, 9849517613 [G-785792]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-245]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, Govt జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు Kalyanamala.org. ✆ 9440545049. [B-1193455]



రియర్ అడ్మిరల్ రజ్నిష్ సేథ్ హైదరాబాద్‌లో శనివారం డిఫెన్స్ మెషినరీ డిజైన్ ఎస్టాబ్లిష్‌మెంట్, స్టేషన్ కమాండర్ (నేవీ) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు

- ప్రైవేట్ విద్యాసంస్థలు పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవు
- మావోయిస్టు పార్టీ నేత ఆజాద్ హెచ్చరిక

చర్ల: పలు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, యూనిఫాం, పుస్తకాలు తమ వద్దే కొనుగోలు చేయాలనే నిబంధనలతో విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. అలాంటి విద్యాసంస్థల యాజమాన్యాలు పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు విద్యా సంస్థలు ఏటా 10 నుంచి 30% ఫీజులు పెంచుతుండటంతో ఎంతోమంది పిల్లలు చదువు మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఏఎస్ఎల్, ఆర్‌సీఐ డైరెక్టర్ల నియామకం!

సాక్షి, హైదరాబాద్: రక్షణ రంగ సంస్థలు అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లేబొరేటరీ (ఏఎస్ఎల్), రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ)లకు కొత్త డైరెక్టర్లు నియమితులయ్యారు. ఏఎస్ఎల్ డైరెక్టర్‌గా బి.వి.పాపారావు, ఆర్‌సీఐ డైరెక్టర్‌గా అనింద్య బిశ్వాస్‌లు నియమితులైనట్లు డీఆర్‌డీవో శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

ఏఎస్ఎల్ డైరెక్టర్‌గా నియమితులైన బి.వి. పాపారావుకు అత్యాధునిక చోదక వ్యవస్థలు, గ్యాస్ జనరేటర్ల డిజైనింగ్, అభివృద్ధిలో ముప్పై ఏళ్ల అనుభవం ఉంది. జలాంతర్గామి ద్వారా ప్రయోగించగల బాలిస్టిక్ క్షిపణులు, అగ్ని క్షిపణుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. దేశ రక్షణ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పాపారావుకు ఇప్పటికే పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్సీ అవార్డు, నేషనల్ సైన్స్ డే అవార్డు, వ్యూహాత్మక రంగానికి చేసిన సేవలకు గాను ప్రత్యేక అవార్డు లభించాయి. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, హెఈఎంఎస్ఐ, ఐఎన్ఎస్ఏఆర్ఎం, ఇంటర్నేషనల్ బాలిస్టిక్ సొసైటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల సభ్యులుగానూ ఉన్న బి.వి.పాపారావు ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించారు. హైదరాబాద్‌లోని జేఎన్‌టీ యూ నుంచి ప్రొడక్షన్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ కూడా చదివారు.



బి.వి.పాపారావు



అనింద్య బిశ్వాస్

వైమానిక టెక్నాలజీ నిష్ణాతుడు అనింద్య...

హైదరాబాద్ శివార్లలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం మిసైల్ కాంప్లెక్స్‌లో భాగమైన ఆర్‌సీఐ డైరెక్టర్‌గా నియమితులైన అనింద్య బిశ్వాస్ దేశంలో రక్షణ రంగానికి సంబంధించిన అత్యాధునిక వైమానిక టెక్నాలజీలను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణుల టెర్మినల్ గైడెన్స్ సిస్టమ్స్‌ను దేశీయంగా తయారు చేసుకునేందుకు కావాల్సిన పరిశోధనలు అనింద్య బిశ్వాస్ ఆధ్వర్యంలోనే జరిగాయి. అనింద్య తయారు చేసిన చౌక, సూక్ష్మస్థాయి టెర్మినల్ గైడెన్స్ సిస్టమ్స్‌ను ఇప్పుడు వేర్వేరు వ్యూహాత్మక క్షిపణుల్లో ఉపయోగిస్తున్నారు. మూడు దశాబ్దాలకుపైగా అనుభవమున్న ఈయనకు 2002లోనే డీఆర్‌డీవో యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించగా 2016లో సైంటిస్ట్ ఆఫ్ ద ఇయర్‌గానూ ఎంపికయ్యారు. బెంగాల్ ఇంజనీరింగ్ కాలేజీ (కలకత్తా యూనివర్సిటీ) నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ చదివిన అనింద్య బిశ్వాస్ ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి ఎంటెక్ పట్టా పొందారు.

కమలంలో 'ముఖ్య' మథనం

▶ మొదటి పేజీ తరువాయి

అభ్యర్థిగా ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తామని అధిష్టానం పెద్దలు హామీ ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. బాధ్యతల నిర్వహణ విషయంలో అధిష్టానం తరఫున పూర్తి మద్దతు అందిస్తామనీ పేర్కొన్నట్టు తెలిసింది. అయినా కిషన్‌రెడ్డి పలు సందేహాలు వ్యక్తం చేస్తూ.. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యత చేపట్టే విషయంలో ముందుకు రావడం లేదని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. దీనికి సంబంధించి సోమవారం జరిగే కేంద్ర కేబినెట్ భేటీ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని వివరిస్తున్నాయి. ఒకవేళ కిషన్‌రెడ్డి ముందుకు రాకుంటే.. రాష్ట్ర చీఫ్ బాధ్యతలను ఎవరికి అప్పగించవచ్చు, సీఎం అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తే ప్రయోజనం ఉంటుందన్న అంశాలను బీజేపీ అగ్ర నాయకత్వం పరిశీలిస్తోందని అంటున్నాయి.

'బీసీ సీఎం'తో ప్రయోజనం ఉంటుందా?

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన నేతను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలన్న ప్రతిపాదనపై బీజేపీలో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ రెండూ అగ్రవర్ణాలకు చెందిన వారినే సీఎంగా ప్రమోట్ చేసే అవకాశం ఉందని, బీజేపీ బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటిస్తే.. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు, మరో 35 శాతం దాకా ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఇతర అణగారిన వర్గాలను ఆకర్షించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నట్టు తెలిసింది. ఎన్నికలకు నాలుగైదు నెలల సమయం ఉండగానే సమర్థవంతమైన బీసీ నేతను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే.. ప్రజల మద్దతు పొందవచ్చని కొందరు నేతలు కోరుతున్నట్టు సమాచారం. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాలను దీటుగా ఎదుర్కొనగలిగే నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని అంటున్నట్టు తెలిసింది. మొత్తంగా సోమవారం నాటికి పార్టీకి సంబంధించిన వివిధ అంశాలపై స్పష్టత వస్తుందని, అప్పటివరకు వేచి ఉండక తప్పదని పార్టీ నాయకులు చెప్తున్నారు. కాగా.. ఈనెల 8న ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ప్రధాని మోదీ పర్యటించనున్న నేపథ్యంలో ఆదివారం వరంగల్‌లో బీజేపీ సన్నాహక సమావేశం జరగనుంది. దీనికి బండి సంజయ్, జి.కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఇతర ముఖ్యనేతలు హాజరుకానున్నారు.

నువ్వులేని జీవితం వ్యర్థం

- భార్య విడిచి వెళ్లిందని భర్త మనస్తాపం
- అన్నంలో గుళికల మందు కలుపుకొని తిని బలవన్మరణం
- చివరిసారిగా సెల్ఫీ వీడియో చిత్రీకరణ

షాద్‌నగర్: 'మూడు రోజులు అవుతుంది.. శ్వేతా నువ్వు లేక ఉండలేకపోతున్నా.. నువ్వు లేని జీవితం వ్యర్థం.. ఇక చనిపోతున్నా' అంటూ ఓ భర్త సెల్ఫీ వీడియో తీసుకుంటూ అన్నంలో గుళికల మందు కలుపుకొని తిని బలవన్మరణానికి పాల్పడాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కొండన్నగూడ గ్రామానికి చెందిన కందనోళ్ల రాజేష్ (35)కు అదే గ్రామానికి చెందిన శ్వేతతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా షాద్‌నగర్‌లోని రాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రాజేష్ డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య ఇటీవల గొడవ జరిగింది. ఈ క్రమంలోనే భార్య శ్వేత పుట్టింటికి వెళ్లింది.



తండ్రి సమాధి వద్దకు తెచ్చుకున్న భోజనం, గుళికల మందు ప్యాకెట్లు



రాజేష్ (ఫైల్)

మనస్తాపంతో..

భార్య తిరిగి రావడం లేదన్న మనస్తాపంతో రాజేష్ శుక్రవారం రాత్రి గుళికల మందు ప్యాకెట్ తీసుకొని కొండన్నగూడ గ్రామ శివారులోని తమ పొలానికి వెళ్లాడు. 'నీతో గొడవ పడినా అర్ధరాత్రి వచ్చి అయినా నీతో మాట్లాడేవాడిని.. మూడు రోజుల నుంచి ఒంటరిగా ఉన్నా.. ఒంటరిగానే తిరుగుతున్నా.. నా కన్నతల్లికంటే నీవే ఎక్కువ కదా.. నాకు చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయావు.. నీవు లేని జీవితం వ్యర్థం.. ఇక చనిపోతున్నా.. నా భార్య నా వల్ల ఇబ్బందులు పడింది.. ఆమెపై కేసులు పెట్టొద్దు.. నా చావుకు నేనే కారణం..' అంటూ చివరిసారిగా సెల్ఫీ వీడియో తీసుకొన్నాడు. తండ్రి నారాయణగౌడ్ సమాధి వద్ద అన్నంలో గుళికల మందు కలుపుకొని తిని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం అటువైపు వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడికి చేరుకుని భోరున విలపించారు. సీఐ ప్రతాప్‌లింగం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ కట్ చేశాడని..
లైన్‌మన్‌పై పెట్రోల్ పోశాడు

- వినియోగదారుడి అఘాయిత్యం

గజ్వేల్ రూరల్: బిల్లు చెల్లించలేదని ఇంటి విద్యుత్ కనెక్షన్ తొలగించిన జూనియర్ లైన్‌మన్‌పై వినియోగదారుడు పెట్రోల్ పోశాడు. గజ్వేల్ మున్సి పాలిటీ పరిధిలోని క్యాసారంలో శనివారం జరిగిన ఈ సంఘటనపై విద్యుత్ శాఖాధికారులు, వినియోగదారుని కుటుంబ సభ్యులు, గజ్వేల్ పోలీసు లు తెలిపిన వివరాలివి. క్యాసారంలోని 2వ వార్డుకు చెందిన సుంకరి కరుణాకర్ ఇంటికి 2 నెలలకు రూ.1,200 బిల్లు వచ్చింది. ఇటీవల జూనియర్ లైన్‌మన్ నరేష్ తన విధుల్లో భాగంగా కరుణాకర్‌ను బిల్లు చెల్లించాలని కోరాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం నెలకొంది. ఇదే విషయాన్ని జేఎల్ఎం నరేశ్ విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. శనివారం విద్యుత్ స్తంభం ఎక్కి కరుణాకర్ ఇంటికి కనెక్షన్ తొలగించాడు. దీంతో అసహనానికి గురైన కరుణాకర్ తన ద్విచక్ర వాహనంలోని పెట్రోల్ తీసి నరేశ్‌పై పోసి అగ్గిపెట్టె తీయడంతో అతని కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో నరేశ్ ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, తనపై హత్యాయత్నం చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరప్రసాద్ తెలిపారు. కాగా తమకు జీతం రాలేదని, రెండుమూడు రోజుల్లో చెల్లిస్తామని చెప్పినప్పటికీ నరేష్ వినకుండా విద్యుత్ సరఫరాను తొలగించినట్లు కరుణాకర్ భార్య కావ్య పేర్కొన్నారు.





పట్టణాల్లో నెలవారీ ఈ-కామర్స్ మాధ్యమాల ద్వారా పెరుగుతున్న కొనుగోళ్లు

తమ ఆదాయంలో 16 శాతం ఆన్‌లైన్ కొనుగోళ్లపైనే ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి

వారానికి సగటున రెండున్నర గంటలు ఆన్‌లైన్ షాపింగ్‌లో సమయం వెచ్చిస్తున్న ప్రజలు

సైబర్ మీడియా రీసెర్చ్ సంస్థ సర్వేలో ఆసక్తికర అంశాలు

ఊరు.. షాపింగ్ జోరు..

సాక్షి, హైదరాబాద్: భారత్ ఆన్‌లైన్ షాపింగ్, ఈ-కామర్స్ మార్కెటింగ్‌లో ద్వితీయశ్రేణి, అంతకంటే తక్కువ వస్థాయి పట్టణాలు కూడా సత్తా చాటుతున్నాయి. మెట్రో నగరాలకు ఏమాత్రం తగ్గకుండా కొన్ని సందర్భాల్లో అగ్రశ్రేణి నగరాల కంటే కూడా చిన్న నగరాల్లోని వినియోగదారులు ఆన్‌లైన్ కొనుగోళ్లలో ముందుంటున్నాయి. ఆన్‌లైన్ షాపర్స్ ఏడాదికి సగటున 149 గంటలు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై కాలక్షేపం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ రిటైల్ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న మార్పుచేర్పులు, ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి ప్రాధమ్యాలు, ప్రాధాన్యతలు, అలవాట్లు, షాపింగ్ చేసే పద్ధతులపై సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) అధ్యయనం నిర్వహించింది. కన్జూమర్ యాస్పిరేషన్ అండ్ ఈ-కామర్స్ ఇన్ భారత్ పేరిట జరిపిన ఈ సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి.

ఆన్‌లైన్ షాపింగ్‌కు మొగ్గు ఎందుకంటే...

- ఆన్‌లైన్ షాపింగ్ వైపు కస్టమర్లు ఆకర్షితులు కావడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది. ఆకర్షణీయమైన ధరలు, కలర్, సైజులు మొదలైనవి నచ్చకపోతే రిటర్న్ లేదా ఎక్స్ఛేంజ్ చేసుకొనే సదుపాయం, ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్లు వంటివి ప్రభావితం చేస్తున్నట్లు ఈ పరిశీలనలో గుర్తించారు. ఈ అంశాల ప్రాతిపదికన భారత్‌లో ఈ-కామర్స్ మార్కెట్ గణనీయమైన వృద్ధి సాధించడంతోపాటు పెద్ద సంఖ్యలో ద్వితీయశ్రేణి నగరాల ప్రజలు ఆకర్షితులవుతున్నట్లు సర్వే పేర్కొంది.

ముఖ్యాంశాలివే...

- ఆన్‌లైన్ షాపింగ్‌కు వారానికి రెండున్నర గంటల సమయాన్ని ద్వితీయశ్రేణి నగరాల్లోని పౌరులు వెచ్చిస్తున్నారు.
- తమ ఆదాయంలో 16% ఆన్‌లైన్ కొనుగోళ్లకు వారు ఖర్చు చేస్తున్నారు. ప్రథమశ్రేణి నగరాల్లో ఇది 8% గానే ఉంటోంది.
- ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో అధికంగా కాలక్షేపం చేస్తున్న వారిలో గువాహటి, కోయంబత్తూరు, లఖ్‌నవూ వంటి ద్వితీయశ్రేణి నగరాల ప్రజలు ముందువరుసలో నిలుస్తున్నారు.
- ప్రథమశ్రేణి నగరాల్లో బెంగళూరు వాసులు వారానికి 4 గంటలపాటు ఆన్‌లైన్ షాపింగ్‌లో కాలం వెళ్లబుచ్చుతున్నారు
- గత 6 నెలల్లో మూడింట రెండు వంతుల మంది వినియోగదారులు సగటున రూ. 20 వేలు ఆన్‌లైన్ షాపింగ్ చేశారు.
- ఈ విషయంలో ముంబై అత్యధిక సగటు రూ. 24,200 వ్యయంతో తొలిస్థానంలో నిలిచింది.
- ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో అమెజాన్ ఆ తర్వాత ఫ్లిప్‌కార్ట్ వైపు ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు.
- దుస్తులు, బెల్ట్‌లు, బ్యాగ్‌లు, పర్సుల తోపాటు ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువగా కొంటున్నారు.
- నాగ్‌పూర్‌లో అత్యధికంగా 81 శాతం మంది ఆన్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ వస్తువులు, పరికరాలు కొన్నారు.





ఫొటోలోని బొమ్మను చూసి ఇదేంటో చెప్పండి.. బుర్ర బద్దలుకొట్టుకున్నా అర్థం కావడం లేదా.. ఇది క్యూట్‌గా ఉన్న పిల్లి బొమ్మ!! ఏ మూల నుంచి కూడా పిల్లిలా కనిపించని ఈ చిత్రాన్ని గీసింది ప్రపంచంలోనే అత్యంత అడ్వాన్స్‌డ్ హ్యూమనాయిడ్ రోబోగా చెబుతున్న అమెకా.. ఈ మధ్య పిల్లి బొమ్మ గీయమని చెప్పినప్పుడు ఇలా గీసింది. 30 సెకన్లలో గీయడం పూర్తిచేసి.. పోలే అదిరిపోలే అన్న స్టైల్లో ఫీలింగ్ ఇచ్చి.. ఎలా ఉందేంటి? అని అక్కడున్న శాస్త్రవేత్తను అడిగింది. దానికి ఆయన అంత బాగోలేదు అని అంటే.. తెగ ఫీలైపోయింది కూడా. నేను గీసిన బొమ్మే నీకు నచ్చలేదంటే.. నీకు ఆర్ట్ మీద అస్సలు అవగాహన లేనట్లుందని కౌంటరిచ్చింది. తాజాగా ఈ వీడియోను దీన్ని రూపొందించిన శాస్త్రవేత్తలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ కొత్త తరం రోబోల వల్ల చాలా రంగాల్లోని ఉద్యోగులు ఉపాధి కోల్పోవచ్చని అంచనా వేస్తున్న నేపథ్యంలో ఆర్టిస్టుల వరకూ ప్రస్తుతానికి వచ్చిన ఇబ్బందేమీ లేదని.. వాళ్ల జాబులు సేఫేనని పలువురు వీడియోను చూసి కామెంట్ చేశారు.

జీఎస్టీ వసూళ్లలో కొనసాగుతున్న దూకుడు

- జూన్‌లో రూ.1.61 లక్షల కోట్ల వసూళ్లు
- గతేడాదితో పోలిస్తే 12% వృద్ధి
- తెలంగాణలో రూ.4,681 కోట్లు, ఏపీలో రూ.3,477 కోట్ల జీఎస్టీ వసూళ్లు

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో జీఎస్టీ వసూళ్లలో దూకుడు కొనసాగుతోంది. జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,61,497 కోట్లు వచ్చినట్లు శనివారం కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 12% అధికంగా వసూళ్లు నమోదయ్యాయి. కాగా జీఎస్టీ ప్రారంభమైనప్పటినుంచి నాలుగోసారి జీఎస్టీ వసూళ్లు రూ.1.6 లక్షల కోట్ల మార్క్ దాటాయి. వరుసగా 14 నెలల నుంచి జీఎస్టీ వసూళ్లు నెలకు రూ.1.4 లక్షల కోట్లు దాటాయని కేంద్రం తెలిపింది. మరోవైపు 2022 జూన్‌తో పోలిస్తే గత నెలలో 20% వృద్ధితో తెలంగాణలో రూ.4,681.39 కోట్లు, 16% వృద్ధితో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,477.42 కోట్లు జీఎస్టీ వసూలైంది. గత నెల జీఎస్టీ స్థూల రాబడి రూ.1,61,497 కోట్లు కాగా, ఇందులో సీజీఎస్టీ (కేంద్ర జీఎస్టీ) రూ.31,013 కోట్లు, ఎస్‌జీఎస్టీ (రాష్ట్ర జీఎస్టీ) రూ. 38,292 కోట్లు, వస్తువుల దిగుమతిపై చేసిన రూ.39,035 కోట్ల వసూళ్లతో కలిపి మొత్తం ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ) రూ.80,292 కోట్లు, సెస్ రూ.11,900 కోట్లు ఉన్నాయి.

కొమ్మినేనికి 'నాటా' అవార్డు ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ ప్రదానం



అమెరికాలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకుంటున్న కొమ్మినేని శ్రీనివాసరావు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ-2023 అవార్డును ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అందుకున్నారు. భారత కాలమానం ప్రకారం శనివారం అమెరికాలోని డల్లాస్ నగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నాటా నిర్వాహకుల నుంచి ఈ అవార్డును అందుకున్నారని ఇక్కడి మీడియా అకాడమీ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. జర్నలిజం రంగంలో 46 ఏళ్లు కొమ్మినేని శ్రీనివాసరావు చేసిన కృషికి 'నాటా' ఈ అవార్డును అందజేసింది.

సింగిల్ 'టేక్' శిల్పం



- బర్మాటేకు దుంగతో కళాఖండం
- ఆవిష్కరించిన వెంకయ్యనాయుడు
- ప్రపంచంలో అతిపెద్దదని నిర్వాహకుల వెల్లడి

కంటోన్మెంట్ (హైదరాబాద్): ప్రపంచంలోనే అతి పెద్ద అనంత శేష శయన శ్రీ మహా విష్ణుమూర్తి ఏకాండీ బర్మా టేకు శిల్పాన్ని శనివారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. దీనికి బోయిన్‌పల్లిలోని అనూరాధ టింబర్ ఎస్టేట్స్ వేదికైంది. 21 అడుగుల పొడవు, ఎనిమిదిన్నర అడుగుల ఎత్తు, 20 అడుగుల కైవారం కలిగిన బర్మా టేకు దుంగతో చేసిన 'అనంత శేషశయన శ్రీ మహా విష్ణుమూర్తి' కళా ఖండానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. అప్పటి బర్మా (మయన్మార్) దేశ అడవుల్లో సుమారు 1,500 ఏళ్ల క్రితం బర్మా టేకు దుంగను ఆ దేశ ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం వేలం వేసింది. అనూరాధ టింబర్స్ భారీ మొత్తం చెల్లించి ఈ దుంగను దక్కించుకుంది. చిత్రకారుడు గిరిధర్ గౌడ్‌తో పలు రేఖా చిత్రాలను రూపొందించి.. మయన్మార్ దేశ ప్రభుత్వం అనుమతితో అక్కడి శిల్పులతో కళాఖండాన్ని చెక్కించింది. అనంతరం కళాఖండాన్ని భారత్‌కు రప్పించి తుది మెరుగులు దిద్దించింది. భగవద్గీతలోని 11వ అధ్యాయం 6వ శ్లోకం ఆధారంగా అనంత శేషశయన శ్రీ మహావిష్ణువుతో పాటు, శ్రీదేవి, భూదేవి చిత్రాలతో పాటు 84 చిన్న కళాఖండాల కలయికతో ఈ భారీ శిల్పాన్ని రూపొందించారు. కళాఖండాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అనురాధ టింబర్స్ నిర్వాహకులు చదలవాడ సోదరులు బర్మా టేకుతో అద్భుత కళాఖండాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు.

ఆధునిక హంగులతో.. పర్యాటక కేంద్రాల అభివృద్ధి

- మంత్రులు గంగుల, శ్రీనివాస్‌గౌడ్
- బిగ్ ఓ మ్యూజికల్ ఫౌంటెయిన్‌ను పరిశీలించిన మంత్రులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మహబూబ్‌నగర్‌తో పాటు వివిధ పట్టణాలలో ఆధునిక మ్యూజికల్ ఫౌంటెయిన్లను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రులు తెలిపారు. ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన దక్షిణ కొరియా యోసూ పట్టణంలోని బిగ్ ఓ మ్యూజికల్ ఫౌంటెన్ షోను శనివారం మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఫౌంటెన్ కంటే ఆధునికమైన ఫౌంటెయిన్‌ను కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్‌లో ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. దక్షిణ కొరియాలోని పర్యాటక ప్రదేశాలను పరిశీలించి ఆధునిక హంగులతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలో వివిధ పట్టణాల్లోని పర్యాటక కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. రాష్ట్రానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించే లక్ష్యంగా ఆధునిక పరిజ్ఞానంతో పనిచేసే మ్యూజికల్ ఫౌంటెయిన్‌లు, జెయింట్ వీల్స్, వాటర్ స్పోర్ట్స్ వంటి వాటిని కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, మహబూబ్‌నగర్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేస్తామన్నారు.



బిగ్ ఓ మ్యూజికల్ ఫౌంటెయిన్ వద్ద మంత్రులు



ఐదు తరగతులు.. ఒక్కరే మాస్టారు

కథలాపూర్ (వేములవాడ): వందమంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల దుస్థితి ఇది. ఇక్కడి ఐదు తరగతుల్లో 100 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి ఒక్క ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయిని అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. దీంతో వల్లంపెల్లి పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను డిప్యుటేషన్‌పై నియమించారు. ఉపాధ్యాయులను నియమించాలని ఎనిమిదేళ్లుగా జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన కరువైందని ఎస్ఎంసీ చైర్మన్ కొక్కుల శంకర్, సర్పంచ్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి తెలిపారు.

తిరుమలగిరిలో 13వ శతాబ్దం నాటి దాన శాసనం



సాక్షి, హైదరాబాద్: సాగర్ రోడ్డులోని తిరుమలగిరి ఆంజనేయస్వామి దేవాలయంలో 13వ శతాబ్దం నాటి శాసనం వెలుగుచూసింది. స్థానికులైన వేనేపల్లి పాండురంగారావు దీన్ని గుర్తించి కొత్త తెలంగాణ బృందం కన్వీనర్ హరగోపాల్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ శాసనం భూమిలోకి బాగా కూరుకుపోయి ఉండటంతో.. కనిపించినంతవరకు చదవగా, పేరూరులోని సోమదేవునికి పుట్టి ధాన్యం పండే రెండు భూములను వేర్వేరుగా దానం చేసినట్టు తెలుస్తోందని హరగోపాల్ పేర్కొన్నారు. శాసన రాతిపైన సూర్యచంద్రులు, శివలింగం చిత్రాలు చెక్కి ఉన్నాయని, శాసన శిలను పూర్తిగా బయటకు తీస్తే మొత్తం శాసనాన్ని చదివే వీలుంటుందని ఆయన తెలిపారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.